సాక్షి 24|7
జగిత్యాల
శనివారం 19-8-2017


ఇసుక కుప్పల వద్ద కాపలా ఉన్న పోలీసులు

నేడు కీలక భేటీ

- హైదరాబాద్ సమావేశానికి హాజరుకానున్న మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు..
- ఉదయం మంత్రి ఈటల రాజేందర్ ఇంట్లో.. సాయంత్రం మంత్రి హరీశ్‌రావుతో..
- ఉమ్మడి జిల్లా సమగ్రాభివృద్ధి.. 'డబుల్' ఇళ్లు, భూసేకరణ తదితర అంశాలపై చర్చ
- నామినేటెడ్, పార్టీ పదవులపైనా చర్చ జరిగే అవకాశం

సాక్షి, కరీంనగర్:

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో సభ్యత్వ నమోదు, హైదరాబాద్‌లో ఏప్రిల్ 21న నిర్వహించిన ప్లీనరీ తదితర అంశాలపై నిర్వహించిన కీలక భేటీ అనంతరం శనివారం జరిగే ఈ సమావేశం అత్యంత ప్రాధాన్యతను సంతరించుకుంది. శుక్రవారం కరీంనగర్ జిల్లాలో జరిగిన వివిధ కార్యక్రమాల్లో మంత్రి ఈటల రాజేందర్ జమ్మికుంటలో మోడల్ పోలీసుస్టేషన్, సీసీ కెమెరాలు,

- మిగతా 2లో▶



ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజాప్రతినిధులు శనివారం హైదరాబాద్‌లో భేటీ కానున్నారు. ఉదయం, సాయంత్రం రెండు విడతలుగా నిర్వహించే ఈ సమావేశం అత్యంత కీలకమైందిగా తెలుస్తోంది. జిల్లాలో ఇటీవలి పరిణామాలు, ఉమ్మడి జిల్లా సమగ్రాభివృద్ధి, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణం, సాగునీటి ప్రాజెక్టులు, భూసేకరణ, పెండింగ్ పథకాలు, పార్టీ బలోపేతం, నామినేటెడ్, సంస్థాగత పదవుల నియామకం తదితర అంశాలపై చర్చించనున్నట్లు తెలిసింది. మంత్రులు ఈటల రాజేందర్, కేటీఆర్, ఎంపీలు బి.వినోద్‌కుమార్, కల్వకుంట్ల కవిత, బాల్క సుమన్ తోపాటు 11 మంది ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధుల అత్యవసర భేటీ చర్చనీయాంశంగా మారింది.



ఎక్కడి కుప్పలు... అక్కడే..!

- ఇసుక అక్రమ నిల్వలు గుర్తించి 36 గంటలు..
- స్వాధీనానికి ముందుకురాని రెవెన్యూ, మైనింగ్ అధికారులు
- కాపలాగా ఏఆర్ కానిస్టేబుళ్లు
- ఇప్పటికీ అక్రమార్కులను గుర్తించని వైనం
- చర్చనీయాంశంగా ఇసుక డంప్‌ల వ్యవహారం

సాక్షి, జగిత్యాల:

36 గంటల క్రితం.. జిల్లా కేంద్రం నడిబొడ్డున పోలీసులు గుర్తించిన ఇసుక అక్రమ డంప్‌లు ఇప్పటికీ అక్కడే కుప్పలుగా దర్శనమిస్తున్నాయి. 36 గంటలు గడిచినా.. రెవెన్యూ, మైనింగ్ అధికారులెవరూ కనీసం అటు వైపు కన్నెత్తి కూడా చూడకపోవడం.. ఇంతవరకు నిల్వ చేసిన ఇసుక ఎవరిదో తేల్చకపోవడం చర్చనీయాంశంగా మారింది. ఇప్పటివరకు అధికారులెవరూ ఇసుకను స్వాధీనం చేసుకోకపోవడంతో ఎస్పీ అనంతశర్మ ఏఆర్ పోలీసులను డంప్‌ల వద్ద కాపలాగా పెట్టారు. అయితే పోలీసులు స్వాధీనం చేసుకున్న ఇసుక బడా వ్యక్తులదా..? లేదా పోలీసులు డంప్‌లను గుర్తించడమే అధికారులు అటు వైపు వెళ్లకపోవడానికి కారణమా..? అనే చర్చ హాట్‌టాపిక్‌గా మారింది. మరోపక్క.. జిల్లా నడిబొడ్డునే పదుల సంఖ్యలో ఇసుక డంప్‌లు కొనసాగుతున్నా... అక్రమ ఇసుక నిల్వను గుర్తించి స్వాధీనం చేసుకోని సంబంధిత అధికారుల తీరుపైనా ప్రజల్లో

మిగతా 2లో▶

చిగురించిన ఆశలు



2లో▶

- రెండురోజులుగా వర్షాలు
- జిల్లాలో మోస్తారు మాత్రమే..
- ఆరుతడి పంటలకే ఉపయోగం

కడుపు 'కోత'లకు చెక్

- సిజేరియన్లకు అడ్డుకట్ట
- దృష్టి సారించిన అధికారులు
- ఆస్పత్రుల్లో గణాంకాలు ప్రదర్శించాలని ఆదేశాలు
- ప్రైవేటు డాక్టర్లతో కలెక్టర్ సమావేశం

2లో▶

చిగురించిన ఆశలు

జగిత్యాల అగ్రికల్చర్: జిల్లాలో నాలుగైదు రోజులుగా ఆకాశం మేఘావృతమైనా ఆశించిన స్థాయిలో వర్షాలు కురవడంలేదు. రెండు, మూడు రోజులుగా కురుస్తున్న వానలు ఓ మోస్తారుకు మాత్రమే పరిమితమయ్యాయి. చిరుజల్లులు ఆరుతడి పంటలకు మాత్రం వరంగా మారింది. అయితే నాటు వేయాలనుకుంటున్న రైతులు ఇతరప్రాంతాల నుంచి నారు తెచ్చుకుని వేస్తున్నారు.

ఆరుతడి పంటలకే మేలు..

ప్రస్తుతం కురుస్తున్న వర్షం మొక్కజొన్న, కంది, పెసర, పత్తి వంటి ఆరుతడి పంటలకే ఉపయోగంగా మారింది. ప్రస్తుతం మొక్కజొన్న జల్లుదశలో ఉన్నందున రైతులు రసాయన ఎరువులు వేస్తున్నారు. చిరుజల్లులకు రసాయన ఎరువులు కరిగి మొక్కకు పోషకాలను అందించే అవకాశముంది. దీంతో రైతులు ఆ పనిలో నిమగ్నమయ్యారు.

వరి పొలాలకు అంతంతే..

జిల్లాలో 80శాతం నాట్లు వేశారు. వ్యవసాయ బావులు, బోరుబావుల్లో ఉన్న నీటితో నాట్లు వేయగా.. పొలాల్లో కొద్దిగా మాత్రమే వర్షం నీరు చేరింది. కొన్ని ప్రాంతాల్లో ఓ మోస్తారు వర్షం కురియగా.. నాట్లు వేసిన పొలాల్లో గండ్లు పడి నీరు అంతా వృథాగా బయటకు పోయింది. శుక్రవారం ఓ మోస్తారుగా వర్షం కురవడంతో నారు విడిచిపెట్టిన రైతులు మళ్లీ నాటువేసేందుకు పొలాలను సిద్ధం చేస్తున్నారు. నారు 40 రోజులు అయినా నాటు వేసేందుకు మొగ్గు చూపుతున్నారు. నెలలోపు నారు ఉండి స్వల్పకాలిక రకాలైతే ఆగస్టు చివరి వరకు నాట్లు వేసుకోవచ్చని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

బంగాళాఖాతంలో అల్పపీడనంతో..

రుతుపవనాల ఆగమనం ఆగమైంది. దీంతో వర్షాలు రుతుపవనాలపై ఆధారపడి కురిసే అవకాశంలేదు. బంగాళాఖాతం లేదా అరేబియా సముద్రంలో అల్పపీడనంతో తుఫాన్ వస్తేనే వర్షాలు వస్తాయని అంటున్నారు. దీంతో ఎప్పుడు వర్షాలు కురుస్తాయో, ఎప్పుడు కురవవో తెలియని పరిస్థితి నెలకొంది. బంగాళాఖాతంలో ఏర్పడ్డ అల్పపీడనంతో మరో రెండు రోజులు జిల్లాలో భారీ వర్షాలు ఉన్నాయన్న సంకేతాలతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అయితే జిల్లాకు వరప్రదాయని అయిన శ్రీరాంసాగర్ ప్రాజెక్టుతో పాటు చెరువులు, కుంటలు నిండితేనే రైతులకు ఉపయోగకరంగా మారనుంది. ఇప్పుడు ఇవన్నీ ఎడారిని తలపిస్తున్నాయి. ఇప్పుడు కురుస్తున్న వర్షం ప్రభావం నాలుగైదు రోజులు మాత్రమే ఉంటుందని తెలుస్తోంది. అయితే ప్రస్తుతం ఎడతెరపి లేకుండా కురుస్తుండటంతో కొంతమేర భూగర్భజలాలు పెరిగే పరిస్థితి ఉంది.

ఎరువులు వేసుకోవచ్చు..



ప్రస్తుతం కురుస్తున్న వర్షం ఆరుతడి పంటలతో పాటు వరి పంటకు సైతం చాలా ఉపయోగం. మొక్కజొన్న, పెసర, కంది, పత్తి, సోయాబీన్ వంటి పంటలకు జీవం పోస్తుంది. ఈ సమయంలో రైతులు ఆరుతడి పంటలకు యూరియా వంటి రసాయన ఎరువులను వేసుకోవచ్చు. భూమిలో ఉన్న తేమతో పాటు చిరుజల్లులకు ఎరువులు వెంటనే కరిగి, మొక్కలకు పోషకాలు అందిస్తాయి.

–లక్ష్మణ్, పరిశోధన స్థానం డైరెక్టర్, పొలాస

నేడు కీలక భేటీ

►మొదటిపేజీ తరువాయి

నేను సైతం కార్యక్రమాలను ప్రారంభించారు. అనంతరం కీలక భేటీ నిర్వహించాలన్న సమాచారం రావడంతో మంత్రితోపాటు పలువురు ప్రజాప్రతినిధులు శుక్రవారం రాత్రే హైదరాబాద్‌కు బయలుదేరారు. శనివారం ఉదయం మంత్రి ఈటల రాజేందర్ ఇంట్లో కేటీఆర్ సహా పూర్వ జిల్లాకు చెందిన మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు భేటీ అవుతారని తెలిసింది. ఈ సందర్భంగా జిల్లాలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల ప్రగతి, అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు, పెండింగ్ పథకాల కొనసాగింపు, ఉమ్మడి జిల్లా సమగ్రాభివృద్ధిపై చర్చిస్తారని తెలిసింది. బంగారు తెలంగాణ సాధన లక్ష్యంగా సీఎం కేసీఆర్ అనేక పథకాలను అమలు చేస్తుండగా, వాటి కొనసాగింపులో ప్రజాప్రతినిధుల పాత్రపైనా చర్చించే అవకాశం ఉంది. జిల్లాలో ఇటీవల రాజకీయ పరిణామాలపై మాట్లాడుతారని సమాచారం.

పథకాలపై చర్చ..

మధ్యాహ్నం భోజన విరామం తర్వాత నీటి పారుదలశాఖ మంత్రి టి.హరీశ్‌రావుతో జిల్లా మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు మినిస్టర్స్ క్వార్టర్స్‌లో రెండోదఫా సమావేశం అవుతారని తెలిసింది. తెలంగాణకు జీవనాడి లాంటి ప్రాజెక్టు కాళేశ్వరం, ఆ ప్రాజెక్టు ఆధారంగా మొదలెట్టే ఎస్సారెస్పీ పునరుజ్జీవం తదితర సాగునీటి పథకాలపై చర్చిస్తారు. ఎల్లంపల్లి శ్రీపాదసాగర్, మిడ్‌మానేరు, వరద కాల్వ, ఎస్సారెస్పీ ప్రధాన కాల్వల ఆధునికీకరణ తదితర అంశాలపైనా చర్చించే అవకాశం ఉంది. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కాళేశ్వరం ప్రాజెక్టు పనులు జరుగుతున్న తీరు, మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణం పనులు, ప్రాజెక్టుల కోసం భూసేకరణ సమస్యలపైనా సమీక్ష జరగనుంది. అలాగే ఎప్పటి నుంచో పెండింగ్‌లో ఉన్న టీఆర్ఎస్ పార్టీ సంస్థాగత పదవుల నియామకం, నామినేటెడ్ పోస్టుల భర్తీపైనా చర్చించనున్నట్లు సమాచారం. ఏదేమైనా ఉమ్మడి జిల్లా ప్రజాప్రతినిధులు శనివారం రెండు దఫాలుగా సమావేశం అవుతుండటం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.

కడుపు 'కోత'లకు చెక్

జగిత్యాల: అవసరంలేకున్నా చేస్తున్న ఆపరేషన్లను నియంత్రించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. దీనిపై జిల్లా కలెక్టర్ శరత్ ప్రత్యేక దృష్టిసారించారు. శస్త్రచికిత్స వివరాలను అన్ని ఆస్పత్రుల్లో బోర్డుపై ఉంచాలని ఆదేశాలు జారీచేశారు. ఈవిషయమై ఇప్పటికే పలుమార్లు వైద్యులతో సమావేశం సైతం నిర్వహించారు. సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని కోరారు. నిబంధనల ప్రకారం సిజేరియన్లు 20 శాతానికి మించరాదని స్పష్టంచేశారు.

నిబంధనలు గాలికి..

జిల్లాలో చాలామంది వైద్యులు నిబంధనలు ఉల్లంఘిస్తున్నారనే విమర్శలున్నాయి. ప్రైవేటు ఆస్పత్రుల్లో 95 శాతం సిజేరియన్లే చేస్తున్నారు. తనిఖీలకు వచ్చే వైద్యశాఖ అధికారులకు తప్పుడు లెక్కలు చూపుతున్నారనే ఆరోపణలున్నాయి. ప్రభుత్వ ఆస్పత్రులోనే ప్రసవాలు జరిగేలా ప్రభుత్వం కేసీఆర్ కిట్, అమ్మ ఒడి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతోంది. దీంతో ఇటీవల అక్కడ ప్రసవాల సంఖ్య పెరిగిపోయింది. జిల్లాలో 60 శాతం ప్రభుత్వ ఆస్పత్రుల్లో నార్మల్ డెలివరీలు అవుతుంటే.. ప్రైవేటు ఆస్పత్రుల్లో 95శాతం సిజేరియన్లే జరుగుతున్నాయి. అంటే ప్రైవేటు ఆస్పత్రులు సిజేరియన్లే పనిగా పెట్టుకున్నట్లు తెలుస్తోంది. గ్రామీణ ప్రాంతాల్లోని పీఎంపీ, ఆర్ఎంపీలకు పారితోషికాలు అందజేస్తూ గర్భిణులను ఆస్పత్రులకు రప్పిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. గతంలో జగిత్యాల జిల్లాలో ఇలాంటి సంఘటనలు వెలుగులోకి వచ్చాయి.

సిజేరియన్లకే ప్రాధాన్యత

జిల్లాలో సుమారు 71 ప్రైవేటు ఆస్పత్రులు ఉన్నాయి. ఇందులో 10 ప్రముఖమైన గైనకాలజిస్టులు ఉన్నారు. జగిత్యాల, కోరుట్ల, ధర్మపురి, రాయికల్, మెట్‌పల్లి ప్రాంతాల్లో ప్రభుత్వ ఆస్పత్రులు ఉన్నాయి. ప్రైవేటు ఆస్పత్రులు ఎక్కువగా సిజేరియన్లకే ప్రాధాన్యత ఇస్తున్నారు. నార్మల్ డెలివరీలు చేస్తే రూ.6 వేల వరకు కాగా.. సిజేరియన్ అయితే సుమారు రూ.20 వేల వరకు అవుతుంది. డబ్బులు సంపాదించాలనే ఆశతో ఇలా చేస్తున్నారనే విమర్శలున్నాయి.

ఆస్పత్రుల్లో బోర్డులు చేయాల్సిందే...

ప్రైవేటు ఆస్పత్రుల్లో ఎన్ని ప్రసవాలు జరిగాయన్నది బోర్డులు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ శరత్ ఆదేశాలు జారీ చేశారు. 15 రోజులకోసారి రిపోర్టులు ఇవ్వాలని తేల్చిచెప్పారు. ఇటీవల కేంద్రప్రభుత్వం సైతం ప్రతి ప్రైవేటు ఆస్పత్రిలో ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేసి దానిపై రోజువారీగా కాన్పులు, వాటిలో ఆపరేషన్లు, సాధారణ కాన్పుల వివరాలు రాసిపెట్టాలని సూచించింది. దీంతో అనవసరపు ఆపరేషన్లు చేయడం తగ్గుతుందని భావిస్తున్నట్లు తెలుస్తోంది. పెద్దమొత్తంలో ఆపరేషన్లు చేసి సొమ్ము చేసుకునే వారిని కట్టడి చేసేలా చర్యలు తీసుకుంటున్నారు.

జగిత్యాలలోనే అత్యధికం

ఉమ్మడి జిల్లాలో కరీంనగర్ తర్వాత జగిత్యాలలో అత్యధిక సిజేరియన్లు జరుగుతున్నాయని అధికారులు చెబుతున్నారు. ఒక సమావేశంలో ముఖ్యమంత్రి సైతం ఈ అంశాన్ని ప్రస్తావించినట్లు సమాచారం.

సిజేరియన్లతో అనారోగ్యం

సిజేరియన్లతో మహిళలు అనారోగ్యానికి గురయ్యే అవకాశాలున్నాయి. ఇన్ఫెక్షన్‌తో పాటు అనేక వ్యాధులు వస్తుంటాయి. నడుం నొప్పితో పాటు ఏ పనులు చేసుకోలేని పరిస్థితులు నెలకొంటాయి. కొన్నికొన్ని సందర్భాల్లో సిజేరియన్లు వికటించిన సంఘటనలున్నాయి. ఆ సమయంలో మహిళలకు ఇంకా తీవ్రమైన పరిస్థితులు ఎదుర్కొవాల్సి ఉంటుంది.

గొర్రెల సేకరణ వేగవంతం చేయాలి

కలెక్టర్ శరత్

జగిత్యాల: గొర్రెల అభివృద్ధి పథకం కింద గొర్రెల సేకరణ వేగవంతం చేసి లబ్ధిదారులకు గొర్రెల యూనిట్ల పంపిణీ త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ శరత్ అన్నారు. ఆర్డీవో కార్యాలయంలో పశుసంవర్ధక శాఖ అధికారులతో గొర్రెల అభివృద్ధి పథకంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో గొర్రెల సేకరణ లక్ష్యం 10,557 యూనిట్లకుగాను ఇప్పటివరకు 4300 యూనిట్లు సేకరించి లబ్ధిదారులకు పంపిణీ చేసినట్లు తెలిపారు. లక్ష్యం మేరకు అన్ని మండలాల్లో సేకరణ ప్రక్రియ జరుగుతుందని, గొల్లపల్లి, పెగడపల్లి మండలాల్లో ఇంకా చురుకుగా సేకరణ చేయాల్సి ఉందన్నారు. రోజు 70 యూనిట్ల చొప్పున వారానికి 440 యూనిట్లు గ్రౌండింగ్ చేయాల్సి ఉంటుందన్నారు. ఈ-ల్యాబ్ ప్రక్రియ వెంటవెంటనే చేపట్టాలని సూచించారు. గ్రౌండింగ్ అయిన యూనిట్లు తనిఖీచేపడుతూ ఉండాలని పేర్కొన్నారు. అమ్మినట్లు తెలిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. గ్రౌండింగ్ అయిన గొర్రెలకు వ్యాక్సినేషన్ ప్రక్రియ వెంటనే చేపట్టాలన్నారు. జగిత్యాల ఆర్డీవో నరేందర్, పశుసంవర్ధక శాఖ అధికారి అశోక్‌రాజు, ఎక్సైజ్ శాఖ సీఐ శ్రీధర్, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్లు, లైవ్‌స్టాక్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

ఎక్కడి కుప్పలు అక్కడే..!

►మొదటిపేజీ తరువాయి

అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఒకవేళ పోలీసులు స్వాధీనం చేసుకున్న ఇసుకకు వేబిల్లు ఉంటే ఇప్పటికే సంబంధిత వ్యక్తులు వచ్చి ఆధారాలు చూపించే వాళ్లని, ఇప్పటి వరకు ఎవరూ ముందుకు రాకపోవడంతో అవి ముమ్మాటికీ అక్రమ నిల్వలేనని రెవెన్యూ ఉద్యోగి ఒకరు అభిప్రాయపడ్డారు. ఏదేమైనా.. జిల్లాలో అధికారుల మధ్య లోపించిన సమన్వయం లోపం ఇసుకాసురులకు కలిసొచ్చినట్లయింది. నేరుగా జిల్లా పోలీస్ బాస్ ఇసుక అక్రమ డంప్‌లను గుర్తించినా ఇప్పటివరకు కనీసం వాటిని స్వాధీనం చేసుకోకపోవడం గమనార్హం. ఈ విషయమై జగిత్యాల ఆర్డీవో డాక్టర్ గంటా నరేందర్ వివరణ ఇస్తూ.. 'పోలీసులు గుర్తించిన ఇసుక డంప్‌కు రెవెన్యూకు సంబంధం లేదు' అన్నారు. మైనింగ్ ఇన్‌స్పెక్టర్ నిర్మల వివరణ ఇస్తూ.. 'పోలీసులు ఇసుక డంప్‌లు గుర్తించిన విషయం తెలుసు. కానీ శిక్షణ నిమిత్తం నేను ఇతర ప్రాంతానికి వెళ్లాను. ఇప్పుడే వచ్చాను. పోలీసులు మళ్లీ చెబితే వెళ్లి విచారణ చేపడతా..' అని అన్నారు.

లైంగిక దాడికి యత్నం..?

మెట్‌పల్లిరూరల్: మెట్‌పల్లి మండలానికి చెందిన ఓ ప్రజాప్రతినిధి భర్త, మాజీ ప్రజాప్రతినిధి మరో గ్రామానికి చెందిన ఓ నాయకురాలిపై శుక్రవారం లైంగికదాడికి యత్నించినట్లు సమాచారం. ఈవిషయం మండలంలో చర్చనీయాంశమైంది. సదరు నాయకురాలు ఇంట్లో ఆయన ఉండగా.. చూసిన వారు కుటుంబీకులకు సమాచారం అందించారు. వారు వచ్చి ఇద్దరు ఒకే గదిలో ఉండగా పట్టుకుని ఇద్దరిని చితకబాదినట్లు తెలిసింది. ఆమెను పుట్టింటికి పంపించి ఇల్లుకు తాళం వేసి కుటుంబసభ్యులు ఎటో వెళ్లిపోయినట్లు సమాచారం. గతంలోనూ ఆ నాయకుడిపై ఆరోపణలున్నట్లు తెలుస్తోంది.

50 శాతం రాయితీపై కరెంట్ మోటార్లు

జగిత్యాలఅగ్రికల్చర్: జగిత్యాల డివిజన్‌లోని రైతులకు 50శాతం రాయితీపై కరెంట్ మోటార్లు ఇవ్వనున్నట్లు ఏడీఏ రాజేశ్వర్ తెలిపారు. జగిత్యాల రూరల్‌కు 25, జగిత్యాల అర్బన్‌కు 25, సారంగాపూర్‌కు 25, రాయికల్‌కు 25, మల్యాలకు 38, కొడిమ్యాలకు 38, మేడిపల్లికి 38, బీర్‌పూర్‌కు 25మోటార్లు మంజూరయ్యాయని, రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. దరఖాస్తులను ఆయా మండలాల్లోని వ్యవసాయాధికారి కార్యాలయాల్లో సమర్పించాలని కోరారు. ప్రధానమంత్రి కృషి సంచాయ్ యోజన కింద 90 శాతం రాయితీపై నీటి కుంటలు నిర్మించుకోడానికి 43 యూనిట్లు మంజూరైనట్లు చెప్పారు. జగిత్యాలకు 4, సారంగాపూర్‌కు2, రాయికల్‌కు 2, మల్యాలకు 8, కొడిమ్యాలకు 8, మేడిపల్లికి 8, బీర్‌పూర్‌కు 2 యూనిట్లు మంజూరయ్యాయన్నారు. రైతు సంఘాలకు జగిత్యాల, సారంగాపూర్, రాయికల్‌కు ఒక యూనిట్ చొప్పున, మల్యాల, కొడిమ్యాల, మేడిపల్లికి రెండు యూనిట్లు మంజూరయ్యాయని చెప్పారు. 50 శాతం రాయితీపై నీటినితరలించే పైపులను జగిత్యాల, సారంగాపూర్, రాయికల్ మండలాలకు 25యూనిట్ల చొప్పున, మల్యాల, కొడిమ్యాల, మేడిపల్లికి 44, బీర్‌పూర్‌కు 25 యూనిట్ల చొప్పున మంజూరయ్యాయన్నారు.

జూనియర్ కళాశాలల క్రీడా సమాఖ్య కమిటీ కార్యదర్శిగా జాన్సన్

జగిత్యాల: ఎస్జీఎఫ్ అండర్–19 జూనియర్ కళాశాలల క్రీడా సమాఖ్య కార్యదర్శిగా మధు జాన్సన్ నియమితులయ్యారు. ఎస్‌కేఎన్‌ఆర్ ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ఫిజికల్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న జాన్సన్‌ను క్రీడా సమాఖ్య కార్యదర్శిగా నియమిస్తూ డీఐవో సుహాసిని ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా పలువురు హర్షం వ్యక్తంచేశారు.



జాన్సన్

బీజేపీ దళిత మోర్చా జిల్లా కార్యదర్శిగా చిట్యాల ప్రేమ్

కోరుట్లటౌన్: బీజేపీ దళిత మోర్చా జిల్లా కార్యదర్శిగా చిట్యాల ప్రేమ్ ఎంపికయ్యారు. ఈమేరకు జిల్లా అధ్యక్షుడు మకిలి ఇజ్రాయిల్ శుక్రవారం నియామకపు ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రేమ్ మాట్లాడుతూ పార్టీని బలోపేతం చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన బీజేపీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి బాజోజి భాస్కర్, ఇందూరి సత్యం, బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి సదుబత్తుల వేణుకు కృతజ్ఞతలు తెలిపారు.

ఉపాధి వేటలో ఆగిన ఊపిరి

గల్ఫ్‌లో గుండెపోటుతో ఇద్దరు మృతి


కుంట స్వామి ఇంటి ముందు నిరసన తెలుపుతున్న కుటుంబసభ్యులు


భార్య, కూతుళ్లతో నర్సయ్య(ఫైల్)

వేములవాడఅర్బన్: రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం హన్మాజిపేటకు చెందిన పెద్దపల్లి నర్సయ్య(35) గుండెపోటుతో ఈనెల 15న మస్కట్‌లో మరణించినట్లు ఆయన కుటుంబసభ్యులు తెలిపారు. మస్కట్‌లో ఉన్న మృతుడి బంధువుల సహకారంతో నర్సయ్య మృతదేహం శుక్రవారం స్వగ్రామానికి చేరుకుంది. భూతగాదాలతో నర్సయ్య మరణించాడని పేర్కొంటూ మృతుడి భార్య స్వప్నతోపాటు కుటుంబసభ్యులు, బంధువులు శవపేటికతో కుంట స్వామి ఇంటి ముందు నిరసనకు దిగారు. పోలీసులు బందోబస్తు నిర్వహించారు. కుటుంబసభ్యులు, బంధువుల కథనం ప్రకారం.. ఉన్న ఊర్లో ఉపాధి లభించక బతుకుదెరువు కోసం గల్ఫ్ వెళ్లిన నర్సయ్య నెల రోజుల క్రితం స్వదేశానికి వచ్చాడు. ఓ భూతగాదాలో పంచాయితీలు, పోలీస్‌స్టేషన్ చుట్టూ తిరిగి అలసిపోయి ఈనెల 14న మస్కట్‌కు వెళ్లాడు. భూతగాదా అంశం తీవ్రంగా ఆలోచించడంతో మస్కట్‌లో దిగిన ఒక్కరోజుకే 15న గుండెపోటుతో మృత్యువాత పడ్డాడు. ఇందుకు బాధ్యుడైన గ్రామానికి చెందిన కుంట స్వామి ఇంటి ముందు నర్సయ్య శవపేటికతో నిరసన వ్యక్తం చేశారు. మృతుడికి ముగ్గురు కూతుళ్లున్నారు.


శవపేటిక వద్ద రోదిస్తున్న కుటుంబసభ్యులు

స్వగ్రామం చేరిన మృతదేహం


రాజయ్య(ఫైల్)

పెగడపల్లి(ధర్మపురి): బతుకుదెరువు కోసం దుబాయి వెళ్లిన ఓ వలస జీవి గుండెపోటుతో మృతిచెందగా.. పక్షం రోజులకు శుక్రవారం మృతదేహం స్వగ్రామానికి చేరుకుంది. మండలంలోని రాములపల్లి గ్రామానికి చెందిన బూర్గు రాజయ్య(55) 2007లో ఉపాధి కోసం భార్య, ఇద్దరు పిల్లలను వదిలి కంపెనీ వీసాపై దుబాయి వెళ్లాడు. కొన్ని సంవత్సరాలపాటు కంపెనీలో పని చేసిన రాజయ్య ఆ తరువాత కంపెనీలో పనికి తగ్గ వేతనం లేక కంపెనీ నుంచి బయటకు వచ్చి కల్లివెల్లి అయ్యాడు. అక్కడ దొరికినచోట పని చేసుకుంటున్న రాజయ్య ఈనెల 2న గుండెపోటుకు గురయ్యాడు. తోటి కార్మికులు ఆసుపత్రికి తరలించేలోపే మృతిచెందాడు. మృతదేహం శవపేటికలో రావడంతో కుటుంబసభ్యులు, బంధువుల రోదనలు మిన్నంటాయి. మృతుడికి భార్య లక్ష్మి, కూతురు మమత, కుమారుడు శ్రీకాంత్ ఉన్నారు. నంచర్ల విండో చైర్మన్ అమిరిశెట్టి లక్ష్మీనారాయణ మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు.

ఎంఆర్ టీకాతో విద్యార్థినికి అస్వస్థత


చిన్నారిని పరామర్శిస్తున్న శివ

మల్యాల(చొప్పదండి): మల్యాల మండలకేంద్రంలోని తూర్పువాడకు చెందిన విద్యార్థిని శరణ్య మీజిల్స్, రుబెల్లా టీకా వికటించడంతో తీవ్ర అస్వస్థతకు గురైంది. శరణ్య ప్రభుత్వ జిల్లాపరిషత్ బాలికల పాఠశాలలో ఏడోతరగతి చదువుతోంది. ఎంఆర్ టీకాలు గురువారం పాఠశాలలో ప్రారంభించివేశారు. ఈక్రమంలో శుక్రవారం జ్వరం రావడంతో స్థానిక ఆస్పత్రికి తీసుకెళ్లారు. శరణ్యను పరీక్షించిన డాక్టర్ అరుణ్‌కుమార్ జగిత్యాలకు పంపించారు. జగిత్యాల నుంచి నీలోఫర్ ఆస్పత్రికి తరలించారు. సర్పంచ్ నేళ్ల అరుణ, రాజేశ్వర్‌రెడ్డి శరణ్యను పరామర్శించారు.

బాలికకు పరామర్శ

జగిత్యాల/జగిత్యాలటౌన్: జగిత్యాల ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న శరణ్యను వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు కట్ట శివకుమార్ పరామర్శించారు. బాలిక తల్లిదండ్రులను ఓదార్చారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను ఆయన కోరారు.

శ్రీరేణుక ఎల్లమ్మ ఆలయంలో చోరీ


చోరీకి గురైన హుండీ ఇదే..

ఓదెల(పెద్దపల్లి): పొత్కపల్లి పోలీస్‌స్టేషన్ పరిధి పొత్కపల్లి గ్రామంలోని శ్రీరేణుక ఎల్లమ్మ దేవాలయంలో గుర్తుతెలియని వ్యక్తులు గురువారం రాత్రి చోరీకి పాల్పడ్డారు. గుడి పక్కన ఉన్న తాళంచెవితో తలుపులు తెరచి లోనికి ప్రవేశించారు. హుండీ తాళం పగలగొట్టి రూ.2వేలు, ఎల్లమ్మ విగ్రహంపై ఉన్న 4గ్రాముల బంగారం, రెండు జతల పుస్తెలు, 4 తులాల పట్టగొలుసులను దొంగిలించారు. పోలీస్‌స్టేషన్‌కు కూతవేటులో దొంగతనం జరగడం గమనార్హం. పొత్కపల్లి ఇన్‌చార్జి ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చెల్లని చెక్కు ఇచ్చిన వ్యక్తికి జైలు

గోదావరిఖని(రామగుండం): అప్పు ఇచ్చిన వ్యక్తికి చెల్లని చెక్కు ఇచ్చి మోసానికి పాల్పడిన నిందితుడికి ఆరు నెలల జైలుశిక్ష విధిస్తూ వరంగల్ ఆరో అదనపు మున్సిఫ్ మెజిస్ట్రేట్ వీణనాగేశ్వర్‌రావు రువారం తీర్పునిచ్చారు. గోదావరిఖనికి చెందిన సంపాని యుగేందర్, గోపాలపురానికి చెందిన జంగ కృష్ణమోహన్ వద్ద రూ.14లక్షలను అప్పుగా తీసుకున్నాడు. గడువు తీరాక డబ్బులు తిరిగి ఇవ్వమని అడగడంతో అనేక పర్యాయాలు తన చుట్టూ తిప్పుకొని చివరకు 2012లో రూ.14లక్షలకు చెక్కు రాసి ఇచ్చాడు. ఆ చెక్కును బాధితుడు బ్యాంకులో సమర్పించగా.. అకౌంట్‌లో డబ్బులు లేవని బ్యాంక్ అధికారులు తిప్పి పంపించారు. కృష్ణమోహన్ కోర్టులో కేసు వేశాడు. న్యాయస్థానం యుగేందర్ కావాలనే మోసానికి పాల్పడ్డాడని భావించి జైలుశిక్ష విధించింది. అప్పు మొత్తం చెల్లించాలని తీర్పు చెప్పింది.

డ్రంకెన్‌డ్రైవ్‌లో పది మందిపై కేసు

ముస్తాబాద్(సిరిసిల్ల): మద్యం తాగి వాహనాలు నడిపిన పది మందిపై కేసులు నమోదు చేసినట్లు ఎస్సై ప్రవీణ్ తెలిపారు. ముస్తాబాద్‌లో గురు, శుక్రవారాల్లో నిర్వహించిన వాహన తనిఖీల్లో కేసులు నమోదు చేశామన్నారు. వాహనాలను స్వాధీనం చేసుకున్నామని అన్నారు.

పది రోజుల జైలు

పెద్దపల్లి: మద్యం తాగి వాహనం నడిపిన వ్యక్తికి పది రోజుల జైలు శిక్ష విధిస్తూ శుక్రవారం పెద్దపల్లి కోర్టు తీర్పునిచ్చిందని ట్రాఫిక్ ఎస్ఐ రవికుమార్ తెలిపారు. తూర్పు గోదావరి జిల్లా పాలకొల్లుకు చెందిన పైడి దుర్గారావు లారీ నడుపుతూ పెద్దపల్లి మీదుగా వెళ్తున్న సమయంలో బ్రీత్ ఎనలైజర్‌తో పరీక్షించగా.. మద్యం తాగినట్లు నిర్ధారించామన్నారు. నిందితున్ని కోర్టులో హాజరుపరచడంతో.. న్యాయస్థానం పది రోజులు జైలు శిక్షతోపాటు రూ.500 జరిమానా విధించినట్లు పేర్కొన్నారు. నాలుగు రోజుల క్రితం న్యాయస్థానం మరో లారీ డ్రైవర్‌కు డ్రంకెన్‌డ్రైవ్ కేసులో పది రోజుల జైలు శిక్ష విధించింది.

ప్రమాదవశాత్తు ఇల్లు దగ్ధం

ఎల్లారెడ్డిపేట(సిరిసిల్ల): ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లికి చెందిన వేముల పెద్ద గంగయ్య ఇల్లు శుక్రవారం ప్రమాదవశాత్తు దగ్ధమైంది. తెల్లవారుజామున టీ పెట్టుకోడానికి పొయ్యిని వెలిగించగా.. మంటలు చెలరేగి ఇల్లు పూర్తిగా కాలిపోయింది. బాధిత కుటుంబానికి స్థానిక టీఆర్ఎస్ నాయకులు అండగా నిలిచారు. రూ.3వేలు అందించారు. గంగయ్య కుటుంబానికి ప్రభుత్వపరంగా ఆర్థిక సాయం అందేలా చూస్తామని, రేకులు ఇప్పిస్తామన్నారు. సర్పంచ్ నాజీం, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ కొండ రమేశ్, తీగల ప్రకాశ్, ల్యాగల శ్రీనివాస్‌రెడ్డి, పందిర్ల గణపతిగౌడ్, కొండ దేవయ్య పాల్గొన్నారు.

ఆటో బోల్తా.. డ్రైవర్‌కు గాయాలు

వెల్గటూరు(ధర్మపురి): వెల్గటూరు మండలకేంద్రంలోని కోటిలింగాల కమాన్ వద్ద శుక్రవారం ఆటో బోల్తా పడగా.. డ్రైవర్ అడ్డగట్ల రవీందర్ తీవ్రంగా గాయపడ్డాడు. వెల్గటూరు నుంచి కోటిలింగాల గ్రామానికి వెళ్తుండగా అదుపు తప్పి ఆటో కాలువలో బోల్తా పడింది. ఆటో.. డ్రైవర్‌పై పడగా.. సమీపంలో ఉన్న యువకులు వచ్చి ఆటోను పైకి లేపడంతో ప్రాణాలతో బయటపడ్డాడు. వెంటనే జగిత్యాల ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉందని డాక్టర్లు వెల్లడించారని బంధువులు తెలిపారు.

కొండచిలువ కలకలం


కొండచిలువ

కరీంనగర్‌రూరల్: కరీంనగర్ మండలం చెర్లభూత్కూర్‌లో శుక్రవారం కొండచిలువ కలకలం సృష్టించింది. గ్రామ శివారులోని పెద్ద చెరువులో చేపలు పట్టేందుకు మత్స్య కార్మికులు అమర్చిన వలలో కొండచిలువ చిక్కింది. మాజీ ఎంపీటీసీ బుర్ర తిరుపతి అక్కడికి చేరుకుని అటవీ శాఖాధికారులకు సమాచారమిచ్చినా స్పందించలేదు. స్థానిక యువకుల సాయంతో కొండచిలువను సంచిలో వేసి కాల్వ శ్రీరాంపూర్ శివారులోని అటవీ ప్రాంతంలో విడిచిపెట్టారు.

జీవితంపై విరక్తితో వృద్ధుడి ఆత్మహత్య

సారంగాపూర్(జగిత్యాల): సారంగాపూర్ మండలకేంద్రంలో చెట్లపెల్లి ఎల్లయ్య(70) అనే వృద్ధుడు గురువారం అర్ధరాత్రి చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎస్సై రణధీర్‌కుమార్ కథనం ప్రకారం.. ఎల్లయ్య భార్య చాలా సంవత్సరాల క్రితం మృతిచెందింది. అప్పటి నుంచి ముగ్గురు కుమారుల వద్ద ఉంటున్నాడు. వారికి వ్యవసాయంలో చేదోడువాదోడుగా ఉంటూ జీవనం సాగిస్తున్నాడు. భార్య చనిపోయినప్పటినుంచి మానసికంగా కుంగిపోయాడు. జీవితంపై విరక్తితో అర్ధరాత్రి ఇంటి నుంచి తన పొలం వద్దకు వెళ్లి చెట్టుకు ఉరేసుకున్నాడు. తెల్లరేసరికి ఎల్లయ్య ఇంటి వద్ద మంచంలో లేకపోవడంతో కుటుంబసభ్యులు పొలం వద్దకు వెళ్లి చూశారు. పోలీసులకు సమాచారమందించారు. మృతదేహాన్ని పోస్టుమార్టానికి పంపారు. ఎల్లయ్య మొదటి కుమారుడు బాపు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

కోడలు వేధింపులు భరించలేక బలవన్మరణం


అక్కెమ్మ మృతదేహం

బోయినపల్లి(చొప్పదండి): కోడలు వేధింపులు తాళలేక ఓ అత్త వ్యవసాయ బావిలో దూకి బలవన్మరణం పొందింది. హెడ్ కానిస్టేబుల్ బుచ్చినాయుడు కథనం ప్రకారం.. బోయినపల్లి మండలం విలాసాగర్‌కు చెందిన అమరకొండ అక్కెమ్మ(60), ఎల్లయ్య అనే దంపతులకు ఇద్దరు కుమారులు, కూతురున్నారు. అందరికీ వివాహమైంది. పెద్ద కుమారుడు.. భార్య గర్భవతిగా ఉండగా చనిపోయాడు. అనంతరం అతడి భార్య సైతం చనిపోయింది. అక్కెమ్మ-ఎల్లయ్య దంపతులు చిన్న కుమారుడు శ్రీనివాస్, కోడలు లక్ష్మి వద్ద ఉంటున్నారు. కొద్ది రోజుల క్రితం అక్కెమ్మ మెడలో పసుపు తాడు మాత్రమే ఉంది.. తనకు బంగారు పుస్తెల తాడు కావాలని కోరింది. దీంతో కోడలితో గొడవలు జరిగాయి. కోడలు వేధింపులు భరించలేక అక్కెమ్మ మానకొండూర్‌లో ఉండే తన సోదరుడు కనుకయ్య వద్దకు పది రోజుల క్రితం వెళ్లింది. కనుకయ్య ఈనెల 15న అక్కెమ్మను విలాసాగర్ తీసుకొచ్చి కలిసి ఉండాలని సర్ది చెప్పి వెళ్లిపోయాడు. 17న అక్కెమ్మను లక్ష్మి దూషించింది. దీంతో అక్కెమ్మ తమ వ్యవసాయ బావిలో గురువారం సాయంత్రం దూకింది. శుక్రవారం ఉదయం బావిలో శవం తేలింది. కనుకయ్య ఫిర్యాదు మేరకు లక్ష్మిపై కేసు నమోదు చేశారు.

వివాహిత అదృశ్యం

ఓదెల(పెద్దపల్లి): పొత్కపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని కనగర్తి గ్రామానికి చెందిన కర్రె సమత అనే వివాహిత అదృశ్యమైనట్లు ఇన్‌చార్జి ఎస్సై దేవేందర్ శుక్రవారం తెలిపారు. గురువారం ఇంట్లో నుంచి వెళ్లిన సమత తిరిగి రాకపోవడంతో భర్త సదయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

కళాశాలలో ఘటనపై డీఎస్పీ ఆరా..!

ధర్మపురి: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం జరిగిన ఘటనపై శుక్రవారం డీఎస్పీ కరుణాకర్ ఆరా తీశారు. ధర్మపురి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థుల తల వెంట్రుకలు అధ్యాపకులు కత్తిరించారని పత్రికల్లో వచ్చిన కథనాలపై శుక్రవారం డీఎస్పీ విచారించారు. ధర్మపురి పోలీస్‌స్టేషన్లో సీఐ శ్రీనివాస్‌ను ఘటనకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. బాధిత విద్యార్థులను స్టేషన్‌కు రప్పించి ప్రశ్నించారు.

వాతావరణం

రానున్న 24 గంటల్లో మహారాష్ట్ర, తెలంగాణ, పశ్చిమ తీరప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. కర్ణాటక, ఒడిశా ఛతీస్‌గఢ్, కేరళ, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో చిరుజల్లుల నుంచి ఓ మోస్తరు వర్షాలు కురవోచ్చు. గుజరాత్, రాజస్తాన్, పంజాబ్, హరియాణాల్లో పొడి వాతావరణం ఉంటుంది.

కరీంనగర్ వాతావరణం

గరిష్ఠం కనిష్ఠం

28.0°/24.4°

జాతీయం

నగరం	గరిష్ఠ	కనిష్ఠ
ఢిల్లీ	37.8	29.0
కోల్‌కతా	31.8	29.0
బెంగళూరు	28.9	20.4
ముంబై	31.5	26.0
చెన్నై	34.1	22.2

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/ కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/ కనిష్ట
చిత్తూరు	34.2/24.5	తాడేపల్లిగూడెం	29.4/24.7
తిరుపతి	34.2/24.5	విశాఖపట్నం	28.6/25.8
కడప	33.3/24.5	ఖమ్మం	28.1/19.6
నెల్లూరు	33.2/26.6	కాకినాడ	28.0/26.0
అనంతపురం	32.3/25.1	గుంటూరు	28.0/24.8
నల్లగొండ	31.2/25.6	మెదక్	27.8/21.8
ఒంగోలు	31.1/25.8	విజయవాడ	27.7/25.4
కర్నూలు	30.9/25.9	వరంగల్	27.6/24.5
మహబూబ్‌నగర్	29.7/24.5	ఆదిలాబాద్	27.0/22.6
శ్రీకాకుళం	29.5/25.5	కరీంనగర్	26.6/24.4
విజయనగరం	29.5/25.5	నిజామాబాద్	26.3/24.4
ఏలూరు	29.4/24.7	హైదరాబాద్	26.1/23.9
రాజమండ్రి	29.4/24.7	రంగారెడ్డి	26.1/23.9

బుల్లితెర


SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్


ఉ.06.30 నిరీక్షణ
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్‌ఆర్ లైవ్ షో
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 ఈట్ అవుట్
ఉ.11.30 పొలిటికల్ కారిడార్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 సరదాగా కాసేపు
రా.08.30 బతుకు చిత్రం
రా.09.00 న్యూస్ 360
రా.09.30 జ్యూక్ బాక్స్
రా.10.30 మూవీ మ్యాటర్స్

W

టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.09.30 రాముడు భీముడు
మ.12.00 హరే రామ్
మ.03.00 సుబ్బు
సా.06.00 మురారి
రా.09.00 నేరస్థుడు



మూవీస్ నౌ
ఉ.07.00 అండర్ సీజ్ 2
ఉ.10.55 అండర్‌డాగ్
మ.02.45 మోడరన్ టైమ్స్
సా.04.30 ఫస్ట్ బ్లడ్
రా.09.00 శాన్ ఆండ్రియాస్



హెచ్‌బీవో
ఉ.06.00 టార్క్
మ.01.28 10,000 బి.సి.
మ.03.27 ఆర్మర్ ఆఫ్ గాడ్
రా.07.12 ద టక్సెడో
రా.09.00 ద అకౌంటెంట్



స్టార్ మూవీస్
ఉ.07.37 మెన్ ఇన్ బ్లాక్ 2
మ.12.18 ద అవెంజర్స్
మ.03.09 ఐరన్ మ్యాన్ 3
సా.05.51 కెప్టెన్ అమెరికా
రా.09.00 అవతార్



మా మూవీస్
ఉ.07.00 జ్యోతిలక్ష్మి
ఉ.09.00 ఆవారా
మ.12.00 ఎదురులేని మనిషి
మ.03.00 తూనీగ తూనీగ
సా.05.00 రఘువరన్ బీటెక్



జీ సినిమా
ఉ.08.03 ఘాతక్: ద డెస్ట్రాయర్
ఉ.09.55 యోధ నం.1
ఉ.10.59 చోరీ చోరీ చుప్‌కే చుప్‌కే
మ.02.30 మర్ద్
రా.11.30 డేరింగ్‌బాజ్ 2

తిరుమల సమాచారం

తిరుమలలో శక్రవారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 31 కంపార్టుమెంట్లు నిండాయి.

గదుల వివరాలు

ఉచిత గదులు – ఖాళీ లేవు
రూ.50 గదులు – ఖాళీ లేవు
రూ.100 గదులు – ఖాళీ లేవు
రూ.500 గదులు – ఖాళీ లేవు

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ– ఖాళీ లేవు
వసంతోత్సవం – ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం – ఖాళీ లేవు



వేములవాడ ఆలయ సమాచారం

వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి వారి సన్నిధిలో శుక్రవారం భక్తుల రద్దీ కొనసాగింది. సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం మేరకు...

కాంప్లెక్స్ పేరు	ఖాళీల సంఖ్య	అద్దె రూ.
అమ్మవారి కాంప్లెక్స్	02	1,000
నందీశ్వర కాంప్లెక్స్ ఏసీ	31	750
నందీశ్వర సాధారణ	41	350
రాజేశ్వరపురం ఏసీ	04	750
రాజేశ్వరపురం సాధారాణ	02	350
లక్ష్మీగణపతి	34	250
పార్వతీపురం స్పెషల్	35	500
పార్వతీపురం సాధారణ	40	200
శివపురం	30	150
శంకరపురం	20	50

పులిహోరా, లడ్డూ ప్రసాదం, లడ్డూ భోగం అందుబాటులో ఉన్నాయి.

– వేములవాడ:



చికెన్ ధరలు

లైవ్ కోడి	:	80	బోన్‌లెస్	:	350
చికెన్	:	120	మటన్ కిలో	:	500
స్కిన్‌లెస్	:	160			

- కరీంనగర్



Padi-Panta

పోషకాలే పైరుకు బలం

జగిత్యాల అగ్రికల్చర్: మొక్కలకు గాలి, నీటితోపాటు మొక్క ధృడంగా ఉండేందుకు పోషకాలు అవసరం. ఈ నేపథ్యంలో మొక్కకు ఎలాంటి పోషకాలు అవసరం, ఏ పోషకం ఎలా పనిచేస్తుందో పొలాస వ్యవసాయ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఉపేందర్ వివరించారు.

మొక్కలకు 16 పోషకాలు అవసరం..

మొక్కలకు అధిక మోతాదులో అవసరమయ్యే నత్రజని, భాస్వరం, పోటాషియం, కాల్షియం, మెగ్నీషియం, కార్బన్, ఆక్సిజన్, ఉదజని, గంధకాన్ని స్థూల పోషకాలు అంటారు. ఇందులో కార్బన్, ఆక్సిజన్, ఉదజని ప్రకృతి సిద్ధంగా లభించే గాలి, నీటి ద్వారా మొక్కలకు అందుతాయి. మొక్కలకు అత్యంత అవసరమయ్యే నత్రజని, భాస్వరం, పోటాషియంను ప్రథమ శ్రేణి పోషకపదార్థాలు అంటారు. ఇవి భూమి నుంచి మొక్కకు లభిస్తాయి. కానీ పంటలు వేసిన కొద్దీ భూమిలో ఇవి తగ్గిపోతాయి. అందుకే పంటలు వేసిన భూమిలో ఈ లోటును భర్తిచేసేందుకు రసాయన ఎరువులు సేంద్రియ ఎరువులు వేయాల్సి ఉంటుంది. కాల్షియం, గంధకం, మెగ్నీషియంను ద్వితీయ శ్రేణి పోషాకాలు అంటారు. ఇవి మొక్కకు ప్రథమశ్రేణి పోషకాల కంటే తక్కువ పరిమాణంలో అవసరమవుతాయి. ఇవి కూడా భూమి నుంచే చాల వరకు లభిస్తాయి. అవసరమైనప్పుడు ఎరువులు వేసి మొక్కలకు అందించవచ్చు. ఇదిగాక మొక్కలకు తక్కువ మోతాదులో అవసరమయ్యే జింక్, ఇనుము, రాగి, మాంగనీస్, బోరాన్, మాలిబ్డినం, క్లోరిన్‌ను సూక్ష్మపోషకాలు అంటారు. వీటికి తోడు సోడియం, సిలికాన్, కొబాల్ట్ పోషకాలు అవసరమని శాస్త్రవేత్తలు తేల్చారు.

నత్రజని లక్షణాలు..

మొక్కలలో కణజాలం పెంచేందుకు ఉపయోగపడుతుంది. మొక్కలలో అమినో ఆమ్లాల ఉత్పత్తిని పెంచుతుంది. మొక్కలలో మాంసకత్తుల శాతాన్ని పెంచుతుంది. మొక్కలకు ముదురు పచ్చదనాన్ని కలిగిస్తుంది. మొక్కలు త్వరగా, ఏపుగా పెరిగేందుకు తోడ్పడుతుంది. భాస్వరం, పోటాషియం కంటే నత్రజని వినియోగం ఎక్కువగా ఉంటుంది. నత్రజనిని అధికంగా వాడటం వల్ల మొక్కలు ఏపుగా పెరిగి భూమి మీద పడిపోతుంటాయి. చీడపీడలకు గురవుతుంటాయి. వరి లాంటి ధాన్యపు పైర్లలో గింజకంటే గడ్డిశాతం ఎక్కువగా వస్తుంది. పంటకాలం పెరుగుతుంటుంది.

భాస్వరం లక్షణాలు..

మొక్కలకు శక్తినిచ్చే ఏటీపీ అనే పదార్థం తయారికీ ఉపయోగపడుతుంది. మొక్క వేర్లు బలంగా ఉండటానికి తోడ్పడుతుంది. త్వరగా పూతకు, కోతకు వస్తుంది. గింజ బరువు, నాణ్యత పెరుగుతాయి. చిరుధాన్యపు పైర్లు ఎక్కవ పిలకలు తొడిగేలా చేస్తుంది.



డాక్టర్ ఉపేందర్

పోటాషియం లక్షణాలు



జింక్ పోషక లోపంతో పెరుగని వరి పంట

మొక్కలకు వేడి, చలి, వర్షాభావ పరిస్థితులను తట్టుకునే శక్తి ఇస్తుంది. పంట పెరుగుదలకు కావాల్సిన జీవన ప్రక్రియలలో, కిరణజన్య సంయోగ క్రియలో ప్రాముఖ్యత కలిగిన 60 ఎంజైములను ఉత్తేజపరుస్తుంది. చీడపీడలు, రోగాలు ఎక్కువగా సోకకుండా పంటలు తట్టుకునేలా చేస్తుంది.

కాల్షియం పోషకం లక్షణాలు..

మొక్కలలో పిండి పదార్థాలను చక్కెరగా మార్చడానికి ఉపయోగపడుతుంది. మొక్కల వేరుకొనలు, కాండం కొనలు అభివృద్ధికి చాలా అవసరం. వేరుశెనగ పంటలో గింజ బాగా ఊరటానికి అవసరం.

మెగ్నీషియం లక్షణాలు..

మొక్కలలో పిండిపదార్థం తయారీకి ఇది చాల అవసరం. మొక్కలలో ఆకుపచ్చని పదార్థం తయారీకి ఉపయోగపడుతుంది. స్థిరీకరించిన నత్రజనిని నిలుపుకునేందుకు ఇది ఎంతో అవసరం.

గంధకం లక్షణం..

ఆకులలో పత్రపూరిత రేణువులు తయారు కావడానికి గంధకం ఎంతో అవసరం. ఎంజైములను ప్రేరిపించడంలోనూ, గ్లూకోసైడ్స్ తయారీలోనూ, ఉల్లిపాయ, నూనెలలో ఘటునకు గంధకం అవసరం.



చికెన్ (సుగుణ)

స్కిన్	స్కిన్‌లెస్
120	140

భవిష్యం

మేషం: కొత్త విషయాలు తెలుసుకుంటారు. ప్రతిభ వెలుగులోకి వస్తుంది. ఉద్యోగలాభం. కార్యసిద్ధి. ఇంటాబయటా అనుకూలం. వ్యాపారాలలో లాభాలు. ఉద్యోగులకు నూతనోత్సాహం.

వృషభం: కొన్ని కార్యక్రమాలను వాయిదా వేస్తారు. ఆకస్మిక ప్రయాణాలు. కుటుంబ సమస్యలు. అనారోగ్యం. దైవదర్శనాలు. వృత్తి, వ్యాపారాలలో కొద్దిపాటి గందరగోళం.



మిథునం: చిన్ననాటి మిత్రుల కలయిక. విందువినోదాలు. కార్యసిద్ధి. పలుకుబడి కలిగిన వారితో పరిచయాలు. వ్యాపారాలు మరింత పుంజుకుంటాయి. ఉద్యోగులకు హోదాలు.

కర్కాటకం: పనుల్లో జాప్యం. ఆర్థిక లావాదేవీలలో నిరుత్సాహం. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. బంధువులతో మాటపట్టింపులు. వ్యాపార, ఉద్యోగాలలో ఒడిదుడుకులు.

సింహం: కొత్త వ్యక్తుల పరిచయం. శుభవార్తలు. ఆర్థికాభివృద్ధి. కుటుంబంలో శుభకార్యాలు. ఆకస్మిక ధనలాభం. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి. ఉద్యోగులకు పదోన్నతి సూచనలు.

కన్య: ఉద్యోగ ప్రయత్నాలు అనుకూలిస్తాయి. ఆలయాలు సందర్శిస్తారు. సంఘంలో ఆదరణ. వ్యవహారాలలో పురోగతి. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూల పరిస్థితి.

తుల: ఆదాయానికి మించిన ఖర్చులు. బంధువులతో విభేదాలు. శ్రమాధిక్యం. పనుల్లో అవాంతరాలు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలు సామాన్యంగా ఉంటాయి.

వృశ్చికం: ప్రయాణాలు రద్దు. ఆర్థిక ఇబ్బందులు. అనారోగ్యం. కుటుంబసమస్యలు. ఇంటాబయటా ఒత్తిడులు. వ్యాపారాలు, ఉద్యోగాలలో నిరుత్సాహం.

ధనుస్సు: నూతన పరిచయాలు. సభలు, సమావేశాలలో పాల్గొంటారు. బాకీలు వసూలవుతాయి. దైవదర్శనాలు. విందు వినోదాలు. వ్యాపార, ఉద్యోగాలలో గందరగోళం తొలగుతుంది.

మకరం: సోదరులు,సోదరీలతో సఖ్యత. విందువినోదాలు. యత్నకార్యసిద్ధి. చిన్ననాటి మిత్రుల కలయిక. కార్యసిద్ధి. వ్యాపారాలు లాభిస్తాయి. ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు.

కుంభం: పనుల్లో ఆటంకాలు. రాబడికి మించి ఖర్చులు. ఆకస్మిక ప్రయాణాలు. ఆలయాలు సందర్శిస్తారు. బంధువుల నుంచి ఒత్తిడులు. వ్యాపార, ఉద్యోగాలు మందగిస్తాయి.

మీనం: ఎంతగా కష్టపడ్డా ఆశించిన ఫలితం కనిపించదు. ఆస్తి వివాదాలు. ఆర్థిక లావాదేవీల్లో ఒడిదుడుకులు. సోదరులతో విభేదాలు. వ్యాపార, ఉద్యోగాలలో సమస్యలు.

– సింహంభట్ల సుబ్బారావు



ప్రయాణం ఇబ్బందికరం

మేడిపల్లి మండలం మొత్కురావుపేట నుంచి జగిత్యాలకు వచ్చే విద్యార్థులు బస్సులు లేక ఇబ్బందులకు గురవుతున్నారు. ఒకే బస్సు నాలుగు ట్రిప్పులు మాత్రమే వస్తోంది. విద్యార్థుల కోసం మరో అదనపు ట్రిప్పు పెంచాలి.

-రాజేందర్, మేడిపల్లి



వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9705346639

సజీవ సాక్ష్యం



రామ్మోహన్

జగిత్యాల: ఏ ఫొటోగ్రాఫర్కైనా తన కెమెరాను అంతర్‌నేత్రంగా మలిచి సుందర దృశ్యాలను, జీవన విధానాన్ని మానవ జీవనంలో అనేక కోణాల్లో వెలికితీసి చాయాచిత్రంగా బంధించి కలకాలం నిలిచి ఉండేలా చిత్రీకరించడం ఫొటోగ్రాఫర్ల హ్యాబీ. నేడు ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సం సందర్భంగా కథనం. జగిత్యాల పట్టణానికి చెందిన ఫొటోగ్రాఫర్ కె.రామ్మోహన్ తన కెమెరాతో అద్భుతమైన చాయాచిత్రాల్ని తీసి రాష్ట్ర, జాతీయస్థాయిలో ఎన్నో అవార్డులందుకుని భిన్నమైన ఫొటోగ్రాఫర్‌గా వినుతికెక్కాడు. రోజుల తరబడి వివిధ జిల్లాల్లోని తండాలను, వివిధ ప్రదేశాలను సందర్శించి వారి జీవన విధానాల్ని అందమైన ఫొటోలుగా మలిచాడు. ఒక్క ఫొటో కోసం గంటల తరబడి నిరీక్షించి అద్భుతమైన ప్రకృతి దృశ్యాలను తన కెమెరాలో బంధించాడు. తన హ్యాబీ కోసం వేలాది రూపాయలను ఖర్చు చేస్తూ వందలాది ఫొటోలను చిత్రీకరించాడు. పట్టణంలో ఫొటోస్టూడియో ఏర్పాటు చేసుకుని తన జీవితాన్ని కొనసాగిస్తున్నాడు.

అందుకున్న అవార్డులు

- 1984 కోరుట్లలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో 'బ్రాంజ్‌మెడల్'
- 1986 హైద్రాబాద్‌లో జరిగిన జాతీయస్థాయి ఫొటో సెలక్షన్‌లో ఎంపిక
- 1988 విశాఖపట్నంలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో 'గోల్డ్‌మెడల్'
- 1989 భీమిలిలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో ద్వితీయ బహుమతి
- 2001,203 శాతావాహన కళోత్సవాల్లో ప్రథమ బహుమతి.
- 2007లో ఫొటోగ్రఫీలో జాతీయస్థాయిలో మెరిట్ సాధించాడు.







రామ్మోహన్ తీసిన ఫొటోలు..

న్యూస్ బాక్స్

మొక్కలు కాపాడేలా చర్యలు

సారంగాపూర్: మొక్కలు నాటడంతో పాటు, వాటిని సంరక్షించే విధంగా కలిసి చర్యలు తీసుకోవాలని సారంగాపూర్ హరితదళం సభ్యులు నిర్ణయించారు. శుక్రవారం గ్రామపంచాయతీ ఆవరణలో జరిగిన సమావేశంలో ఐకేపీ ఏపీఎం, నోడల్ అధికారి గంగాధర్ మాట్లాడుతూ నాటిన ప్రతిమొక్క సంరక్షించినప్పుడే మొక్కల ఎదుగుదల కనిపిస్తుందన్నారు. వైస్‌ఎంపీపీ కోండ్ర రాంచంద్రారెడ్డి, సర్పంచ్ జయ, అంగన్‌వాడీ కార్యకర్తలు, సాక్షరభారత్ కోఆర్డినేటర్లు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

రెండు గ్రామాల్లో రుబెల్లా వ్యాక్సినేషన్

బీర్‌పూర్: మండలంలోని నర్సింహులపల్లి, తుంగూర్ గ్రామాల్లోని ఉన్నత పాఠశాలల్లో శుక్రవారం విద్యార్థులకు రుబెల్లా వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 15 ఏళ్లలోపు పిల్లలకు టీకాలు ఇచ్చారు. కార్యక్రమంలో వైద్యులు రాకేశ్, సర్పంచులు చెర్పూరి నీరజ, ముక్క శంకర్, సీహెచ్‌వో ఎండీ ఆసిమ్, సూపర్‌వైజర్లు అనిల్, విజయలలిత, ఏఎన్ఎంలు మంగ, అరుణ, జయ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

20న ఎన్ఐవోఎస్ పరీక్షలు

మేడిపెల్లి: మండలంలోని అన్ని గ్రామాల్లో ఈనెల 20న వయోజనులకు జరిగే ఎన్ఐఓఎస్ పరీక్షలను విజయవంతం చేయాలని ఎంఈవో శోభ సూచించారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో వీసీవోల సమావేశంలో ఆమె మాట్లాడుతూ 260 మందికి ఈ పరీక్షలు నిర్వహించనున్నట్లు చెప్పారు. అనంతరం వీసీవోలకు పరీక్ష సామాగ్రిని అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ పల్లి జమున, ఎంపీడీవో హరికిషన్‌తో పాటు అన్ని గ్రామాల వీసీవోలు పాల్గొన్నారు.

మేడిపెల్లిలో 16.2 మిల్లిమీటర్ల వర్షం

మేడిపెల్లి: మండలంలో శుక్రవారం కురిసిన వర్షం ఊరటనిచ్చింది. మొత్తం 16.2 మిల్లి మీటర్ల వర్షపాతం నమోదైంది. చాలా రోజుల తర్వాత వర్షం కురవడంతో రైతులతో పాటు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

సామూహిక సెలవు పోస్టర్ ఆవిష్కరణ

జగిత్యాల: సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పింఛన్ విధానాన్ని పునరుద్ధరించాలని ఉద్యోగస్తులు చేపట్టనున్న సామూహిక సెలవుకు సంబంధించిన గోడపత్రికను ఆర్డీవో నరేందర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామూహిక దీక్షకు మద్దతు ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో టీఎస్‌సీపీఎస్ఈఏ జిల్లా అధ్యక్షుడు గంగదరి మహేశ్, రవి, సుధాకర్‌రెడ్డి, నరేందర్, వంశీ, శ్రీను, శంకర్, విజయ్ పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఉద్యోగ సంఘాల నాయకులు

నూతన పింఛన్ విధానం రద్దు చేయాలి

రాయికల్: సీపీఎస్ రద్దును కోరుతూ సెప్టెంబర్ 1న నిర్వహించే సామూహిక సెలవుకు ప్రతి ఒక్కరు మద్దతు పలకాలని కోరుతూ శుక్రవారం ఉపాధ్యాయ సంఘాల అధ్యర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘ నాయకులు మాట్లాడుతూ నూతన పింఛన్ విధానం రద్దు పరిచి పాత పింఛన్ విధానం అమలు చేయాలని, సెప్టెంబర్ 1న సెలవులు మంజూరు చేయాలన్నారు. అనంతరం తహసీల్దార్ చంద్రప్రకాశ్, ఎంపీడీవో శివాజీకి వినతిపత్రాలు సమర్పించారు. కార్యక్రమంలో నాయకులు కుంబాల శ్రీనివాస్‌రెడ్డి, మారుతి, మహేశ్వరశర్మ, నరహరి, రాజకిషోర్, స్వామి, జిల్లా నాయకులు రాపర్తి నర్సయ్య, రమేశ్, వెల్పుల గంగారాజం, విజయ్, అభయ్‌రాజ్,, ఉపాధ్యాయులు మహేష్, హరికృష్ణ, రమేష్, అరవింద్ పాల్గొన్నారు.

తపాలా ఉద్యోగుల ధర్నా

రాయికల్: పోస్టల్ ఉద్యోగుల వేతనాలు పెంచాలని కోరుతూ శుక్రవారం స్థానిక పోస్టాఫీసు ఎదురుగా తపాల ఉద్యోగులు సమ్మెలో భాగంగా నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు చెంగలి గంగాధర్ మాట్లాడుతూ తపాల ఉద్యోగులకు కనీస వేతనం రూ.18 వేలు మంజూరు చేయాలని ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు ఉద్యోగులకు వర్తింపజేసేలా చూడాలని డిమాండ్ చేశారు. నాయకులు యాదుల్, శ్రీనివాస్, అన్వర్, చక్రపాణి, మల్లారెడ్డి, అహ్మద్ పాల్గొన్నారు.



నినాదాలు చేస్తున్న తపాలా ఉద్యోగులు

లోకల్ వాయిస్

రోడ్డు మధ్య పైపు వేయండి

బీర్‌పూర్ మండలంలోని నర్సింహులపల్లి గ్రామం రజక కాలనీలో బోరింగ్ నీరు, డ్రెయినేజీలోకి వెళ్లేందుకు రోడ్డు మధ్యన పైపును వేయాలి. కాలనీలో రోడ్డును ఆనుకొని ఉన్న బోరింగ్ నీటిని వాడుకునే టప్పుడు, వృధా నీరు రోడ్డు మీదనే నిలిచి కాలనీ వాసులకు నడవడానికి ఇబ్బందిగా ఉంది. రోడ్డుకు అవతలివైపు ఉన్న డ్రెయినేజీలోకి పైపువేయాలి.

-కందుకూరి శ్రీనివాస్, నర్సింహులపల్లి



వీధిదీపాలు వెలగడం లేదు

బీర్‌పూర్ మండలంలోని కొల్వాయి శివారు గ్రామం గిరిజన తండా చిన్న కొల్వాయిలో చాలా రోజుల నుంచి వీధిదీపాలు వెలగడం లేదు. పొదలు, పంటపొలాలు ఉండడంతో విషపురుగులు రోడ్ల పైకి వస్తున్నాయి. రాత్రిపూట బయటకు వెళ్లేందుకు భయపడుతున్నారు. గ్రామపంచాయతీ అధికారులు పట్టించుకొని వీధిదీపాలు వెలిగేటట్లు చూడాలి.

-తొడసం ఇస్రు, చిన్నకొల్వాయి



'కేశోరాం'కు జాతీయ భద్రత అవార్డు



రాష్ట్రపతి చేతులమీదుగా అవార్డు అందుకుంటున్న శివనాగేశ్వరరావు

పాలకుర్తి(రామగుండం): పాలకుర్తి మండలం బసంత్‌నగర్ కేశోరాం సిమెంట్ ఫ్యాక్టరీకి అరుదైన ఘనత దక్కింది. భద్రత విభాగంలో కేశోరాం తీసుకున్న చర్యలకు 2014 సంవత్సరానికి జాతీయ భద్రత అవార్డు లభించింది. కేశోరాం ఫ్యాక్టరీ మైన్స్‌లో ఎలాంటి ప్రమాదాలకు తావులేకుండా ఉత్పత్తిని కొనసాగించి కార్మికుల రక్షణకు యాజమాన్యం తీసుకుంటున్న చర్యలను గుర్తించిన కేంద్ర గనులు, భూగర్భశాఖ సిఫారసు మేరకు అవార్డు దక్కినట్లు అధికారులు వెల్లడించారు. ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో కేంద్ర కార్మిక ఉపాధి కల్పన శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్రపతి రాంనాథ్ కోవింద్ చేతుల మీదుగా ప్లాంట్ హెడ్ శివనాగేశ్వరరావుకు ఈ అవార్డును ప్రదానం చేశారు. కార్యక్రమంలో కేంద్ర, కార్మికశాఖ మంత్రి బండారు దత్తాత్రేయ పాల్గొన్నారు.

అడ్డుగోడలు బద్దలుగొడుతం

స్థానికంగా సాగునీళ్లివ్వాల్సిందే

- పొలాలకు వెళ్లకుండా ప్రహరీ
- నైజాం తరహాలో దౌర్జన్యం
- నీళ్లివ్వకపోతే ఆందోళన ఉధృతం
- శాప్ మాజీ చైర్మన్ మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్



కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న మక్కాన్‌సింగ్

సాక్షి, పెద్దపల్లి :


ఎల్లంపల్లి ప్రాజెక్ట్ నిర్వాసితుల మిగులు భూములకు నీళ్లివ్వకుండా.. రైతులు పొలాలకు వెళ్లకుండా ఉన్న అడ్డుగోడలను బద్దలుగొడుదామని శాప్ మాజీ చైర్మన్ మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. స్థానికంగా సాగునీళ్లిచ్చేంత వరకూ రైతాంగానికి అండగా పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. అవసరమైతే తాను ఆమరణ నిరాహారదీక్ష చేపడుతానని, చలో అసెంబ్లీకైనా సిద్ధమేనన్నారు. ఎల్లంపల్లి ప్రాజెక్ట్ నిర్వాసితుల మిగులు భూములకు సాగునీళ్లివ్వాలనే డిమాండ్‌తో మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ చేపట్టిన పాదయాత్ర శుక్రవారంతో ముగిసింది. వేలాదిగా రైతులు, యువకులు వెంటరాగా పెద్దపల్లికి వచ్చిన ఆయన.. జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ఎస్.ప్రభాకర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎల్లంపల్లి ప్రాజెక్ట్ నిర్మాణ సమయంలోనే నియోజకవర్గంలోని ప్రతిఇంటికీ తాగునీరు, ప్రతి ఎకరాకు సాగునీరు అందించిన తరువాతే బయటకు నీళ్లుపోతాయనే నిర్ణయం జరిగిందన్నారు. అప్పుడు అధికారులు నిర్లక్ష్యం వహిస్తే.. వెంకటస్వామితో కలిసి అప్పటి ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖరరెడ్డిని కలిసి విజ్ఞప్తి చేశామన్నారు. స్పందించిన వైఎస్‌ఆర్ అప్పటి మంత్రి పొన్నాల లక్ష్మయ్య, అధికారులను ఎల్లంపల్లికి పంపించారని, అధికారులు సర్వే చేసి, బండల వాగు వద్ద ప్రాజెక్ట్, బుగ్గ వద్ద ఎస్సారెస్పీ కెనాల్ వద్ద చెక్‌డ్యాంతో గ్రావిటి ద్వారా పైనున్న గ్రామాలకు నీళ్లు ఇవ్వాలని ప్రణాళిక రూపొందించారని గుర్తు చేశారు. సుమారు రూ.80 కోట్లతో డీపీఆర్ చేయాలని ఆదేశించారని, వైఎస్‌ఆర్ ఆకస్మిక మరణంతో ఈ ప్రాజెక్టును ఎవరూ పట్టించుకోలేదన్నారు. ప్రస్తుతం ఇతర జిల్లాల్లోని లక్షలాది ఎకరాలకు సాగునీరు, హైదరాబాద్‌కు తాగునీరును ఎల్లంపల్లి నుంచి తరలిస్తున్నారన్నారు. స్వయంగా ఎరవెల్లిలోని సీఎం కేసీఆర్ ఫాంహౌస్‌లోని పొలాలకు ఎల్లంపల్లి నీళ్లు పోతున్నాయన్నారు. కాని అతితక్కువకు రూ.1.50లక్షలకు భూములు ఇచ్చిన రైతుల మిగులు భూములకు మాత్రం నీళ్లు రావడం లేదన్నారు. సీఎం కేసీఆర్ నీళ్లు, నియామకాలు అంటున్నా.. తమ పొలాలు కనీసం తడవడం లేదన్నారు. అలాగే పంప్‌హౌస్ నిర్మాణం చేపట్టి, రైతులు పొలాలకు వెళ్లకుండా అడ్డుగా ప్రహరీ నిర్మించారన్నారు. నైజాం పాలన తరహాలో దౌర్జన్యం చేస్తున్నారని ఆరోపించారు. కలెక్టర్ చొరవ తీసుకుని ఆ గోడలు బద్దలు కొట్టాలని కోరారు. నిర్వాసితులు పదేళ్లుగా తిరుగుతున్నా పూర్తిస్థాయిలో ఆర్‌అండ్ ఆర్ పరిహారం అందలేదన్నారు. 3,200 మందికి రూ.2 లక్షల చొప్పున తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. అక్కడ జరిగే ప్రాజెక్ట్ నిర్మాణపనుల్లో స్థానికులకు ప్రాధాన్యత నివ్వాలని, ఉపాధి కల్పించాలన్నారు.

పాదయాత్ర సక్సెస్

జలసాధన పేరుతో యువనేత మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ చేపట్టిన పాదయాత్ర విజయవంతంగా ముగిసింది. గురువారం ఉదయం రామగుండం మండలం ఎల్లంపల్లి వద్ద ప్రారంభమైన రాజ్‌ఠాకూర్ పాదయాత్ర ముర్మూరు, అంతర్గాం, బ్రాహ్మణపల్లి, ఆకెనపల్లి,ఎగ్లాస్‌పూర్, విస్సంపేట, పొట్యాల, మద్దిర్యాల, కుక్కలగూడూరు, పుట్నూరు, రామారావుపల్లి, ఈసాల తక్కళ్లపల్లి, పాలకుర్తి మీదుగా బసంత్‌నగర్ వరకు 35 కిలోమీటర్ల మేర సాగి, శుక్రవారంతో ముగిసింది. ఆయా గ్రామాలకు చెందిన దాదాపు పదివేలమంది రైతులు,యువకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు పాదయాత్రలో భాగస్వాములు కావడం విశేషం. పక్కనే ప్రాజెక్ట్ ఉన్నా ఒక్క పంటతోనే కాలం వెళ్లదీస్తున్న తమ కోసం మక్కాన్‌సింగ్ పాదయాత్ర చేపట్టడంతో అధికార యంత్రాంగంలో కదలిక వస్తుందని రైతాంగం ఎదురుచూస్తోంది.

ప్రపంచ రాఫెల్లింగ్ పోటీలకు రమేశ్

- కోనరావుపేట యువకుడికి దక్కిన అరుదైన అవకాశం
- సన్మానించిన గ్రామస్తులు





రాక్ క్లైంబింగ్ చేస్తున్న రమేశ్, ఆదిలాబాద్‌లో రాఫెల్లింగ్ చేస్తూ..



రమేశ్‌ను సన్మానిస్తున్న సర్పంచ్

కోనరావుపేట (వేములవాడ): కృషి, పట్టుదల ఉంటే సాధించలేనిది ఏదీ లేదని నిరూపిస్తున్నాడు ఓ యువకుడు. మారుమూల గ్రామానికి చెందిన యువకుడు జాతీయ, అంతర్జాతీయ జలక్రీడా పోటీల్లో విజయం సాధించి ప్రపంచ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. మారుమూల కోనరావుపేటకు చెందిన యువకుడిని పలువురు అభినందిస్తున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండల కేంద్రానికి చెందిన బాద బాలమణి–రాజు దంపతులు గత కొన్నేళ్లుగా హైదరాబాద్‌లో నివాసముంటున్నారు. రాజు ప్రైవేట్ ఏటీఎంలో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్నాడు. బాలమణి గృహిణి. వీరి కుమారుడు రమేశ్ రాఫెల్లింగ్, రాక్‌క్లెంబింగ్, జుమెరింగ్, రివర్ క్రాసింగ్, ఫ్లెయింగ్ ఫాక్స్ తదితర జలక్రీడల్లో శిక్షణ పొందాడు. రాష్ట్రస్థాయి, ప్రీవరల్డ్‌కప్ పోటీల్లో పాల్గొని వరల్డ్‌కప్ పోటీలకు ఎంపికయ్యాడు.

చిన్నప్పటినుంచి సాహసక్రీడలపై ఆసక్తి..

కోనరావుపేటకు చెందిన బాద నరేశ్‌కు చిన్నప్పటి నుంచి సాహసక్రీడలపై ఆసక్తి ఉండడంతో సికింద్రాబాద్‌లోని అడ్వెంచర్స్ క్లబ్ ఆఫ్ తెలంగాణలో రాక్ క్లెంబింగ్, రాఫెల్లింగ్, జుమారింగ్‌లో 2016లో శిక్షణ పొందాడు. ఆదిలాబాద్‌లోని వాటర్‌ఫాల్ జలపాతంలో జరిగిన రాష్ట్రసాయి పోటీల్లో పాల్గొని బౌండరింగ్, లీడ్ విభాగాల్లో పాల్గొని మూడో ర్యాంక్ సాధించాడు. 2016 అక్టోబర్‌లో ఆదిలాబాద్‌లో ప్రీవరల్డ్‌కప్‌లో నార్మల్, బ్లెండ్ ఫోల్డ్, రాపెల్లింగ్ పోటీల్లో పాల్గొని రెండో స్థానాన్ని సాధించాడు.

వరల్డ్‌కప్ పోటీలకు ఎంపిక

నవంబర్ 10–14 వరకు అరకులోయ ప్రపంచస్థాయి జలక్రీడా పోటీలు నిర్వహించనున్నారు. రాష్ట్రస్థాయి పోటీల్లో రెండో ర్యాంకు సాధించిన రమేశ్‌ను ప్రపంచ స్థాయి పోటీలకు ఎంపిక చే శారు. అరకులో జరిగే పోటీలకు రాజన్న సిరిసిల్ల జిల్లా నుంచి ఎంపికయ్యాడు. ప్రపంచస్థాయి పోటీలకు ఎంపికై న రమేశ్‌ను సర్పంచ్ సుమలత, వార్డుసభ్యులు, నాయకులు మనోజ్‌కుమార్, శంకర్, నిత్యానందం సన్మానించారు.

పెద్దపల్లి, కరీంనగర్‌కు సీఎస్సార్ చేయూత

- పెద్దపల్లిలో హరితహారానికి రూ.77.5 లక్షలు
- కరీంనగర్ జిల్లా స్కూల్ ఫర్నిచర్స్‌కు రూ.50 లక్షల సహకారం



మంత్రి ఈటలకు చెక్కు అందిస్తున్న అధికారి రమేశ్

జ్యోతినగర్(రామగుండం): ఎన్టీపీసీ రామగుండం సంస్థ సామాజిక సేవ (సీఎస్సార్)లో తమవంతు బాధ్యతగా పెద్దపల్లి, కరీంనగర్‌జిల్లాలకు సహకారం అందిస్తూ చెక్కులను అందించారు. శుక్రవారం పెద్దపల్లి జిల్లా హరితహారంలో తమవంతు బాధ్యతగా కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డికి రూ.77.5 లక్షల చెక్కును, కరీంనగర్ జిల్లా ప్రభుత్వ పాఠశాలల ఫర్నీచర్ కొనుగోలుకు మంత్రి ఈటల రాజేందర్‌కు రూ.50 లక్షల చెక్కును ఎన్టీపీసీ రామగుండం ఏజీఎం హెచ్‌ఆర్ రమేశ్, సీఎస్సార్ అధికారి జీవన్‌రాజు అందించారు. కార్యక్రమంలో కరీంనగర్ కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్, ఎమ్మెల్యే గంగుల కమలాకర్, పెద్దపల్లి జిల్లా అటవీశాఖ అధికారి కృష్ణమాచారి, ఆర్డీవో అశోక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బీడీ కార్మికులకు ఇళ్లు

- రూ.1.50 లక్షలు మంజూరు
- అర్హులందరికీ లబ్ధి
- నూతనంగా ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వం


బీడీ కార్మికులు

జగిత్యాల: పేద కుటుంబాలకు చెందిన బీడీ కార్మికులకు ఇళ్లు నిర్మించాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం నూతన పథకాన్ని ప్రవేశపెట్టింది. గతంలో బీడీ కార్మికులు ఇళ్లు నిర్మించుకుంటే రూ.45 వేలు మంజూరు చేసే వారు. కానీ ఇవి ఎటూ చాలక కార్మికులు ఆసక్తి చూపకపోవడంతో కేంద్ర కార్మిక శాఖ నిధులను రూ.1.50 లక్షలకు పెంచుతూ మంజూరు చేసింది. దీంతో బీడీ కార్మికులకు కొంత మేర లబ్ధి చేకూరనుంది. జగిత్యాల జిల్లాలో సుమారు 75 వేల మంది బీడీ కార్మికులు ఉన్నారు. వీరిలో అనేక మంది అద్దె ఇళ్లు, గుడిసెల్లో జీవనం సాగిస్తున్నారు. ప్రస్తుతం వారి కోసం 'ఇంటిగ్రేటెడ్ హౌసింగ్ స్కీం' నూతన పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టడంతో బీడీ కార్మికుల్లో ఆనందం వ్యక్తమవుతోంది.

అవగాహన కల్పించడంలో విఫలం..

అధికారులు మాత్రం బీడీ కార్మికులకు ఇంటిగ్రేటెడ్ హౌసింగ్ పథకం ఉన్నట్లు అవగాహన కల్పించడంలో విఫలమవుతున్నారు. ఈ పథకం గురించి పెద్దగా ప్రచారం లేకపోవడంతో దరఖాస్తులు తక్కువగా వస్తున్నాయి. జగిత్యాల జిల్లా కేంద్రంలోని కార్మిక శాఖ కార్యాలయంలో ఇప్పటి వరకు 140 మాత్రమే వచ్చాయి. బీడీ కార్మికుల ఆస్పత్రిలో, మెట్‌పల్లి, కోరుట్ల, కార్యాలయాల్లో సైతం దరఖాస్తు చేసుకోవచ్చు.

అర్హతలివే...

- బీడీ కార్మికురాలికి ఇంటి స్థలం కలిగి ఉండాలి.
- భర్త పేరున ఉంటే కార్మికురాలి పేరు మీదకు ట్రాన్స్‌ఫర్ చేయాలి.
- అలాగే బీడీ కార్మికురాలు పీఎఫ్ తప్పకుండా కలిగి ఉండాలి.
- బీడీ కార్మికురాలుకు ఎలాంటి ఇల్లు ఉండకూడదు. నో హౌస్ సర్టిఫికెట్‌ను పొందుపర్చాలి.
- రూ.లక్షలోపు ఆదాయం కలిగి ఉండాలి.
- ఇంజినీర్‌తో ప్లానింగ్ తీయించుకోవాలి. ప్లానింగ్‌కు సంబంధించిన జిరాక్స్‌ను పొందుపర్చాలి.
- ఆధార్‌కార్డు జిరాక్స్ అందజేయాలి.
- బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ జతపర్చాలి.
- కులం సర్టిఫికెట్‌ను జతపర్చాలి.
- భూమికి సంబంధించి ఈసీ సర్టిఫికెట్ జతచేయాలి.
- అలాగే స్థలం ఎంత ఉందో దానికి సంబంధించిన డాక్యుమెంట్లను పొందుపర్చాలి.

బీడీ కార్మికులకు సంబంధించిన వివరాలను దరఖాస్తు ఫారంలో నింపి వీటన్నింటినీ జతపర్చి కార్యాలయంలో అందజేయాలి. అనంతరం వారు హైదరాబాద్‌లోని మినిస్ట్రీ ఆఫ్ లేబర్ అండ్ ఎంప్లాయిమెంట్ కార్యాలయానికి పంపిస్తారు. నేరుగా వారికే డబ్బులు అకౌంట్‌లో జమ అవుతాయి. అధికారులు పూర్తి వివరాలతో ఉంటేనే దరఖాస్తులు స్వీకరించనున్నారు.

అర్హులు దరఖాస్తు చేసుకోవాలి

కేంద్ర ప్రభుత్వ కార్మిక సంక్షేమ శాఖ ఆదేశాల ప్రకారం బీడీ కార్మికులు సొంత ఇళ్ల నిర్మాణాల కోసం రూ.1.50 లక్షలు సబ్సిడీపై అందజేస్తుంది. ఇళ్లులేని బీడీ కార్మికులు అర్హులు. కార్మికులు బీడీ కార్మిక సంక్షేమ ఆస్పత్రిని సంప్రదించవచ్చు. వివరాల కోసం 9949462613 నంబర్‌కు ఫోన్ చేయవచ్చు.

–రామయ్య, బీడీ కార్మిక ఆస్పత్రి వైద్యాధికారి

పంచాయతీరాజ్ శాఖతో సంబంధం లేదు


జెడ్పీసీఈవో పద్మజారాణికి వినతిపత్రం ఇస్తున్న నాయకులు

మెట్‌పల్లిరూరల్: జిల్లా పరిషత్ మంజూరు చేసిన పనులకు బిల్లులు చెల్లించడంలో జరుగుతున్న ఆలస్యంలో తమకు పంచాయతీరాజ్ శాఖతో సంబంధం లేదని జెడ్పీసీఈవో పద్మజారాణి తెలిపారు. శుక్రవారం రాత్రి మెట్‌పల్లి మండల పరిషత్ కార్యాలయంలో మాట్లాడారు. రూ. 5 లక్షలలోపు అభివృద్ధి పనులు చేసిన వారికి కూడా బిల్లుల మంజూరులో విపరీతమైన జాప్యం జరుగుతుందని ఆమె దృష్టికి తీసుకెళ్లగా, పై విధంగా చెప్పారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఎంపీడీవోలందరికీ, సిబ్బందికి ఉన్న సీయూజీ (క్లోజ్డ్ యూజర్స్ గ్రూప్) సెల్‌ఫోన్‌ల బిల్లులు నెలకు కనిష్టంగా రూ.625లు చెల్లిస్తున్నారని, గత 6 నెలల నుంచి అన్ని సెల్‌ఫోన్‌ల నెట్‌వర్క్‌లు అన్‌లిమిటెడ్ కాల్స్, డేటాను కేవలం రూ.350 లోపే ఉందని, కానీ జెడ్పీ పరిధిలోని సెల్‌ఫోన్‌ల బిల్లుల వల్ల ఇప్పటికే నష్టపోయిందని ప్రశ్నించగా, ఈ విషయం తన దృష్టికి రాలేదని, ఈ బిల్లులను స్థానిక మండల పరిషత్‌లే చెల్లిస్తాయన్నారు. మండల పరిషత్‌ల తనిఖీలు ముఖ్యంగా 2008 నుంచి 2015 ఆర్థిక సంవత్సరాలలో జరిగిన బీఆర్‌జీఎఫ్ నిధుల నుంచి ఖర్చు కాగా మిగిలిన డబ్బులను తిరిగి రాబట్టుకుని, కేంద్ర ప్రభుత్వానికి పంపించేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

పోటీ పరీక్షలకు 'నిన్నటి నేపథ్యం-రేపటి సంకల్పం'

- ముఖ్య ప్రణాళికా అధికారి సుబ్బారావు

టవర్‌సర్కిల్ (కరీంనగర్): తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించే వివిధ పోటీ పరీక్షలకు 'నిన్నటి నేపథ్యం–రేపటి సంకల్పం' బుక్స్ విద్యార్థులకు ఎంతో దోహదపడుతుందని ముఖ్య ప్రణాళికా అధికారి సుబ్బారావు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం సామాజిక, ఆర్థిక ముఖచిత్రం, 2017 బంగారు తెలంగాణ దిశగా 'నిన్నటి నేపథ్యం –రేపటి సంకల్పం' బుక్స్‌ను ప్రణాళికశాఖ ద్వారా ప్రచురించిందని పేర్కొన్నారు. ఈ పుస్తకాన్ని ఇటీవల ప్లానింగ్‌బోర్డు వైస్‌చైర్మన్ ఎస్.నిరంజన్‌రెడ్డి రిలీజ్ చేశారని, ఇందులో రాష్ట్రానికి సంబంధించిన సెక్టార్‌వైజ్‌గా ఆర్థిక విశ్లేషణలు ఉన్నాయని వివరించారు. ఈ పుస్తకం ధర రూ.150గా ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. పుస్తకాలు కావాలనుకునే వారు ముఖ్య ప్రణాళికా అధికారి కార్యాలయం, కరీంనగర్‌లోని కలెక్టరేట్ కాంప్లెక్స్‌లో సంప్రదించాలని సూచించారు.

హమాలీల సమస్యలు పరిష్కరించాలి

టవర్‌సర్కిల్: ఐఎంఎఫ్‌ఎల్ డిపోలో పనిచేస్తున్న హమాలీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని గుండు తిరుపతి ఆధ్వర్యంలో హమాలీలు శుక్రవారం కలెక్టర్‌కు ఇచ్చిన వినతిపత్రంలో కోరారు. హమాలీలందరికీ వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేయాలని, ఏపీలో ఇస్తున్న విధంగానే తెలంగాణలో కూడా హమాలీలకు 2 జతల యూనిఫాం, ప్రమాద బీమా సౌకర్యం రూ.6 లక్షలు, గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీవరేజ్ కార్పొరేషన్‌లో పనిచేస్తున్న హమాలీలను నాల్గో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని, ప్రైవేటు గోదాములు స్థానంలో ప్రభుత్వ గోదాములను నిర్మించాలని, కొత్తగా ఏర్పాటు చేసే డిపోలలో బయటి వ్యక్తుల జోక్యం ఉండకుండా పాత కార్మికులనే నియమించాలని కోరారు. పీఎఫ్, ఈఎస్ఐ, జనశ్రీ బీమా పథకం, బోనస్, హెల్త్ కార్డులు, సంక్షేమ పథకాలు మంజూరుచేయాలని పేర్కొన్నారు.

20న అక్షరాస్యత పరీక్ష

సప్తగిరికాలనీ(కరీంనగర్): నేషనల్ లిటరసీ మిషన్(ఎన్ఎల్ఎం) న్యూఢిల్లీ, నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఓపెన్‌స్కూల్ (ఎన్ఐవోఎస్) ఆధ్వర్యంలో 15వ రౌండ్ ఎన్ఐవోఎస్ అక్షరాస్యత పరీక్ష ఈనెల 20న నిర్వహిస్తున్నట్లు వయోజన విద్య ఉపసంచాకులు ఎం.జయశంకర్ ఒక ప్రకటనలో తెలిపారు. బడి మధ్యలో మానేసిన వారు, గత ఎన్ఐవోఎస్ పరీక్షలో సీ గ్రేడ్ వచ్చిన వారికి జాతీయస్థాయిలో దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు 10 వేల టార్గెట్ కేటాయించగా, ప్రస్తుత అక్షరాస్యత కార్యక్రమంలో నమోదైన అభ్యాసకులందరితోపాటు గత ఐదు దశలలోని సీ గ్రేడ్ వారితో పరీక్ష రాయించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఈ పరీక్ష 1022 గ్రామపంచాయతీలలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ నెల 20న ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పరీక్ష నిర్వహిస్తారని తెలిపారు.

పాపన్న ఆశయ సాధనకు కృషి

కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కలర్ సత్తన్న


పాపన్న విగ్రహానికి పూలమాల వేస్తున్న నాయకులు

సైదాపూర్(హుజూరాబాద్): సామాన్య కల్లుగీత కార్మిక కుటుంబంలో జన్మించి బహుజనుల క్షేమం కోసం పోరాడిన సర్దార్ సర్వాయి పాపన్న ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని రాష్ట్ర సర్వాయి పాపన్న కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కలర్ సత్తన్న కోరారు. పాపన్న 367వ జయంతి వేడుకలు సంఘం డివిజన్ అధ్యక్షుడు పైడిపల్లి రవీందర్‌గౌడ్ అధ్వర్యంలో మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సదర్భంగా పాపన్న విగ్రహానికి మూలమాల వేసి నివాళులర్పించారు. కలర్ సత్తన్న మాట్లాడుతూ.. మొఘల్ సామ్రాజ్య వాదులను ఎదురించి బహుజనులను రక్షించేందుకే పాపన్న రాజయ్యాడని కొనియాడారు. పెత్తందార్లను, దోపిడీదారులను ఎదురించి బహుజనులకు అండగా నిలిచాడని, ఆయనను స్ఫూర్తిగా తీసుకుని బీసీ వర్గాలు ముందుకు పోవాలని సూచించారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు పెంటయ్య, సంపునూరి మల్లేశంగౌడ్, జిల్లా అధ్యక్షుడు కోడూరి పర్శరాంగౌడ్, పంజాల రాంశంకర్‌గౌడ్, జెడ్పీటీసీ బిల్లా వెంకటరెడ్డి, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సోమారపు రాజయ్య, మునిగంటి స్వామి, మాచర్ల రమేశ్‌గౌడ్, అమృత్‌సింగ్, లక్ష్మీనారాయణ, గోపగోని నవీన్, బొమ్మగాని రాజు, పోలు ప్రవీణ్, మండల జంపయ్య, పర్శరాములు, సర్దార్ పాల్గొన్నారు.

కొండగట్టులో కంపు.. కంపు


సెక్యూరిటీ గేట్ ఎదుట నీటిమడుగు



తాగునీటి ట్యాంక్ వద్ద మురికినీరు..


మురుగు నీటి పక్కనే భక్తుల నిద్ర


ఆలయ పరిసరాల్లో పేరుకుపోయిన చెత్తాచెదారం

కొండగట్టు(చొప్పదండి): జగిత్యాల జిల్లాలోని ప్రముఖ్య పుణ్యక్షేత్రం కొండగట్టులో పారిశుధ్యం లోపించి కపుకొడుతోంది. ఈగలు, దోమలు, పందులు స్వైరవిహారం చేస్తుండడంతో భక్తులు ఇబ్బంది పడుతున్నారు. అంజన్న దర్శనానికి వచ్చే దుర్వాసన భరించలేకపోతున్నారు. వారం రోజులుగా పరిస్థితి మరింత తీవ్రంగా మారిందని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఈగలు, దోమలు పెరిగాయని అంటున్నారు. అంజన్న సన్నిధిలో రాత్రి నిద్రపోవడం కూడా కష్టంగా ఉందని పేర్కొంటున్నారు. ఆలయ అధికారులు ఇప్పటికైనా స్పందించి భక్తుల ఇబ్బందులు తొలగించాలని, పారిశుధ్యం మెరుగు పర్చాలని కోరుతున్నారు.

భళారే చిత్రం



ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన ప్రముఖ ఫొటోగ్రాఫర్లు తీసిన కొన్ని అపురూప చిత్రాలు..

ఫొటోగ్రఫీని శ్వాసిస్తున్న సిరిసిల్ల శేఖర్..



సిరిసిల్లకు చెందిన ఫొటోగ్రాఫర్ మేర్గు చంద్ర శేఖర్ ఫొటో గ్రఫీనే జీవితంగా ముందుకు సాగుతున్నారు. సిరిసిల్లలో సిగ్మా ఫొటో స్టూడియో ఏర్పాటు చేశారు. 1995లో రాష్ట్ర ఫొటోగ్రఫీ అకాడమీ నిర్వహించిన పోటీల్లో తొలిసారిగా శేఖర్ అవార్డు పొందారు. 1996లో చండీగడ్‌లో నిర్వహించిన పోటీల్లో కాంస్య పతకం సాధించారు. 1997లో రాష్ట్ర స్థాయి అవార్డు ఇలా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అవార్డులు పొందుతూ 2000 సంవత్సరంలో కోల్‌కతాలో జరిగిన పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించారు. 2007లో దక్షిణాఫ్రికా పర్యాటక గిరిజనశాఖ, ఫెడరేషన్ ఆఫ్ ఇంటర్నేషనల్ డిలా ఆర్ట్ ఆఫ్ ఫొటోగ్రఫీలు సంయుక్తంగా నిర్వహించిన ప్రపంచస్థాయి ఛాయాచిత్ర పోటీల్లో శేఖర్ తీసిన 'హార్టీస్మైల్' బంగారు పతకం సాధించింది. ఈ పోటీలకు 90,256 ఫొటోలను ప్రపంచ వ్యాప్తంగా పంపించగా.. ఫైనల్‌కు 912 ఫొటోలు చేరాయి. ఇందులో సిరిసిల్లకు చెందిన మేర్గు చంద్రశేఖర్ తీసిన ఫొటోకు బంగారు పతకం లభించింది. 2008, 2010, 2011లోను శేఖర్ తీసిన ఫొటోలకు అంతర్జాతీయ స్థాయిలో అవార్డులు లభించాయి.

సెల్ఫీ.. జమానా

పెద్ద పెద్ద కెమెరాలు కనుమరుగవుతున్నాయి. అంతా ఇప్పుడు సెల్ఫీ మాయ. కళ్లు ముందు జరిగే సంఘటనను సెల్ఫీలో బంధిస్తూ.. సామాజిక మాధ్యమానికి అందిస్తున్నారు. పీఎం నరేంద్రమోదీ నుంచి మారుమూల పల్లెలోని సామాన్యుడి వరకు స్మార్ట్‌ఫోన్ చేతిలో ఉంటే చాలు ఫొటోగ్రాఫర్లుగా మారిపోతున్నారు. ఇప్పుడు ఫొటోగ్రఫీ సామాన్యుడి చేతిలో అస్త్రమైంది.

ప్రకృతి మిత్రుడు రవి



కోరుట్ల: ప్రకృతి రమణీయత.. గ్రామీణ జీవన విధానాన్ని కెమెరాలో బంధించి ఉత్తమ అవార్డులతో ఫొటోగ్రఫీలో రాణిస్తున్నాడు కోరుట్ల మండలం పైడిమడుగు గ్రామానికి చెందిన తోకల రవి. డిగ్రీ పూర్తిచేసిన తర్వాత 2003 నుంచి 2007 వరకు హైదరాబాద్ మాసబ్‌ట్యాంక్‌లోని జేఎన్‌టీయూలో ఫొటోగ్రఫీలో డిప్లొమా పూర్తి చేశాడు. చిన్ననాటి నుంచి గ్రామీణ వాతావరణంలో పుట్టి పెరిగిన రవి పల్లె జీవనాన్ని ఫొటోల ద్వారా చూపడంలో దిట్ట. చదువుకునే రోజుల్లోనే పలు ఫొటోగ్రఫీ పోటీల్లో పాల్గొన్నాడు. 2005లో ఇండియన్ ఇంటర్నేషనల్ ఫొటోగ్రఫీ కౌన్సిల్ నుంచి బెస్ట్ ఫొటోగ్రాఫర్ అవార్డు అందుకున్నాడు. 2007లో బెస్ట్ పోర్ట్‌పోలియో అవార్డు సాధించాడు. కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో 2011లో నిర్వహించిన ఫొటోగ్రఫీ పోటీల్లో బెస్ట్ ఫొటోగ్రాఫర్ అవార్డు గెలుచుకున్నాడు. ఇటీవల నిర్వహించిన హరిత హారం కార్యక్రమంపై అవగాహన కోసం ఫొటోలు తీసి పలువరి ప్రశంసలు పొందాడు.

'ముత్యాల' చిత్రాలు..



ఎల్లారెడ్డిపేట(సిరిసిల్ల): రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేటకు చెందిన ముత్యాల ప్రభాకర్ రెడ్డి, పాలోజి చక్రి, పాలోజి శ్రీనివాస్ 23 ఏళ్ల క్రితం ఫొటోగ్రఫీని వృత్తిగా ఎంచుకున్నారు. ప్రభాకర్‌రెడ్డి రాచర్ల గొల్లపల్లిలో స్టూడియో ఏర్పాటు చేశారు. ఒడిశా, విశాఖపట్నం అరకులోయలో పర్యటించి నిత్య జీవన దృశ్యాలను తన కెమెరాలో బంధించాడు. ఫలితంగా 1998లో రాష్ట్రస్థాయి ఫొటోగ్రఫీ పోటీల్లో తృతీయ బహుమతి గెలుచుకున్నాడు. ఎన్నో ప్రశంసలు, రివార్డులు అందుకున్నాడు. అలాగే పాలోజీ సోదరులు కూడా 23 ఏళ్లక్రితం స్థానికంగా ఫొటో స్టూడియోను ఏర్పాటుచేసి ఎన్నో అద్భుతమైన ఫొటోలు తీసి పలుసార్లు రాష్ట్ర, జిల్లా స్థాయి అవార్డులు అందుకున్నారు. నిత్యం తమ కళ్లముందు కదలాడే ఎన్నో బతుకు చిత్రాలను కెమెరాలో బంధించి అవార్డులు గెలుచుకున్నారు.

సాధించిన అవార్డులు..

- 1998లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఫొటోగ్రఫీ పోటీల్లో రాష్ట్రస్థాయి తృతీయ బహుమతి
- 2016లో జిల్లాస్థాయి ప్రోత్సాహక బహుమతి అందుకున్నారు.
- 2015లో సిరిసిల్ల డివిజన్‌స్థాయిలో ద్వితీయ బహుమతి గెలుచుకున్నారు.







ఫొటో ఎవరికైనా ఓ తియ్యని జ్ఞాపకం.. కళ్లు మూసి తెరిచే లోగా కనుమరుగయ్యే దృశ్యాన్ని శాశ్వతం చేస్తుంది. ప్రస్తుతాన్ని భవిష్యత్తుకు సజీవసాక్ష్యంగా కళ్ల ముందు నిలుపుతుంది. రంగురంగుల అందాలను, అందమైన ప్రకృతిని, సువిశాల ప్రపంచాన్ని తన కంటిచూపుతో నిక్షిప్తం చేస్తూ ఛాయాచిత్రం ఆవిష్కరిస్తుంది. ఫొటో చిత్రకళకు సృజనాత్మకత తోడైతే అబ్బురపరిచే చిత్రాలు శాశ్వతమవుతాయి. సృష్టి అందాలను సునిశితంగా గమనిస్తూ వెలుగునీడలను పదిలపరిచే కెమెరా లోకమిది.. నేడు ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా కాలాన్ని కట్టిపడేసి కళ్ల ముందు నిలిపే చిత్రాలపై స్పెషల్ స్టోరీ..

'అద్భుత' చిత్రాలు..!

కోల్‌సిటీ(రామగుండం): గోదావరిఖనికి చెందిన సిగిరి ప్రతాపరెడ్డి అద్భుతమైన చిత్రాలు తీస్తున్నాడు. 1984లో ఫొటోగ్రఫీని జీవన వృత్తిగా మలుచుకున్నాడు. ఇప్పటి వరకు పాపికొండలు, ఒడిశా, అరకు, ముంబాయ్, ఢిల్లీలో అద్భుతమైన ఫొటోలు చిత్రీకరించారు. ఇంటర్ వరకు చదివిన ప్రతాపరెడ్డి, ఒకేషనల్‌లో కడప జిల్లాలోని కాకతీయ ఫార్మసీ కాలేజీలో 'డి-ఫార్మసీ' పూర్తి చేశాడు. వెడ్డింగ్, ఆర్ట్, ఫ్యాషన్, విల్డ్ లైఫ్, న్యాచురల్, గిరిజనుల జీవనశైలిపై అనేక చిత్రాలను తన కెమెరాలో బంధించాడు. తన ప్రతిభను దాచుకోకుండా 30 మంది యువకులకు ఉచితంగా కెమెరా వినియోగంపై శిక్షణ ఇచ్చాడు.

'చైల్డ్ లేబర్' చిత్రానికి అవార్డు...

2015–16లో రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించింది. సిగిరి ప్రతాప్‌రెడ్డి 'చైల్డ్ లేబర్' అనే కాన్సెప్ట్‌కు కాళేశ్వరంలో భక్తులు విడిచిన చెప్పుల జతలకు కాపలాకాస్తున్న ఓ చిన్నారిని తన కెమెరాలో చిత్రీకించి ఫొటోగ్రఫీ పోటీలకు పంపించగా తృతీయ బహుమతి గెలుచుకుంది.

కాలాన్ని కట్టిపడేస్తుంది

ఒక చిత్రం.. వెయ్యి భావాలు స్ఫురింపజేస్తుంది


నేడు ప్రపంచ ఫొటోగ్రఫీ డే

వెలుగు నీడల జ్ఞాపకం.. ఫొటో

సిరిసిల్ల: మోనాలిసా చిత్రాన్ని గీసినపుడు అది తరతరాల తరువాత కూడా కోట్లాది మంది మనసుల్ని దోచుకుంటుందని లియోనార్డోవిన్సీ ఊహించి ఉండకపోవచ్చు. సిల్వర్ అయోడైడ్‌తో దృశ్యానికి శాశ్వత రూపమిచ్చిన తన కళ ప్రపంచ వ్యాప్తంగా సామాన్యులకు చేరువవుతుందని డాగోరే అంచనా వేయకపోవచ్చు. జనజీవనంతో పెనవేసుకున్న ఫొటోగ్రఫీ ప్రియుల మనసుల్ని దోకుంటున్నాయి. ఫొటోగ్రఫీకి సంబంధించి విప్లవాత్మక మార్పు 1839, ఆగస్టు 19న చోటు చేసుకుంది.

ఫ్రాన్స్‌కు చెందిన ఎల్‌జేఎం డాగోరే సిల్వర్ అయోడైడ్ విధానం ద్వారా దృశ్యాన్ని శాశ్వతం చేయవచ్చని నిరూపించాడు. ఛాయా చిత్రాలకు ఇదే తొలిఅడుగు. డాగోరే సృష్టించిన చిత్రమే నేటి ఫొటో. అప్పటి నుంచి ఆగస్టు 19ని ప్రపంచ ఫొటోగ్రఫీ డేగా జరుపుకుంటున్నారు. డాగోరే కంటే ముందు జోసెఫ్ నీస్‌ఫర్ దృశ్యాన్ని బంధించడం కోసం విశేష కృషి చేసినా దానిని శాశ్వతం చేయడానికి 8 గంటలు పట్టింది. డాగేరో మాత్రం అరగంటలో ఈ ప్రక్రియ పూర్తి చేసి ఫ్రాన్స్ సైన్స్ అకాడమీకి సమర్పించాడు. ఆ రోజే ఫొటోకు సంబంధించి రాజముద్ర పడింది. 1839లో ఫ్రాన్స్ నుంచి ఇంగ్లాండ్‌కు చేరిన ఫొటోగ్రఫీ అదే సంవత్సరం భారతదేశానికి పరిచయమైంది. 1889లో జార్జిఈస్ట్‌మన్ కొడాక్ బాక్స్ కెమెరాను కనిపెట్టాడు. మీరు క్లిక్ చేయండి మిగిలిన పని మేం చేస్తాం అంటూ ఫొటోగ్రఫీని జనంలోకి తెచ్చాడు.

కరీంనగర్ ఫొటోగ్రాఫర్ల ప్రతిభ..



కరీంనగర్‌లో మొదటి ఫొటోస్టూడియో 1940లో నెలకొల్పారు. ప్రతిష్టాత్మకమైన ఫెలోషిప్ ఆఫ్ రాయల్ ఫొటోగ్రఫీ సొసైటీ (ఇంగ్లాండ్) సాధించిన ఏకైక వ్యక్తి జిల్లాకు చెందిన ప్రఖ్యాత ఫొటోగ్రాఫర్ బండి రాజన్‌బాబు. కోరుట్లకు చెందిన రాజన్‌బాబు ఫొటోగ్రఫీలో అంతర్జాతీయ స్థాయికి ఎదిగారు. ఆయన 1987లో నగ్న చిత్రాలపై థీసిస్ సమర్పించి రాయల్ ఫొటోగ్రఫీ సొసైటీ ఫెలోషిప్ పొందారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో వర్క్‌షాప్‌లు నిర్వహించి రాజన్‌బాబు ఎందరికో ఈ కళపై ఆసక్తి పెంపొందించారు. జగిత్యాలకు చెందిన అల్లె శ్రీకాంత్, కోరుట్లకు చెందిన బండి వెంకటరమణ, కరీంనగర్‌కు చెందిన బాబురెడ్డి, వేణు, రాజు, సంపత్‌కుమార్, వాసు, గంగాధర్, సదానందం, ఆత్మారాం, జగిత్యాలకు చెందిన రామ్మోహన్, సతీశ్, సిరిసిల్లలో ఎంసీ.శేఖర్, బోడ రవీందర్, కోడం దేవేందర్, కోరుట్లకు చెందిన నాగరాజు, రాజేశం, శేఖర్, మహేందర్, మారుతి, మెట్‌పల్లి రాము, మల్యాల శ్రీను, ఎల్లారెడ్డిపేటకు చెందిన ప్రభాకర్‌రెడ్డి ఫొటోగ్రఫీకి సృజనాత్మకతను జోడించి రాష్ట్రస్థాయి అవార్డులు పొందారు. రాజన్‌బాబు 2011, ఆగస్టు 24న మృతిచెందారు.



కాసులిస్తే ఖతమే..?

- సుపారి గ్యాంగ్‌లకు కేరాఫ్‌గా సిరిసిల్ల
- నజీర్ హత్యతో బలపడుతున్న వైనం
- వరుస ఘటనలతో ప్రజల్లో ఆందోళన
- గతంలోనూ ఇలాంటి ఘటనలు



తంగళ్లపల్లి మండలంలో హత్యకు గురైన నజీర్(ఫైల్)

సిరిసిల్లక్రైం: కాసులిస్తే చాలు.. ఖతం చేయడానికి తెగబడుతున్నారు. బంధాలు.. అనుబంధాలు మరిచి ప్రవర్తిస్తున్నారు. ఆర్థిక లావాదేవీలు.. కుటుంబ కలహాలు.. ఆస్తుల తగాదాలు.. ఇలా కారణం ఏదైనా పైసలిస్తే ప్రాణాలు తీయడానికి సిద్ధమవుతున్నారు. జిల్లాలో కొంతమంది సెటిల్‌మెంట్లు చేయడమే పరమావధిగా మార్చుకుని ముందుకు సాగుతున్నారు. ఉన్నన్నాళ్లు.. లగ్జరీ జీవితం గడపాలన్న పంథాలో పయనిస్తున్నారు. రియల్ దందాలో ఇన్నాళ్లు ఇలాంటి ఘటనలు జరగడం పరిపాటే అయినా.. ప్రస్తుతం ఇతర విషయాల్లో కూడా కిరాయి హత్య విధానం వేళ్లూనుకుంది. ఇటీవలే జిల్లాలో ఈ సుపారి(కిరాయి హత్యలు) మర్డర్స్ తెరపైకి రావడం ప్రస్తుతం జిల్లాలో కలకలం రేపుతోంది.

కి'రాయి' హత్య

పైసలు తీసుకుని ప్రాణాలు తీసే సంస్కృతి సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గాల్లో ఏళ్ల కాలం నుంచి ఉన్నట్లు పలువురు పేర్కొంటున్నారు. తాజాగా తంగళ్లపల్లి మండలం గోపాల్‌రావుపల్లె గ్రామ శివారులో ఆటో డ్రైవర్ నజీర్‌ను ఓ రెండు కుంటుంబాల మధ్య ఉన్న కలహాల్లో ఒక వర్గంవాళ్లు సుపారి ఇచ్చి హత మార్చినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీనికి సంబంధించి పలువురిని పోలీసులు అదుపులోకి తీసుకుని అసలు విషయాన్ని రాబట్టే పనిలో ఉన్నట్లు తెలుస్తోంది. హత్య చేసినవారు పైసలు తీసుకొని రాయితో తలపై మోది హత్య చేసినట్లు ప్రచారం జరుగుతోంది. గతంలో కూడా సిరిసిల్లలోని గీతానగర్‌కు చెందిన వ్యక్తిని తంగళ్లపల్లి మండలంలో హత్య చేయడానికి వ్యూహరచన చేసిన దానిలో సిరిసిల్లలోని ఓ ప్రముఖ లాయర్ ఉన్నట్లు ప్రచారం ఉంది. రుద్రంగి మండలంలో ప్రమాదవశాత్తు జరిగిన మృతిని హత్యగా చిత్రీకరించడానికి ఓ ఎస్ఐతో కలిసి సదరు లాయర్ వ్యూహరచన చేసినట్లు తెలిసింది. ఈ క్రమంలో ఓ యువకున్ని మూడు రోజులపాటు పోలీసులు అదుపులోకి తీసుకుని చితకబాది వదిలేసినట్లు విశ్వసనీయ సమాచారం. రాజన్న సిరిసిల్ల జిల్లా ఏర్పడిన రెండు నెలల కాలంలో సిరిసిల్ల పాత బస్టాండ్ ఏరియాలో ఓ షెట్టర్ ఖాళీ చేయించడానికి కొందరు వ్యక్తులు డబ్బులు తీసుకుని సదరు కిరాయిదారున్ని బెదిరించారు. దీంతో సిరిసిల్ల ఠాణాలో పోలీసులు కేసు నమోదు చేశారు. పెద్ద బజారులో ఇలాంటి సంఘటనే జరిగిన క్రమంలో ప్రాణభయంతో విషయాన్ని ఫిర్యాదు చేయలేదన్న చర్చ సాగుతోంది. రెండేళ్ల క్రితం కోనారావుపేట మండలానికి చెందిన ఓ యువకుడు అదే మండలంలోని ఓ గ్రామానికి చెందిన అమ్మాయిని ప్రేమించిన విషయంలో అమ్మాయి తరపువాళ్లు కక్షగట్టి అబ్బాయిని కిరాయి హత్య చేయించినట్లు ఆరోపణలున్నాయి. రగుడు గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్‌ను డబ్బుల విషయంలో కొందరు కావాలని ఎల్లారెడ్డిపేట మండలం ఓ గ్రామ శివారులో హత్య చేసినట్లు సమాచారం.

మొండి బకాయిలు వసూలు చేయడం..

అప్పులు వసూలు చేయడానికి సిరిసిల్లలో ఓ 4గ్యాంగ్‌లు 40మంది వ్యక్తులతో నిత్యం పట్టణంతోపాటు పరిసర గ్రామాల్లో పర్యటించి పనులు దొరకబట్టుకుంటున్నట్లు సమాచారం. ఒక వ్యక్తి వద్ద రూ.లక్ష వసూలు చేసి ఇస్తే ప్రతిఫలంగా 20వేలు ఇవ్వాలన్న నిబంధనలతో మొండి బకాయిల వసూళ్లకు వెళ్తున్నట్లు బహిరంగ చర్చ జరుగుతోంది.

రియల్ దందా..

జిల్లాల పునర్ విభజన తర్వాత సిరిసిల్లతోపాటు రాజన్నసిరిసిల్ల జిల్లాలో భూముల క్రయవిక్రయాలు అధికమవడంతో దళారుల దందా అధికమైంది. వ్యవసాయ భూములను రియల్ వ్యాపారానికి మార్చే క్రమంలో కొందరు మధ్యవర్తులు డబ్బులు తీసుకుని భూమి క్రయవిక్రయాలకు అనుమతులిప్పించే పని చేసినట్లు తెలుస్తోంది.

అన్ని కోణాల్లో దర్యాప్తు

నజీర్ హత్య కేసులో నిందితులను పట్టుకునే చర్యలు జరుగుతున్నాయి. నిందితులను విచారించాకే హత్య విధానాలు తెలుస్తాయి. హత్యకు పాల్పడిన వారిని త్వరలోనే పట్టుకుంటాం. డబ్బులు తీసుకుని కొందరు వ్యక్తులను హత్యకు పురమాయించినట్లు ఆరోపణలు వస్తున్నాయి. గతంలో, ఇప్పుడు జరిగిన హత్య కేసులను అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నాం.

– అవధాని చంద్రశేఖర్(ఇన్‌చార్జి డీఎస్పీ, సిరిసిల్ల)

రాజన్న సన్నిధిలో భక్తజనం





సొమ్మసిల్లి పడిపోయిన భక్తురాలిని ఆస్పత్రికి తరలిస్తున్న భక్తులు, కోడె మొక్కు చెల్లిస్తున్న ముస్లింలు

వేములవాడ: శ్రావణ మాసం చివరి శుక్రవారం సందర్భంగా వేములవాడ రాజన్న సన్నిధికి భక్తులు పోటెత్తారు. వర్షాన్ని సైతం లెక్క చేయకుండా వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు క్యూలైన్లలో బారులు తీరారు. ఆరుద్ర నక్షత్రం సందర్భంగా ప్రత్యేక పూజలు, బిల్వార్చన కార్యక్రమం నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. మత సామరస్యానికి ప్రతీకగా నిలిచిన రాజన్నకు ముస్లిం కుటుంబం కోడె మొక్కు చెల్లించింది. రద్దీని గమనించిన అధికారులు.. లఘు దర్శనాలనే అనుమతించారు. శని, ఆదివారాల్లో సైతం గర్భగుడి దర్శనాలు రద్దు చేసే అవకాశాలున్నట్లు తెలిపారు. ఏర్పాట్లను ఈవో రాజేశ్వర్, ఏఈవోలు దేవేందర్, ఉమారాణి, హరికిషన్ పరిశీలించారు.

సొమ్మసిల్లిన భక్తురాలు

జనగామ జిల్లాకు చెందిన ఓ భక్తురాలు క్యూలైన్‌లో చాలాసేపు నిరీక్షించి ఒక్కసారిగా సొమ్మసిల్లి పడిపోయింది. గమనించిన భద్రతాసిబ్బంది గణేశ్.. అత్యవసర ద్వారం నుంచి బయటకు తీసుకొచ్చి ఆస్పత్రికి తరలించారు.



బారులుతీరిన భక్తులు ►

ఐస్ స్కేటింగ్‌లో కాంస్యం



హర్షిత్

కరీంనగర్‌స్పోర్ట్స్: న్యూఢిల్లీలో ఈనెల 12 నుంచి 15 వరకు జరిగిన జాతీయ ఐస్ స్కేటింగ్ పోటీల్లో పాల్గొన్న స్థానిక పారమిత పాఠశాల విద్యార్థి వై.హర్షిత్‌కుమార్ ప్రతిభ కనబరిచి కాంస్య పతకం సాధించాడు. విద్యార్థిని పాఠశాల చైర్మన్ ప్రసాద్‌రావు, సీజీఎం వినోద్‌రావు, అనూకర్ రావు, రశ్మిత, హన్మంతరావు అభినందించారు.

బీడీ పరిశ్రమను మినహాయించాలి

- ఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణ



మాట్లాడుతున్న కృష్ణ

జగిత్యాల: బీడీ పరిశ్రమను జీఎస్టీ నుంచి ఉపసంహరించాలని, బీడీ కార్మికులందరికీ రూ.5వేల జీవనభృతి కల్పించాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు వనమాల కృష్ణ అన్నారు. రాయల్ ఫంక్షన్ హాల్‌లో బీడీ కార్మిక సంఘాల ఐక్య కార్యచరణ కమిటీ సమావేశం జరిగింది. తెలంగాణలో వ్యవసాయం తర్వాత అతిపెద్దది బీడీ పరిశ్రమ అని, రాష్ట్రంలో 7లక్షల మంది బీడీ కార్మికులున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ పన్ను బీడీలపై 28 శాతం, పొగాకుపై 5 శాతం, తునికాకుపై 18 శాతం విధించిందని అన్నారు. నాయకులు సామల మల్లేశం, సుదీర్‌కుమార్, సామల అనసూయ, అల్లె నర్సయ్య, లక్కం అమృత, ఖాజా మొహినోద్దీన్, బాల గంగాధర్, చింత భూమేశ్వర్, సుదీర్‌కుమార్, ముఖ్రం పాల్గొన్నారు.

నృసింహుని క్షేత్ర మహత్యంపై సినిమా

- ఢమరుకం సినీ డైరెక్టర్ శ్రీనివాసరెడ్డి




మాట్లాడుతున్న శ్రీనివాసరెడ్డి

ధర్మపురి: ధర్మపురిలో కొలువైన శ్రీలక్ష్మీనృసింహుని క్షేత్ర మహత్యంపై సినిమా చేస్తానని, అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఢమరుకం సినీ డైరెక్టర్ శ్రీనివాసరెడ్డి అన్నారు. ధర్మపురి క్షేత్రాన్ని నిర్మాత రోహన రవీంద్ర, వర్ధమాన నటుడు కిశోర్‌రాజుతో కలిసి శుక్రవారం సందర్శించారు. దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ధర్మపురి వాస్తు నిపుణుడు గొల్లపల్లి సంతోష్‌శర్మ ఇచ్చిన సూచనల మేరకు ఈ ధర్మపురిని సందర్శించామన్నారు. నృసింహుని ముందు ఉన్న యమధర్మరాజు దేవాలయం దేశంలో ఎక్కడా లేదని, ఇక్కడి గోదావరి దక్షిణ ముఖంగా ప్రవహిస్తోందని శాస్త్రాలు, పండితుల ద్వారా తెలుసుకున్నామని తెలిపారు.

12 సినిమాలకు దర్శకత్వం

1984లో సినిమా రంగంలోకి అడుగు పెట్టానని, ఇప్పటివరకు 12 సినిమాలకు దర్శకత్వం వహించినట్లు తెలిపారు. ఆషాఢం పెళ్లికొడుకు మొదటి సినిమా అని గుర్తు చేశారు. తర్వాత నాగార్జున, అనుష్క నటించిన ఢమరుకం, అదిరిందయ్యా చంద్రం, యమగోల మళ్లీ మొదలైంది, బొమ్మన బ్రదర్స్ చందన సిస్టర్స్, కుబేరులు తదితర చిత్రాలకు దర్శకత్వం వహించినట్లు పేర్కొన్నారు. దేవస్థానం చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, ధర్మకర్తలు అక్కెనపెల్లి సునిల్‌కుమార్, తిరుపతి పాల్గొన్నారు.


ఈ రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి





ఇక్కడ వస్తున్న వ్యక్తి పౌండ్ నుండి బయటకు వచ్చే దారి చూపండి.

కింద ఇచ్చిన బొమ్మను రెండవ భాగం పూరించండి.



నాన్నా చెప్పవా?

శనిగ్రహపు వలయాలు ఎంత మందంగా ఉంటాయి?



మన సౌరమండలంలో భూమి తరువాత చాలా అందంగా కనిపించే గ్రహం శనిగ్రహమని కొందరు అంటుంటారు. ఈ గ్రహపు అందమంతా దీని వలయాల్లోనే ఉంది అనడంలో సందేహం లేదు. సౌరమండలంలో రెండవ అతి పెద్ద గ్రహమైన శని సూర్యుడి నుంచి సుమారు 887 కోట్ల మైళ్ల దూరంలో ఉంది. ఇది సూర్యుడి చుట్టూ ఒక పరిభ్రమణం పూర్తిచేయడానికి 291/2 సంవత్సరాల సమయం తీసుకుంటుంది. ఈ గ్రహపు వ్యాసం74,000 మైళ్లు. అది మన భూమి వ్యాసంకన్నా 9 రెట్లు ఎక్కువ. 95 భూగోళాల ద్రవ్యరాశితో ఉండే ఈ మహా గ్రహానికి సైజుకి తగినట్లుగానే 60కి పైగా ఉపగ్రహాలు కూడా ఉన్నాయి. శని గ్రహం చుట్టూ ఈ ఉపగ్రహాలేగాక ... ఓ చిన్న గులకరాయి సైజు మొదలుకొని ఓ పెద్ద ఇల్లంత సైజు దాకా ఉండే లక్షలాది శకలాలు కూడా పరిభ్రమిస్తూ ఉన్నాయి. గిరగిరా తిరుగుతూ ఉండే ఈ శకలాలన్నీ కలసి మనకు అందమైన వలయాల్లాగా కనిపిస్తుంటాయి. శని గ్రహం చుట్టూ కనిపించే ఈ వలయాల్లోని ఖగోళ శకలాలు అడ్డంగా 1,70,500 మైళ్లదాకా వ్యాపించి ఉంటే, నిలువుగా కేవలం 10 మైళ్ల మందంతో మాత్రమే ఉన్నాయి. గతంలో ఎన్నడో శని గ్రహానికి చెందిన ఉపగ్రహాల్లో రెండు గాని, లేదాఅంతకన్నా ఎక్కువగాని పరస్పరం ఢీ కొట్టుకోవడం వల్ల ఈ శకలాలు రూపొంది ఉండవచ్చని శాస్త్రజ్ఞులు భావిస్తున్నారు.

మీకు తెలుసా?



ఢాకా నగరంలో చదరపు కిలోమీటర్‌కు 44,500 జనసాంద్రత ఉంటుంది. ఈ భూమిపై అత్యంత రద్దీగా ఉండే నగరం ఢాకా



ఈజిప్టుకన్నా సూడాన్‌లో ఎక్కువ పిరమిడ్‌లు ఉన్నాయి



ఆస్తిని కాపాడుకోవడంకోసం ఎవరినైనా చంపడానికి టెక్సాస్‌లో చట్టం అనుమతిస్తుంది

గుర్తించండి

కింద ఇచ్చిన బొమ్మల పేర్లు పక్కన ఇచ్చిన గళ్లలో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి.


root	k	r	l	i	z	a	r	d	z
hike	r	n	e	k	c	i	h	c	g
nail	e	d	q	a	h	i	z	z	n
lizard	k	a	x	e	s	z	k	d	o
donkey	c	x	m	e	c	t	n	o	y
crayon	a	s	s	k	a	o	a	n	a
chicken	r	r	u	i	n	o	i	k	r
cracker	c	e	w	h	w	r	l	e	c
	k	f	o	r	x	q	u	y	d

దారి చూపండి

క్యారట్ లోపలి నుంచి గేటు బయటికి రావడానికి అక్కడ ఉన్న మూడు దారుల్లో నుండి ఏ దారిలో రావాలో దారి చూపండి.



అంకెలు కలపండి.. రంగులు వేయండి



వెండితెర



జబ్‌హరీ..మెట్‌సెజల్: దుర్గరాజా కళామందిర్ (జగిత్యాల) 11.30, 2.30, 6.30,9.30
లై : శ్రీనివాస (జగిత్యాల– 221333) 11.30, 2.30,6.00,9.00
ఫిదా: బాలాజీ (జగిత్యాల– 2212 65) 11.00, 2.00, 6.00, 9.00
దర్శకుడు: నటరాజ్(జగిత్యాల– 221263) 11.00, 2.00, 6.00, 9.00
నేనే రాజు నేనే మంత్రి: శ్రీరామ (జగిత్యాల) 11.00, 2.00, 6.00, 9.00



కొత్త పుంతలు

రాయికల్: మండలంలోని అల్లీపూర్ గ్రామంలో ప్రధానమంత్రి డిజిటల్ సాక్షరభారత్ అభియాన్ కేంద్రాన్ని శుక్రవారం ఎంఈవో శ్యామ్‌సుందరాచారి ప్రారంభించారు. ప్రధానమంత్రి మోదీ ప్రజల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన ఈ పథ కాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సర్పంచ్ శోభారాణి, ఎంపీటీసీ గంగారెడ్డి నిర్వాహకులు రవీందర్‌రావు, దక్కన్ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ నరేశ్‌కుమార్, కో–ఆర్డినేటర్ సతీశ్‌కుమార్ పాల్గొన్నారు.

ఘనంగా సర్వాయి పాపన్న జయంతి

జగిత్యాలటౌన్: బహుజన నాయకుడు సర్వాయి పాపన్న అని గౌడ యువజన సంఘ అధ్యక్షుడు తాళ్ళపెల్లి బాలాజీ గౌడ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన అస్పత్రిలో సర్వాయి పాపన్నగౌడ్ 367 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం రోగులకు అన్నదాన కార్యక్రమం చేశారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బైరి రాజేశ్‌గౌడ్, భూమయ్యగౌడ్, కొత్తకొండ వేణు, దుర్గపు శ్రీనివాస్, కొత్తకొండ రాజేష్, బైరి శ్రీకాంత్, బోనగాని నరేష్, గొల్లపల్లి జీవన్, రంగు ప్రభాకర్, పొన్నం రాము పాల్గొన్నారు.

సారంగాపూర్: స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో సర్వాయి పాపన్న 367 జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాపన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షుడు మోత్కూరి ప్రసాద్, సర్పంచ్ తోడేటి శేఖర్‌గౌడ్, రిటైర్డ్ హెచ్‌ఎం తోడేటి గోపాల్‌కిషన్, మడ్డి సత్తయ్య, గంగధరి శ్రీనివాస్, ఎలుక లచ్చన్న, కరబూజ మల్లేశంగౌడ్, గంగధరి నారాయణ, తిరుమల శ్రీనివాస్, తిరుమల రవీందర్ పాల్గొన్నారు.



సారంగాపూర్‌లో పాపన్నకు నివాళులర్పిస్తున్న నాయకులు



మేడిపెల్లి: నివాళులు అర్పిస్తున్న గౌడసంఘం నాయకులు

మేడిపెల్లి: స్థానిక ఎల్లమ్మ ఆలయంలో శుక్రవారం సర్దార్ సర్వాయి పాపన్న 368వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ బొంగోని రాజాగౌడ్, ఎంపీటీసీ బాలసాని రవిగౌడ్, గౌడ సంఘం అధ్యక్షులు బొంగోని మల్లేశ్‌గౌడ్, గౌడసంఘం నాయకులు ముంజ శ్రీనివాస్‌గౌడ్, సుధవేని గంగాధర్‌గౌడ్, భూమాగౌడ్, ఉత్కం నర్సాగౌడ్, శంకర్ పాల్గొన్నారు.

లోకమాత పోచమ్మతల్లి ఆలయంలో పూజలు

జగిత్యాల: పట్టణంలోని పురాణిపేటలో గల లోకమాత పోచమ్మతల్లి వార్షికోత్సవ వేడుకలు ప్రారంభమయ్యాయి. శుక్రవారం జగిత్యాల అర్బన్ తహసీల్దార్ రాజమనోహర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాట్లా డుతూ పోచమ్మతల్లి ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని కోరారు. కార్యక్రమంలో టీ రెవెన్యూ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్, ఆర్ఐ రాజేందర్‌రావు, ఆలయ కమిటీ అధ్యక్షుడు గాజుల రాజేందర్ పాల్గొన్నారు.



పూజల్లో పాల్గొన్న తహసీల్దార్

ఆలూరులో వరి పంట పరిశీలన

రాయికల్: మండలంలోని ఆలూరు గ్రామంలో వరి పంటను శుక్రవారం ఏఈవో నరేందర్ పరిశీలించారు. ఈ సందర్భంగా సీజన్‌లో వరి పంటకు వచ్చే వ్యాధులు, నివారణ చర్యలపై రైతులకు అవగాహన కల్పించారు. పంట దిగుబడికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ మెక్కొండ రాంరెడ్డి పాల్గొన్నారు.



పంటలను పరిశీలిస్తున్న ఏఈవో

రేచపల్లి పాఠశాలల్లో టీకాలు

సారంగాపూర్: మండలంలోని రేచపల్లి సబ్ సెంటర్ పరిధిలోని పాఠశాలల్లో శుక్రవారం సారంగాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో విద్యార్థులకు మిజిల్స్, రుబెల్లా టీకాలను ఇచ్చారు. గ్రామంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలతో పాటు, భీంరెడ్డిగూడెం, మ్యాడారం తండా, కొత్తపల్లి తండాల్లోని పాఠశాలలో విద్యార్థులకు టీకాలను వేశారు. ఇన్‌చార్జి వైద్యాధికారులు రాహుల్, రాజశేఖర్, సిహెచ్‌వో అహ్మతుల్లా పాల్గొన్నారు.

'ఆరోపణలు అవాస్తవం'

జగిత్యాలరూరల్: జగిత్యాల తహశీల్దార్ కార్యాలయంలో 2012లో పనిచేస్తున్నప్పుడు తనపై వచ్చిన వార్తలు అవాస్తవమని ల్యాండ్ సర్వేయర్ దశరథం ఒక ప్రకటనలో తెలిపారు. తాను ఎలాంటి తప్పు చేయలేదని పేర్కొన్నారు.

Zone Guide

సమావేశాలు

మేడిపెల్లి: మండలంలోని పోరుమల్లలో గంగోత్రి, తొంబర్రావుపేటలో ప్రగతి, కల్వకోటలో ఆదర్శ గ్రామైఖ్య సంఘాల సమావేశం శనివారం ఉంటుందని ఆయా గ్రామాల వీవోఏలు తెలిపారు.

ఓపెన్ ఇంటర్, టెన్త్‌లో ప్రవేశాలు

రాయికల్: స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో నేటి నుంచి సెప్టెంబర్ 9 వరకు ఓపెన్ టెన్త్‌లో ప్రవేశాలు నిర్వహించనున్నట్లు కో–ఆర్డినేటర్ కదార్ల లక్ష్మీనర్సయ్య తెలిపారు. వివరాలకు పాఠశాలలో సంప్రదించాలని కోరారు.

మోడల్ స్కూల్‌లో అడ్మిషన్లు ప్రారంభం

రాయికల్: మండలంలోని ఇటిక్యాల గ్రామంలోని మోడల్ స్కూల్‌లో అడ్మిషన్లు ప్రారంభమయినట్లు ప్రిన్సిపాల్ శ్రీనివాస్ తెలిపారు. 6వ తరగతి నుంచి ఇంటర్ వరకు సీట్లు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో ఈ నెల 23 లోపు స్కూల్‌లో దరఖాస్తు చేసుకోవాలని, వివరాలకు 9949514934 సంప్రదించాలని కోరారు.

వైద్యసేవలు

మేడిపెల్లి: మండలంలోని అన్ని గ్రామాలలో శనివారం చిన్న పిల్లలకు, గర్భిని స్త్రీలకు వ్యాధి నిరోధక టీకాలు వేయనున్నట్లు మండల వైద్యాధికారి శ్రీకాంత్ తెలిపారు.

ఇంటర్వ్యూ

యాస్మిన్
అంశం : వ్యవసాయం
ఏఈవో, బీర్‌పూర్



బీర్‌పూర్:

ప్రశ్న: మండలంలో ఏయే పంటలను ఎన్ని ఎకరాల్లో సాగు చేస్తున్నారు?

జవాబు:: ఇప్పటి వరకు 3,470 ఎకరాల్లో రైతులు వరి పంట వేశారు. మొక్కజొన్న 558 ఎకరాలు, పత్తి 1178, కంది 217, పసుపు 289 ఎకరాలో సాగు చేస్తున్నారు.

ప్రశ్న: ఈ సీజన్‌లో వరి పంటకు ఏయే రకాల రోగాలు వస్తాయి?
జవాబు: వరిలో ప్రస్తుతం కాండం తొలుచు పురుగు రోగం వచ్చింది. నివారణకు ఎకరానికి 6కిలోల 4జీ గూళికలు వేయాలి.

ప్రశ్న: పత్తిలో ఏయే రోగాలు వస్తున్నాయి?
జవాబు: పత్తిలో రసం పీల్చే పరుగు రోగం తయారైంది. దీని నివారణకు ఎకరాకు అర లీటరు మోనోక్రోటోఫాస్ ద్రవానికి, 300 గ్రాముల ఎసిఫేట్ ఫౌడర్‌ను కలిపి పిచికారి చేయాలి.

ప్రశ్న: సబ్సిడీపై ఏమైనా పరికరాలు అందుబాటులో ఉన్నాయా?
జవాబు: 50శాతం సబ్సిడీపై చార్జింగ్ స్ప్రేయర్లు ఉన్నాయి. తమ పాస్‌బుక్, ఆధార్ జిరాక్స్‌తో పాటు, రూ2800 చెల్లించి స్ప్రేయర్లను పొందవచ్చు. మొక్కజొన్న పంటలో ఎండుతెగులు, పసుపులో దుంపకుళ్లు నివారణకు వాడే ట్రైకోడెర్మా పౌడర్ ప్యాకెట్లు అందుబాటులో ఉన్నాయి.

సీబీఎఫ్‌సీ నూతన చైర్మన్‌గా నియమితులైందెవరు?



ఎన్. విజయేందర్‌రెడ్డి
సబ్జెక్టు నిపుణులు,
హైదరాబాద్.

మాదిరి ప్రశ్నలు

1. ఐక్యరాజ్య సమితి సాధారణ సభ నూతన అధ్యక్షుడిగా ఎవరు ఎన్నికయ్యారు? (ఆయన 2017 సెప్టెంబర్‌లో బాధ్యతలు చేపట్టనున్నారు)
1) మిరోస్లావ్ లాజ్ కాక్ (స్లొవేకియా)
2) జాన్ కానన్ (చెక్ రిపబ్లిక్)
3) హారీ హోల్కేరీ (ఫిన్లాండ్)
4) రజాలీ ఇస్మాయిల్ (మలేసియా)

2. 2017 ఆగస్టు 11న సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (సీబీఎఫ్‌సీ) నూతన చైర్మన్‌గా ఎవరు నియమితులయ్యారు?
1) నరేంద్ర కోహ్లీ 2) ప్రసూన్ జోషి
3) శ్యాం బెనగల్ 4) వివేక్ అగ్నిహోత్రి

3. 2017 జూన్‌లో ప్రసార భారతి చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సీఈవో)గా ఎవరు నియమితులయ్యారు?
1) రాజీవ్ సింగ్ 2) సునీల్ అలఘ్
3) శశిశేఖర్ వెంపటి
4) అశోక్ కుమార్ టాండన్

4. 2017 జూన్ 2న నిర్వహించిన సెయింట్ పీటర్స్‌బర్గ్ ఇంటర్నేషనల్ ఎకనమిక్ ఫోరమ్‌కు అతిథి దేశంగా కింది వాటిలో దేన్ని ఆహ్వానించారు?
1) అమెరికా 2) జపాన్
3) భారత్ 4) సింగపూర్

5. 2017 జూలై 1న టెడ్రోస్ అధనోమ్ గెబ్రేసస్ ప్రపంచ ఆరోగ్య సంస్థ డైరెక్టర్ జనరల్‌గా బాధ్యతలు చేపట్టారు. ఆయన ఏ దేశానికి చెందినవారు?
1) నైజీరియా 2) ఇథియోపియా
3) ఈజిప్ట్ 4) అల్జీరియా

6. 2017 మేలో ఫోర్బ్స్ మేగజైన్ విడుదల చేసిన టాప్ టెన్ గ్లోబల్ కన్స్యూమర్ ఫైనాన్షియల్ సర్వీసెస్ కంపెనీల జాబితాలో స్థానం దక్కించుకున్న ఏకైక భారతీయ కంపెనీ ఏది?
1) రిలయన్స్ కేపిటల్
2) ఇండియా బుల్స్ 3) హెచ్‌డీఎఫ్‌సీ
4) బజాజ్ కేపిటల్

7. ఫోర్బ్స్ టాప్‌టెన్ గ్లోబల్ కన్స్యూమర్ ఫైనాన్షియల్ సర్వీసెస్ కంపెనీల జాబితాలో అగ్రస్థానం దక్కించుకున్న కంపెనీ?
1) అమెరికన్ ఎక్స్‌ప్రెస్
2) వీసా 3) మాస్టర్ కార్డ్
4) కేపిటల్ వన్ ఫైనాన్షియల్

8. భారత్‌లో అత్యంత పొడవైన ధోలా–సాదియా వంతెనను (9.15 కి.మీ.) ఏ నదిపై నిర్మించారు?
1) గంగ 2) గోదావరి
3) నర్మద 4) బ్రహ్మపుత్ర

9. ఏటా ఏప్రిల్ 24వ తేదీని ఏ దినంగా నిర్వహిస్తారు?
1) జాతీయ బాలికా శిశు దినోత్సవం
2) సివిల్ సర్వీసెస్ దినోత్సవం
3) జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం
4) జాతీయ సాంకేతిక దినోత్సవం

10. 2017 మేలో 'డేన్ డేవిడ్ పురస్కారం' ఏ భారతీయ శాస్త్రవేత్తకు లభించింది?
1) శ్రీనివాస్ కులకర్ణి
2) సందీప్ చక్రబర్తి
3) సోమ్‌నాథ్ భరద్వాజ్
4) తను పద్మనాభన్

11. 2017 మేలో ఇరాన్ అధ్యక్షుడిగా రెండోసారి ఎవరు ఎన్నికయ్యారు?
1) ఇబ్రహీం రైసీ 2) అహ్మదీ నెజాద్
3) హసన్ రౌహానీ 4) అబ్దుల్ హమీద్

12. ఐక్యరాజ్యసమితి 2011-2020 దశాబ్దాన్ని ఏ విధంగా గుర్తించింది?
1) అక్షరాస్యత దశాబ్ది
2) జీవ వైవిధ్య దశాబ్ది
3) పేదరిక నిర్మూలన దశాబ్ది
4) నిరాయుధీకరణ దశాబ్ది

13. కేవలం ఐదు రోజుల వ్యవధిలో ప్రపంచంలోనే ఎత్తైన ఎవరెస్ట్ శిఖరాన్ని రెండుసార్లు అధిరోహించిన తొలి మహిళగా చరిత్ర సృష్టించిన పర్వతారోహకురాలు ఎవరు?
1) అరుణిమా సిన్హా 2) బచేంద్రి పాల్
3) సంతోష్ యాదవ్ 4) అన్షు జంసేన్‌పా

14. 2017 మేలో కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) వెల్లడించిన గణాంకాల ప్రకారం ఆదాయ వృద్ధిరేటులో అగ్రస్థానంలో నిలిచిన రాష్ట్రం?
1) గుజరాత్ 2) పశ్చిమబెంగాల్
3) ఆంధ్రప్రదేశ్ 4) తెలంగాణ

15. 44వ జీ 7 సదస్సును 2018లో ఏ దేశంలో నిర్వహిస్తారు?
1) ఫ్రాన్స్ 2) జర్మనీ
3) కెనడా 4) జపాన్





16. సూపర్ కాప్‌గా పేరొందిన కేపీఎస్ గిల్ ఇటీవల మరణించారు. ఆయన ఏ రాష్ట్ర మాజీ డీజీపీ?
1) రాజస్థాన్ 2) జమ్ము–కశ్మీర్
3) హరియాణా 4) పంజాబ్

17. అమెరికాలో అప్పీళ్ల కోర్టు న్యాయమూర్తిగా ఇటీవల నియమితుడైన భారతీయ అమెరికన్ ఎవరు?
1) రో ఖన్నా 2) రాజా కృష్ణమూర్తి
3) అమూల్ థాపర్
4) వివేక్ మూర్తి

18. హిందూ మహాసముద్రంలో చాగోస్ దీవులపై ఏ రెండు దేశాల మధ్య దీర్ఘకాలికంగా ఆధిపత్య పోరు కొనసాగుతోంది?
1) చైనా, జపాన్
2) మాల్దీవులు, ఫ్రాన్స్
3) శ్రీలంక, ఫ్రాన్స్ 4) మారిషస్, యూకే

19. 2017 మార్చి 31తో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో భారత్‌లో అత్యంత లాభదాయక ప్రభుత్వ రంగ సంస్థ ఏది?
1) ఐఓసీ 2) ఓఎన్‌జీసీ
3) హెచ్‌పీసీఎల్ 4) బీపీసీఎల్

20. 2016-17లో ప్రైవేట్ రంగ కంపెనీల్లో అత్యధిక లాభదాయక కంపెనీ ఏది?
1) టీసీఎస్ 2) రిలయన్స్ ఇండస్ట్రీస్
3) విప్రో 4) ఇన్ఫోసిస్

21. జామియా మిలియా ఇస్లామియా విశ్వవిద్యాలయం తొలి మహిళా చాన్స్‌లర్‌గా ఇటీవల ఎవరు నియమితులయ్యారు?
1) సునయన సింగ్ 2) మీరా కుమార్
3) నజ్మా హెప్తుల్లా 4) మీనాక్షి లేఖి

22. జాతీయ షెడ్యూల్డ్ కులాల కమిషన్ చైర్మన్‌గా ఇటీవల ఎవరు నియమితులయ్యారు?
1) రాంశంకర్ కథేరియా
2) ఎల్. మురుగన్ 3) కె. రాములు
4) యోగేంద్ర పాశ్వాన్

23. మరియానో రజోయ్ ఏ దేశ ప్రధాని?
1) ఫ్రాన్స్ 2) ఇటలీ
3) స్పెయిన్ 4) ఇజ్రాయెల్

24. గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలని ఏ హైకోర్టు సూచించింది?
1) కేరళ హైకోర్టు
2) అలహాబాద్ హైకోర్టు
3) గుజరాత్ హైకోర్టు
4) రాజస్థాన్ హైకోర్టు

25. 70వ కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రతిష్టాత్మక 'పామ్ డీ ఓర్' పురస్కారాన్ని 'ది స్క్వేర్' చిత్రం గెలుచుకుంది. ఈ సినిమా ఏ దేశానికి చెందింది?
1) ఇరాన్ 2) దక్షిణ కొరియా
3) స్వీడన్ 4) పోలాండ్

26. 2016-17లో స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ) ఎంత శాతంగా నమోదైంది?
1) 7.1 2) 7.5
3) 8.1 4) 8.2

27. 2017 జూన్ 1న పారిస్ వాతావరణ ఒప్పందం నుంచి వైదొలగుతున్నట్లు ప్రకటించిన దేశం ఏది?
1) చైనా 2) అమెరికా
3) జర్మనీ 4) మెక్సికో

28. తమిళనాడులో కుడంకుళం అణు విద్యుత్ ఉత్పత్తి కేంద్రంలోని 5, 6 యూనిట్ల నిర్మాణానికి ఇటీవల ఏ దేశం అంగీకరించింది?
1) ఫ్రాన్స్ 2) యూకే
3) జపాన్ 4) రష్యా

29. ఏ దేశ ప్రధాని అధికార నివాస భవనాన్ని 'మంకోలా ప్యాలెస్' అని పిలుస్తారు?
1) కెనడా 2) అర్జెంటీనా
3) ఐస్‌లాండ్ 4) స్పెయిన్

30. 2017 జూన్ 1న 18వ భారత్ – రష్యా వార్షిక సదస్సును రష్యాలోని ఏ నగరంలో నిర్వహించారు?
1) మాస్కో 2) వ్లాదివోస్తాక్
3) సెయింట్ పీటర్స్‌బర్గ్
4) ఎకాతెరిన్‌బర్గ్

31. 2018 డిసెంబర్‌లో ఐక్యరాజ్య సమితి వాతావరణ మార్పు సదస్సును ఏ దేశంలో నిర్వహిస్తారు?
1) పోలాండ్ 2) దక్షిణాఫ్రికా
3) కొలంబియా 4) పెరూ

32. అమెరికాలో నిర్వహించిన 2017 స్క్రిప్స్ నేషనల్ స్పెల్లింగ్‌బీ పోటీల్లో విజేతగా నిలిచిన భారత సంతతికి చెందిన బాలిక?
1) శ్రీనిధి గోపాల్ 2) అనన్య వినయ్
3) కావ్య శివశంకర్
4) మీరా దెథియా

33. 2017 మేలో మాస్కో గ్రాండ్ ప్రి చెస్ టోర్నమెంట్‌ను గెలుచుకున్న క్రీడాకారుడెవరు?
1) పెంటేల హరికృష్ణ (భారత్)
2) పీటర్ స్విడ్లర్ (రష్యా)
3) అనీష్ గిరి (నెదర్లాండ్స్)
4) డింగ్ లీరెన్ (చైనా)

34. 2017 ఫెడరేషన్ కప్ ఫుట్‌బాల్ టైటిల్‌ను ఏ జట్టు గెలుచుకుంది?
1) బెంగళూరు ఎఫ్‌సీ
2) మోహన్ బాగాన్
3) చర్చిల్ బ్రదర్స్ 4) చెన్నై సిటీ

35. 2017 మేలో నాలుగు దేశాల వన్డే టోర్నీలో ఏ దేశ మహిళా క్రికెట్ జట్టు విజేతగా నిలిచింది?
1) దక్షిణాఫ్రికా 2) ఇంగ్లండ్
3) భారత్ 4) ఆస్ట్రేలియా

36. 2017 సంవత్సరానికి 'సియట్ ఇంటర్నేషనల్ క్రికెట్ ఆఫ్ ది ఇయర్' అవార్డు గెలుచుకున్న భారత క్రీడాకారుడెవరు?
1) విరాట్ కోహ్లీ
2) రవిచంద్రన్ అశ్విన్
3) రవీంద్ర జడేజా 4) చెతేశ్వర్ పుజార

37. 2017 మేలో మాల్దీవుల్లో నిర్వహించిన దక్షిణాసియా బాస్కెట్‌బాల్ చాంపియన్‌షిప్‌లో విజేతగా నిలిచిన జట్టు?
1) నేపాల్ 2) భారత్
3) బంగ్లాదేశ్ 4) శ్రీలంక

38. 2017 మేలో మొనాకో గ్రాండ్ ప్రి ఫార్ములా వన్ టైటిల్‌ను ఎవరు గెలుచుకున్నారు?
1) సెబాస్టియన్ వెటెల్
2) కిమీ రైకోనెన్
3) లూయిస్ హామిల్టన్
4) నికో రోస్‌బర్గ్

39. 2017 సుదిర్మన్ కప్ బ్యాడ్మింటన్ మిక్స్‌డ్ టీమ్ చాంపియన్‌షిప్ విజేత?
1) చైనా 2) ఇండోనేసియా
3) దక్షిణ కొరియా 4) భారత్

40. స్వదేశీ పరిజ్ఞానంతో తయారు చేసిన పృథ్వీ–2 క్షిపణిని ఇటీవల భారత సైన్యం విజయవంతంగా పరీక్షించింది. ఈ క్షిపణి ఎన్ని కిలోమీటర్ల పరిధిలోని లక్ష్యాలను ఛేదించగలదు?
1) 350 కి.మీ. 2) 500 కి.మీ.
3) 700 కి.మీ. 4) 290 కి.మీ.

సమాధానాలు


1) 1	2) 2	3) 3	4) 3	5) 2
6) 3	7) 1	8) 4	9) 3	10) 1
11) 3	12) 2	13) 4	14) 4	15) 3
16) 4	17) 3	18) 4	19) 1	20) 2
21) 3	22) 1	23) 3	24) 4	25) 3
26) 1	27) 2	28) 4	29) 4	30) 3
31) 1	32) 2	33) 4	34) 1	35) 3
36) 2	37) 2	38) 1	39) 3	40) 1

స్వతంత్ర భారత తొలి మంత్రి వర్గం

ఇటీవల భారత్ 71వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకొంది. ఈ సందర్భంగా స్వతంత్ర భారత్‌లో తొలి కేబినెట్ మంత్రులు, వారు నిర్వహించిన శాఖలను పరిశీలిద్దాం.

1947 ఆగస్టు 15న జవహర్‌లాల్ నెహ్రూ ప్రధానిగా 14 మందితో కూడిన కేబినెట్ ఏర్పడింది.

జవహర్ లాల్ నెహ్రూ: ప్రధానమంత్రి, విదేశీ వ్యవహారాలు, కామన్వెల్త్ వ్యవహారాలు, శాస్త్రీయ పరిశోధన
సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్: ఉపప్రధాని, హోం, సమాచార ప్రసార శాఖ, రాష్ట్రాలు
రాజేంద్రప్రసాద్: ఆహారం, వ్యవసాయ శాఖ
మౌలానా అబుల్ కలాం ఆజాద్: విద్యాశాఖ
జాన్ మతాయ్: రైల్వే, రవాణా శాఖ
సర్దార్ బల్దేవ్ సింగ్: రక్షణ శాఖ
జగ్జీవన్ రామ్: కార్మిక శాఖ
సి.హెచ్. బాబా – వాణిజ్యం
రఫీ అహ్మద్ కిద్వాయ్: కమ్యూనికేషన్స్
రాజ్‌కుమారి అమృత్ కౌర్: ఆరోగ్యం
బి.ఆర్. అంబేడ్కర్: న్యాయశాఖ
ఆర్.కె. షణ్ముఖం చెట్టి: ఆర్థిక శాఖ
శ్యామప్రసాద్ ముఖర్జీ: పరిశ్రమలు
ఎన్.వి. గాడ్గిల్: గనులు, ఇంధనం



The synonym of Evidence is:

K. Lalitha Bai
Subject Expert

MODEL QUESTIONS

Directions (Q.No. 1 - 5): Read each sentence to find out whether there is any grammatical mistake /error in it. The error, if any, will be in one part of the sentence, mark the number of that part with error as your answer. If there is 'No error', mark (5) as your answer.

1. The arbitrary manner in which the Radcliffe Award drew up (1)/ the border lead to confusion and chaos (2)/ in determining what would be India (3)/ and what would be Pakistan. (4)/ No error (5)

2. The Central government has asked all firms to sell (1)/ Smartphone handsets in the country to share details of the processes they follow (2)/ to ensure there is no possibility (3)/ of data thefts or leakages from their devices. (4)/ No error (5)

3. The students of Tamil Nadu feel that the recent ordinance of the State government (1)/ to exempt Tamil Nadu from NEET this year (2)/ was merely political bargaining chip (3)/ which would affect the lives and careers. (4)/ No error (5)

4. The most frightening aspect of malnutrition (1)/ is that it was likely (2)/ to cause permanent damage (3)/ to the brain. (4)/ No error (5)

5. This summary highlight (1)/ some information (2)/ already included (3)/ in the prospectus. (4)/ No error (5)

Directions (Q.No. 6-10): Rearrange the following six sentences (A), (B), (C), (D), (E) and (F) in a proper sequence to form a meaningful paragraph and then answer the questions given below.

A) Five minutes from the Golden Temple, the Town Hall now houses the memories and history of the life and times that scarred two nations as they were born.

B) In the massively disruptive event that was the splitting of India and Pakistan in 1947.

C) August 17, 2017, is when the Museum begins its formal existence, for it is 70 years to the date that the process of partition was announced in 1947, rendering millions homeless and nationless overnight.

D) A strange amnesia and loss and lack of memory appear to be partly addressed by the Partition Museum, now formally open in Amritsar.

E) The trauma has diminished in memory for newer generations of Indians and Pakistanis even as it continues to be a life changing, nightmare inducing thought for those who lived through it.

F) Eighteen million lives were disrupted, people died, women were raped, plundered, displaced, and in many cases, dehumanized.

6. What is the FIRST sentence after rearrangement?
1) A 2) B 3) C 4) D 5) F

7. What is the THIRD sentence after rearrangement?
1) A 2) B 3) C 4) E 5) F

8. What is the FOURTH sentence after rearrangement?
1) A 2) B 3) D 4) E 5) F

9. What is the FIFTH sentence after rearrangement?
1) A 2) B 3) C 4) D 5) F

10. What is the LAST sentence after rearrangement?
1) A 2) B 3) C 4) D 5) F

Directions (Q.No 11-15): Each question below has a blank/ two blanks, each blank indicating that something has been omitted. Choose the word/ set of words from the five options for each blank that best fits the meaning of the sentence as a whole.

11. The ____ of the museum have now received ____documents.
1) curators, ample
2) caretakers, deficit
3) warden, surplus
4) steward, additional
5) guardian, extra

12. A parade of prominent Republicans and US ally Britain also ____ Trump, leaving him increasingly ____after his comments on Tuesday.
1) censure; remote
2) chided; lonely
3) scolded; inaccessible
4) reproach; secluded
5) rebuked; isolated

13. He would face ____ action for ____ in anti-party activities if he goes ahead with his protest.
1) stern, inviting
2) disciplinary; indulging
3) rigorous; propagating
4) violent; performing
5) necessary; getting

14. The Indian Medical Association has sent a three-member team to ____the BRD hospital ____and submit a report.
1) probe; irregularity
2) examine; victims
3) investigate; fatalities
4) inspect; loss
5) study; wounds

15. The speaker ____ his presentation by narrating jokes.





1) invigorated 2) vitalized
3) fatigued 4) exhausted
5) delivered

Directions (Q.No. 16 - 20) Read the following passage carefully and answer the questions given below it. Certain words have been printed in bold to help you locate them while answering some of the questions.

Given the widespread acceptance of the image of the ocean depths as **serene** and undisturbed, it is surprising that researchers initially greeted the **evidence** for powerful deep-sea storms and dynamic currents with disbelief. The earliest arguments in support of the **existence** of such powerful deep-sea currents were based on models of ocean circulation derived from hydrodynamic theory. Because the density of cold water is greater than that of warm water, cold water tends to sink. Thus, near the poles, the chilly water sinks, in theory, this sinking should create powerful, regular deep-sea currents flowing from the poles toward the warm equatorial regions.

16. The topic narrated in the passage is about ____
1) Ocean circulation
2) Corroboration
3) Deep sea currents
4) Theory of dynamics
5) Oceanography

17. Which statement is true according to the passage?
a) Deep-sea storms and dynamic currents came as a rude shock to the researchers.
b) Earlier arguments in support were ruled out.
1) Only a 2) Only b
3) Both a & b 4) Neither a nor b
5) Either a or b

18. The synonym of Evidence is:
1) Induction 2) Seduction
3) Procrastination
4) Stimulation 5) Confirmation

19. The antonym of Serene is:
1) Bustling 2) Tranquil
3) Pristine 4) Immaculate
5) Content

20. The antonym of Existence is:
1) Reality 2) Survival
3) Continuation
4) Extinction 5) Fossil

Directions: (Q.No. 21- 25) Which of the phrases (1), (2), (3), and (4) given below each sentence should replace the phrase underlined in the sentence to make it grammatically correct? If there is no error mark (5) No correction required as your answer.

21. Devotees of Salman Rushdie's maintained that his writing has all the qualities found in the highest order of Indian writers.
1) Rushdie's maintained that his writing have
2) Rushdie's maintained that his writing had
3) Rushdie maintained that his writing has
4) Rushdie maintained that his writing had
5) No correction required

22. Drinking milk enriched with vitamin D may significantly reduce the risk of rickets and also aid for sufferers of heart disease.
1) reduce risk of rickets and aid for
2) reduces the risk of rickets and also aid for
3) reduce the risk of rickets and aid
4) reduce the risk of rickets and aid for
5) No correction required

23. Many of these environmentalists proclaim to save nothing less than the planet itself.
1) to save nothing lesser than
2) that they are saving nothing lesser than
3) to save nothing less
4) that they save nothing less than
5) No correction required

24. Generally, in the fine print of insurance documents lies the clauses that make a fool out of the gullible consumer.
1) lies the clause that make a fool
2) lie the clauses that makes a fool
3) lie the clauses that make a fool
4) lies the clauses that makes fools
5) No correction required

25. The expedition did not enter the Himalayas because it believed that to do it endangers the team and might cause fatal injuries.
1) doing so would endanger
2) to do it is endangering
3) doing is endanger
4) doing it endangers
5) No correction required

Directions (Q.No. 26-35): In the following passage there are blanks, each of which has been numbered. These numbers are printed below the passage and against each, five words/ phrases are suggested, one of which fits the blank appropriately. Find out the appropriate word/ phrase in each case and mark your answer.

The Union Cabinet has ___ (26) a new policy for expanding and___ (27) metro rail services in cities across India. This is the first such policy document ____(28) by the Centre ___ (29) metro rail operations began in Delhi in 2002. The 14-page document approved on Wednesday has seven key points, of which the ___ (30) significant is the one on funding pattern. The policy gives a ___(31) boost to private players by making private participation __(32) for all the three funding options - be it a public-private partnership (PPP) model with central ___(33) under the Viability Gap Funding scheme of the Finance Ministry, a grant ___(34) the Centre under which 10% of the project cost would be given as a lump sum, or a 50:50 ___(35) sharing model between the Central and State governments.

26. 1) approved 2) accepted
3) standard 4) agreed
5) official

27. 1) adapting 2) regulating
3) flexible 4) variable
5) changing

28. 1) prepared 2) arranged
3) equipped 4) organized
5) ready

29. 1) while 2) for 3) as
4) since 5) from

30. 1) many 2) most 3) much
4) very 5) all

29. 1) robust 2) tough 3) big
4) strong 5) healthy

32. 1) binding 2) enforced
3) forced 4) compelling
5) mandatory

33. 1) assurance 2) supervision
3) prejudice 4) assistance
5) forceful

34. 1) of 2) for 3) with
4) from 5) since

35. 1) partner 2) equity
3) associate 4) pair
5) just

KEY

1) 2	2) 1	3) 3	4) 2	5) 1
6) 4	7) 2	8) 4	9) 1	10) 3
11) 1	12) 5	13) 2	14) 3	15) 1
16) 3	17) 1	18) 5	19) 1	20) 4
21) 4	22) 3	23) 4	24) 3	25) 1
26) 1	27) 2	28) 1	29) 4	30) 2
31) 3	32) 5	33) 4	34) 4	35) 2

దళితుల భూపంపిణీలో వివాదం

కొంత మోదం.. కొంత ఖేదం

బీర్‌పూర్(జగిత్యాల): తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల హామీల్లో దళితుల అభ్యున్నతికి మూడెకరాల భూమిని ఇస్తామని ప్రకటించడం విదితమే. దీంతో దళితుల్లో ఆనందం వెల్లివిరిసింది. మండలంలోని తాళ్లధర్మారం, కమ్మునూర్ గ్రామాల్లో 37 మంది దళితులకు 68 ఎకరాల భూమిని భూయజమానుల నుంచి ప్రభుత్వం కొనుగోలు చేసి పంచింది. తాళ్లధర్మారంలో 20 మందికి గాను 17 మందికి 1.20 గుంటలు, ముగ్గురికి 1.30 గుంటల చొప్పున పంచగా, కమ్మునూర్‌లో 17 మందికి 2.09 చొప్పున ఇచ్చింది. దాన్ని సాగు చేసుకొని పంటలు పండించేందుకు అవసరమైన అన్ని వసతులను కల్పిస్తామని హామీ ఇచ్చింది. భూమిని చదును చేసేందుకు ఎకరానికి 14వేలు మంజూరు చేసింది. ఇప్పటివరకు తాళ్లధర్మారం గ్రామంలో 80శాతం భూమి చదును చేశారు. ఈ భూములకు సాగునీటి వసతి లేదు. ఇచ్చిన భూముల్లో ఎక్కువ మొత్తం గోదావరి నది తీరాన ఉన్నాయి. 20ఏళ్ల క్రితం ఈ భూములకు దగ్గర్లో గోదావరి వద్ద ఎత్తిపోతల పథకాన్ని నిర్మించారు. ప్రస్తుతం అది చెడిపోయి నడవడం లేదు. దానిని బాగు చేస్తే ప్రత్యేక పైపులైను ద్వారా ప్రభుత్వం ఇచ్చిన 60 శాతం భూములకు సాగునీటినందించొచ్చు. ఈ ఖరీఫ్‌లో దళితులు వర్షాధార పత్తి పంటను సాగు చేశారు. ఈ సంవత్సరం అరకొర వర్షాలు కురవడంతో తమ పంటలు పండుతాయో.. లేదోనని దళితులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వ హామీ ప్రకారం వచ్చే రబీలోనైనా బోర్లు లేదా బావులు తవ్వించి సాగు నీటిని అందించాలని కోరుతున్నారు.



కమ్మునూర్‌లో వివాదంతో బీడుగా భూములు

కమ్మునూర్‌లో వివాదం

కమ్మునూర్ గ్రామంలో 17 మంది దళితులకు 2.09గుంటల చొప్పున ప్రభుత్వం భూమినిచ్చింది. భూమిని పంచే సమయంలో గ్రామంలోని దళితులందరూ కలిసి ప్రభుత్వం ఇచ్చే భూమిని అందరం పంచుకోవాలని తీర్మానించుకున్నారు. 17 మందికి పట్టాలు ఇచ్చేవిధంగా ఒప్పందం చేసుకున్నారు. భూపంపిణీ అయిన తర్వాత పట్టాలు పొందిన 17 మంది దళితులు భూమి తమ పేరునే ఉందని, మిగతావారికి భూమి ఇవ్వమని తెలపగా, వివాదం మొదలైంది. గత రబీలో 17 మందికి పంచిన భూమిలో వేసిన పంటలను కోసే సమయంలో భూమి రానివారు అడ్డుపడ్డారు. దీంతో ఇరువర్గాలవారు గొడవకు దిగడంతో పోలీస్‌స్టేషన్‌లో కేసులు నమోదయ్యాయి. డీఎస్పీ, ఆర్డీవో సంఘటనాస్థలానికి వెళ్లి ఇరువర్గాల వారికి న్యాయం చేస్తామని సముదాయించారు. పంట కోసుకునేలా ఒప్పించారు. ఈ విషయమై రెండు నెలల క్రితం జగిత్యాల ఆర్డీవో నరేందర్ కమ్మునూర్‌లో దళితులతో సమావేశం ఏర్పాటు చేశారు. దళితులకు ఎవరికి ఎంత భూమి ఉంది.. ఇదివరకు ప్రభుత్వ భూమిని పొంది ఉన్నారా.. సర్వే జరిపి మూడు ఎకరాల్లోపు ఉన్న దళితులందరికీ సమానంగా భూమిని పంచుతామని దళితులకు హామీ ఇచ్చారు. సర్వే పూర్తయ్యేవరకు పంచిన భూమిని ఎవరు సాగు చేయొద్దని ఆదేశించారు. దాంతో దళితులు ఆ భూమిని సాగు చేయలేదు. 2నెలలు గడుస్తున్నా సమస్య మాత్రం పరిష్కారం కాలేదు.

సంతోషంగా ఉంది



మాకు ముగ్గురు పిల్లలు. కడు నిరుపేద కుటుంబం. రోజు కూలి పని చేస్తూ జీవనం సాగిస్తున్నాం. ఈ సమయంలో సీఎం మా దళితులకు ఉచితంగా భూమి ఇచ్చి మా కుటుంబాలకు అండగా నిలవడం సంతోషంగా ఉంది.

– తోట సరస్వతి, లబ్ధిదారురాలు, తాళ్లధర్మారం

రుణపడి ఉంటాం



తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత, ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా ముఖ్యమంత్రి దళితులకు మూడెకరాల భూమిచ్చి వారి గుండెల్లో నిలిచిపోయారు. ఆయనకు రుణపడి ఉంటాం.

– నారపాక రమేష్, సర్పంచ్, తాళ్లధర్మారం

సమస్యను పరిష్కరిస్తాం



కమ్మునూర్ గ్రామంలో దళితుల భూసమస్యను 15రోజుల్లో పరిష్కరిస్తాం. ఇప్పటికే గ్రామంలో సర్వే నిర్వహించి.. భూముల వివరాలను సేకరించి ఆర్డీవో గారికి నివేదికను పంపించాం.

– రాజేందర్, తహసీల్దార్

104 వైద్యసేవలు



కథలాపూర్: మండలంలోని సిరికొండలో శుక్రవారం 104 వైద్యసిబ్బంది వైద్య శిబిరం నిర్వహించారు. గతకొన్ని రోజులుగా 104 సేవలు దూరమయ్యాయి. శుక్రవారం గ్రామంలో 104 వైద్యసిబ్బంది వైద్యసేవలు అందించడంతో దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నవారికి సౌకర్యం కల్పించినట్లయిందని పలువురు పేర్కొన్నారు. వైద్యసిబ్బంది శేఖర్, రఫీ ప్రజలకు ఆరోగ్యసలహాలు అందించి మందులు పంపిణీ చేశారు.

అసంపూర్తిగా భవనం



కోరుట్లటౌన్: కోరుట్ల పట్టణంలోని నంది చౌరస్తా వద్ద జాతీయ రహదారి వెంబడి మున్సిపల్ కూరగాయల మార్కెట్ ప్రక్కన జిల్లా పరిషత్ నిధులతో వ్యవసాయ కమిటీ భవనం నిర్మాణం చేశారు. కాగా వ్యవసాయ కమిటీ భవనంలో దుకాణం గదికి షెటర్, ద్వారంకు గేటు లేకపోవడంతో వ్యవసాయ కమిటీ భవనంలో మూత్రవిసర్జనలు చేస్తున్నారు. దాంతో కంపుకొడుతుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు అసంపూర్తి భవనంను పూర్తి చేసి, వినియోగంలోకి తీసుకరావాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

మురుగు కాలువలో కలుస్తున్న మంచినీరు



ఇబ్రహీంపట్నం: మెట్‌పల్లి మండలంలోని జగ్గాసాగర్‌లో మంచినీటి పైప్‌లైన్ లీకేజీ అయి మురికి కాలువలో కలుషితం అవుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామానికి చెందిన పల్లికొండ ప్రవీణ్ తెలిపారు. రక్షిత మంచినీటి ట్యాంక్ నుంచి పైప్‌లైన్‌ల ద్వారా వెళ్లే నీళ్లు పైప్ పగిలి డ్రైనేజీలో వృధాగా పోతున్నా పట్టించుకునే నాదుడే కరువయ్యాడని తెలిపారు. వెంటనే గ్రామ పంచాయితీ సిబ్బంది పైపులు మరమ్మతు చేయాలని కోరారు.

ఎంఆర్ వ్యాక్సిన్ వేయించాలి

జెడ్పీ సీఈవో పద్మజారాణి



సిరిపూర్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో పాల్గొన్న పద్మజారాణి

మల్లాపూర్(కోరుట్ల): పిల్లల్లో సర్వరోగ నివారణకు మీజిల్స్, రెబెల్లా వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయించాలని జెడ్పీ సీఈవో పద్మజారాణి అన్నారు. మల్లాపూర్ మండలం సిరిపూర్ జెడ్పీ పాఠశాల విద్యార్థులకు శుక్రవారం వ్యాక్సిన్ వేసే కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రజలు ఆరోగ్య సూత్రాలను తప్పనిసరిగా పాటించాలని అన్నారు. మల్లాపూర్ మండల పరిషత్ కార్యలయాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించారు. పలు గ్రామాల్లో బీఆర్‌జీఎఫ్‌కు సంబంధించిన పనులు ప్రారంభించకపోవడంతో ఆ నిధులను కేంద్రానికి తిరిగి పంపినట్లు తెలిపారు. ఎంపీడీవో స్వరూప, మార్కెట్ కమిటీ చైర్మన్ తోట శ్రీనివాస్, సీనియర్ నాయకుడు బద్దం నర్సారెడ్డి, పీహెచ్‌సీ వైద్యుడు డాక్టర్ ముక్రం, సర్పంచ్ నల్ల బాపురెడ్డి, హెల్త్ సూపర్‌వైజర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

మహిళా సంఘాలు పాల్గొనాలి

సారంగాపూర్(జగిత్యాల): మహిళా సంఘాలు, మండల గ్రామైక్య సంఘాలు మీజిల్స్ రుబెల్లా టీకాలు వేసే కార్యక్రమం, హరితహారంలో చురుగ్గా పాల్గొనాలని స్త్రీనిధి రాష్ట్ర రిసోర్స్‌పర్సన్ శోభారాణి పేర్కొన్నారు. సారంగాపూర్ సెర్ప్ కార్యాలయంలో శుక్రవారం మండల గ్రామైక్య సంఘాలకు జరిగిన శిక్షణ కార్యక్రమంలో మాట్లాడారు. మహిళలు రుణాలతో ఆర్థికంగా ఎదగడానికి వ్యాపారం చేయాలని సూచించారు. హరితహారంలో ప్రతి మహిళ కనీసం 10 మొక్కలు పెంచాలన్నారు. ఏపీఎం గంగాధర్, సెర్ప్ సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



ఎన్టీఆర్ కాలనీలో ఖాళీ బిందెలతో నిరసన

నీటి కష్టాలు..!



కాలనీలో వృథాగా బోరు

కోరుట్లటౌన్: కోరుట్ల పట్టణంలోని అల్లమయ్యగుట్టకు చెందిన ఎన్టీఆర్ కాలనీవాసులు నీళ్లకు ఇబ్బందులు పడుతున్నారు. ఈ కాలనీలో సుమారు 80 కుటుంబాలు ఇళ్లు కట్టుకుని నివసిస్తున్నారు. రెండేళ్లుగా నీటి సమస్యలతో సతమతమవుతున్నారు. కాలనీలో మున్సిపల్ వారు రెండు బోర్లు వేసి, తాగునీటి కోసం మినీట్యాంకులు కట్టినప్పటికీ నిరుపయోగంగా మారాయి. దాంతో రోజూ ప్రయివేటు నీళ్ల ట్యాంకర్లపై ఆధారపడాల్సిన దుస్థితి నెలకొంది. ఒక డ్రమ్ముకు రూ.36 చెల్లించి నీళ్లు కొనుకుంటున్నారు. దీంతో ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. ఒక నెలలో కనీసం రూ. 90వేలు ఖర్చు చేసి, తమ నీళ్ల కష్టాలు తీర్చుకుంటున్నారు. కష్టపడి సంపాదించిన డబ్బులు నీళ్లకే సరిపోతున్నాయని వాపోతున్నారు.

బోరు వృథా

ఎన్టీఆర్ కాలనీ వాసులు తమ నీటి కష్టాలకు చెక్ పెట్టేందుకు అందరు కలిసి స్వచ్ఛందంగా రూ.లక్షా 20 వేలతో కాలనీ శివారులో బోరు వేయించారు. 495 ఫీట్లు వేసినా చుక్క నీరు రాలేదు. దాంతో ఎంతో కష్టపడి జమ చేసిన రూ.లక్షా 20 వేలు వృధా అయ్యాయి. ఎప్పటి మాదిరిగానే మళ్లీ నీళ్లకు కష్టాలు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు, ప్రజా ప్రతినిధులు పట్టించుకొని నీళ్ల సమస్యలను తీర్చాలని కాలనీవాసులు కోరుతున్నారు.

ప్రజల భాగస్వామ్యంతో హరితహారం విజయవంతం



దోమలకుంటలో మొక్క నాటుతున్న కలెక్టర్ శరత్



నంచర్ల వీఆర్వోపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న కలెక్టర్

- హరితరక్షణ దళంలో 40వేల మంది
- జిల్లాలో 75వేల మొక్కలు నాటడం పూర్తి
- పది రోజుల్లో లక్ష్యానికి చేరువ..
- కలెక్టర్ శరత్

పెగడపల్లి(ధర్మపురి): అధికారులు, ప్రజాప్రతినిధుల సహకారం, ప్రజల భాగస్వామ్యంతో హరితహారంలో నిర్దేశించిన లక్ష్యానికి చేరువలో ఉన్నామని కలెక్టర్ శరత్ చెప్పారు. పెగడపల్లి మండలం దోమలకుంటలో ఆర్డీవో నరేందర్, డీఆర్డీవో అరుణశ్రీతో కలిసి శుక్రవారం పర్యటించారు. హరితహారంలో నాటిన మొక్కలను పరిశీలించారు. ఎస్సారెస్పీ ప్రధాన కాలువ గట్టుపై మొక్కలను నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఇప్పటివరకు 75 లక్షలు మొక్కలు నాటామని, వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో కొంత ఆలస్యమైందని తెలిపారు. పదిరోజుల్లో నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తిచేయాలని ఆదేశించారు. మొక్కల సంరక్షణ కోసం జిల్లావ్యాప్తంగా 40వేల మందిని హరితదళ రక్షణ కమిటీ సభ్యులుగా నియమించి రాష్ట్రంలోనే ముందున్నట్లు చెప్పారు. మొక్కలు నాటేందుకు గుంతలు తీసిన కూలీలకు డబ్బులు చెల్లించాలని ఆదేశించారు. గుట్టప్రాంతాల్లో పండ్ల మొక్కలు పెంచేలా చర్యలు చేపట్టాలని సూచించారు. హరితహారాన్ని విజయవంతం చేసి రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలిపేందుకు కృషిచేస్తున్నట్లు చెప్పారు. మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల ఆశ్రమ పాఠశాలను సందర్శించారు. పాఠశాలలో నెలకొన్న సమస్యలపై విద్యార్థులు, ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. క్రమశిక్షణ, పట్టుదలతో చదివి ఉద్యోగాలు సాధించాలని సూచించారు. సర్పంచ్ మణెమ్మ, ఎంపీడీవో దివ్యదర్శన్‌రావు, తహసీల్దార్ లక్ష్మారెడ్డి, ఈవోపీఆర్డీ జయశీల, ఏపీవో వేణు, ఏపీఎం సమత పాల్గొన్నారు.

వీఆర్వో సస్పెన్షన్

రెవెన్యూ రికార్డులు పరిశీలించిన కలెక్టర్

పెగడపల్లి: మండలంలోని నంచర్లలో కొనసాగుతున్న రెవెన్యూ రికార్డుల శుద్ధీకరణ కార్యక్రమ అమలుతీరును కలెక్టర్ శరత్ పర్యవేక్షించారు. రికార్డుల శుద్ధీకరణ సక్రమంగా లేకపోవడం, పహణీ, 1బీ రికార్డులకు పొంతన కుదురకపోవడంపై ఆగ్రహం వ్యక్తంచేశారు. రికార్డుల్లో తప్పులు దొర్లడంతో వీఆర్వో అనంతరావును సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు. విధులపై నిర్లక్ష్యం వహించినా, సక్రమంగా పనిచేయకపోయినా చర్యలు తప్పవని హెచ్చరించారు. రికార్డుల శుద్ధీకరణ ప్రక్రియ జిల్లాలో వేగంగా జరుగుతోందని, త్వరలో భూరికార్డులు ప్రక్షాళన చేసి పబ్లిష్ చేస్తామన్నారు. రెవెన్యూ వ్యవస్థలో పారదర్శకత పాటించేందుకు శుద్ధీకరణ చేపట్టినట్లు వివరించారు. జిల్లాలోని 260 రెవెన్యూ గ్రామాల్లో వీఆర్వోలకు శిక్షణ ఇచ్చి ఈ కార్యక్రమం ప్రారంభించినట్లు తెలిపారు. పెగడపల్లి మండల రెవెన్యూ సిబ్బందికి జగిత్యాలలో రెవెన్యూ రికార్డుల శుద్ధీకరణపై మరోసారి శిక్షణ ఇచ్చి పకడ్బందీగా జరిగేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.

కళాశాల క్రీడాపోటీల షెడ్యూల్ విడుదల

జగిత్యాల: క్రీడాసమాఖ్య 2017–18 సంవత్సరానికి కళాశాల క్రీడాపోటీల షెడ్యూల్‌ను సమాఖ్య జిల్లా కార్యదర్శి మధు జాన్సన్ విడుదల చేశారు. ఈనెల 22న ఎస్‌కేఎన్‌ఆర్ ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో బాలబాలికలకు చెస్, క్యారమ్స్, టీటీ, టెన్నిస్, 23న ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో బాలబాలికలకు సైక్లింగ్, జూడో, సెపక్‌తక్రా తైక్వాండో, యోగా పోటీలు ఉంటాయని తెలిపారు. 24న మినీస్టేడియంలో బాలబాలికలకు బాస్కెట్‌బాల్, నెట్‌బాల్, బాక్సింగ్, కిక్‌బాక్సింగ్, 26న మినీస్టేడియంలో బాలబాలికలకు వాలీబాల్, హ్యాండ్‌బాల్, టెన్నికాయిట్, 28న మినీస్టేడియంలో బాలబాలికలకు ఖోఖో, 29న మినీస్టేడియంలో బాలబాలికలకు కబడ్డీ పోటీలు ఉంటాయని వివరించారు. 30న మినీస్టేడియంలో బాలురకు క్రికెట్, 31న బాలబాలికలకు అథ్లెటిక్స్, ఫుట్‌బాల్, హాకీ, రగ్బీ, సెప్టెంబర్ 1న మినీస్టేడియంలో బాలబాలికలకు సాఫ్ట్‌బాల్, బేస్‌బాల్, స్విమ్మింగ్, ఆర్చరీ, ఫ్లీల్డ్ ఆర్చరీ, త్రోబాల్, 4న బాలబాలికలకు షటిల్ బ్యాడ్మింటన్, వెయిలిఫ్టింగ్, జిమ్నాస్టిక్స్, 5న మినీస్టేడియంలో రోల్‌బాల్, ఫెన్సింగ్ ఉష్, బాల్ బాడ్మింటన్, 6న మినీస్టేడియంలో టగ్ ఆఫ్ వార్, కరాటే, కార్ఫ్ బాల్ డగ్‌బాల్, స్పీడ్‌బాల్, ఫ్లోర్ బాల్ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

‘డబుల్ బెడ్‌రూం’ నిర్మాణాలు పూర్తిచేయాలి

కలెక్టర్ శరత్

జగిత్యాల: జిల్లాలో చేపడుతున్న డబుల్‌బెడ్‌రూం ఇళ్ల నిర్మాణాలను డిసెంబర్‌లోగా పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ శరత్ అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో పంచాయతీరాజ్, ఇంజినీరింగ్ అధికారులతో శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఇళ్ల నిర్మాణం చాలా మందకొడిగా సాగుతోందని, అధికారులు ఆలస్యం వీడి నిర్మాణాలపై పూర్తి దృష్టి పెట్టాలన్నారు. మూడోవిడతలో మంజూరైన 1440 ఇళ్లలో 89ఇళ్లు రూఫ్‌లెవల్, 17 ఇళ్లు, రూఫ్ పూర్తయి, మిగతా ఇళ్లు వివిధ దశల్లో ఉన్నాయని వివరించారు. అధికారులు కాంట్రాక్టర్లతో సంప్రదించి నిర్మాణాలను వేగవంతం చేయాలన్నారు. సహకరించని కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్ట్‌లో పెట్టేందుకు ప్రతిపాదనలు పంపించాలని సూచించారు. అధికారులు వ్యక్తిగత శ్రద్ధ వహించాలని ఆదేశించారు. ఇళ్ల నిర్మాణానికి ఇసుక, సిమెంట్‌పై ఎలాంటి సమస్య లేదని, మేస్త్రీలు, కూలీలను పెంచి నిర్మాణాలను వేగవంతం చేయాలన్నారు. సమావేశంలో డీఆర్వో శ్యామ్‌ప్రకాశ్, ఆర్డీవో నరేందర్, పంచాయతీరాజ్ ఈఈ మనోహర్‌రెడ్డి పాల్గొన్నారు.

అధ్యాపకుల ఖాళీల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

జగిత్యాల: జగిత్యాల ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో గెస్ట్ ఫ్యాకల్టీ కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ కిషన్ తెలిపారు. అభ్యర్థులు పీజీలో 50 శాతం ఉత్తీర్ణత సాధించి ఉండాలని, నెట్, సెట్, పీహెచ్‌డీ ఉన్న అభ్యర్థులకు ప్రాధాన్యత ఉంటుందని పేర్కొన్నారు. అర్హత కలిగిన అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. డిగ్రీలో కామర్స్‌లో 3, పొలిటికల్ సైన్స్ 1, బయోటెక్నాలజీ 1, కెమిస్ట్రీలో 1, పీజీలో కామర్స్‌లో 4, పొలిటికల్ సైన్స్ 2 ఖాళీలు ఉన్నాయని, ఆగస్టు 24లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. త్రిసభ్య కమిటీ ద్వారా 29న ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని తెలిపారు. యూనివర్సిటీ నిబంధనల ప్రకారం వేతనాలు చెల్లిస్తామని ప్రిన్సిపాల్ కిషన్ పేర్కొన్నారు.



అమ్మవారికి కరెన్సీ అలంకరణ

జగిత్యాలటౌన్: శ్రావణశుక్రవారం సందర్భంగా జిల్లా కేంద్రంలో అష్టలక్ష్మీ ఆలయంలో కుంకుమ పూజలు నిర్వహించారు. అమ్మవారికి లక్షా పదహారువేల రూపాయల విలువగల కొత్తనోట్లతో అలంకరించారు. అనంతరం భక్తులకు అన్నదానంచేశారు. కార్యక్రమంలో ఆలయ ఫౌండర్, చైర్మన్ గరిపెల్లి శంకర్, శమంత, సభ్యులు తవులు రాంచంద్రం, గంప వేణు, బాడ్ల ప్రభాకర్, రాజకొండ రజిత, చంద సునీత పాల్గొన్నారు.

ఘనంగా వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధ్యక్షుడు

శ్రీకాంత్‌రెడ్డి జన్మదినవేడుకలు



కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు కట్టశివ, నాయకులు

జగిత్యాల: వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని పార్టీ జిల్లా అధ్యక్షుడు కట్ట శివకుమార్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శివ మాట్లాడుతూ శ్రీకాంత్‌రెడ్డి తెలంగాణలో పార్టీని ముందుకు నడిపిస్తున్నారన్నారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. జగిత్యాలలోని ప్రభుత్వ ఆస్పత్రిలో రక్తదానం చేశారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ కార్యకర్త బొల్లారపు మహేశ్ రక్తదానం చేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకోజు ఈశ్వరయ్య, ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు జాగర్ల గంగారాం, అధికార ప్రతినిధులు నర్సయ్య, రాంపండిట్, నక్క జీవన్, రాజేశ్, రాజు, రాకేశ్, నరేశ్, సంతోష్, గంగాధర్ పాల్గొన్నారు.

బీడీ కార్మికుల పిల్లలకు ఉపకారవేతనాలు

జగిత్యాల: బీడీ కార్మికుల పిల్లలకు ప్రోత్సాహక ఉపకార వేతనాలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని జగిత్యాల బీడీ కార్మిక సంక్షేమ ఆస్పత్రి వైద్యాధికారి రామయ్య తెలిపారు. 1–10వ తరగతి విద్యార్థులు సెప్టెంబర్ 30లోగా ఇంటర్మీడియట్ నుంచి ప్రొఫెషనల్ కోర్సు విద్యార్థులకు అక్టోబర్ 30లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని పేర్కొన్నారు. గత ఏడాది మార్కుల జాబితా, ఆధార్‌కార్డు, బ్యాంక్ పాస్‌బుక్, కార్మికురాలి సంవత్సర ఆదాయ ధ్రువపత్రం, పాస్‌పోర్టు సైజు ఫొటో, బీడీ కంపెనీ గుర్తింపు కార్డులను SCHOLARSHIPS. GOV.IN లో వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. వివరాలకు హైదరాబాద్‌లోని కార్మిక సంక్షేమ కార్యాలయంలోని 040–24658026, 9949462613 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.





గొల్లపల్లి: ధర్మపురి మండలంలోని మద్దునూర్ నుంచి రాఘవపట్నం వెళ్లే దారిలో అడ్డగుట్ట వద్ద ఉన్న మూలమలుపు ప్రమాదకరంగా ఉంది. ఇక్కడ ఎలాంటి సూచిక బోర్డులు ఏర్పాటు చేయలేదు. రోడ్డుకు ఇరువైపులా స్పీడ్ బ్రేకర్లు వేయాలి.

-పెల్లి రమేశ్

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్: 9705346643

టేకుతో రైతుకు ఆదాయం

- పొలం గట్లపై పెంపకంతో అదనపు ఆదాయం
- ఆసక్తి కనబరుస్తున్న అన్నదాతలు



పెగడపల్లి: హరితహారంలో మేము సైతం అంటూ రైతులు, కూలీలు జోరుగా మొక్కలు పొలం గట్లపై నాటుతున్నారు. వర్షాకాలం కావడంతో కూలీలు గట్లపై గుంతలు తవ్వి ఉపాధి కూలీలు మొక్కలు నాటుతున్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న హరితహారం కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు రైతులు తమ వంతుగా గట్లపై టేకు మొక్కలు పెంచుతున్నారు. ఇందులో భాగంగా రైతులకు మేలు చేసే మొక్కలు పెంచితే భవిష్యత్‌లో లాభాలు అర్జించవచ్చు. ఎలాంటి పెట్టుబడి లేకుండా గట్లపై టేకు మొక్కలు పెంచి 25 ఏళ్ల తర్వాత లాభాలు పొందవచ్చు. సాగుకు అనుకూలంగా లేని, నీటి వసతి తక్కువగా ఉన్న భూముల్లో మొక్కలను పెంచుకోవచ్చు. టేకును పెంచే ఆసక్తి ఉన్న రైతులకు ఉచితంగా అందజేస్తారు. ఉపాధి హామీ సిబ్బంది వద్ద పేర్లు నమోదు చేసుకుంటే అందజేస్తారు.

నిర్వహణకు డబ్బులు

ఉపాధి హామీ పథకంలో టేకు మొక్కలను నాటిన రైతులకు నిర్వహణకు అయ్యే మొత్తం ఖర్చులు అందిస్తారు. నాటినప్పటి నుంచి ఎరువులు, కలుపు తీతకు మొక్కకు రూ.5 చొప్పున చెల్లిస్తారు. రైతులు పొలాల్లో 500 నుంచి 600 మొక్కలు నాటుకున్న వారికి నిర్వహణ ఖర్చులు చెల్లిస్తారు. వర్షాలు లేనప్పుడు తరుచూ నీరు అందించి క్రమంగా సేంద్రియ ఎరువులు చల్లుతూ ఉంటే మొక్క తొందరగా ఏపుగా పెరుగుతుంది. ఇలా 30 నుంచి 35 ఏళ్లు పెంచితే చెట్లు బలంగా పెరిగి మంచి ధరలు లభిస్తాయి.

వర్షాకాలం అనుకూలం

టేకు మొక్కలు పెంపకానికి వర్షాకాలం అనుకూలమైన సమయం. వర్షాలకు మొక్కలు ఎక్కువగా ప్రాణం పోసుకుంటాయి. గుంతలు తవ్విన తరువాత అందులో సేంద్రియ ఎరువులు కచ్చితంగా వేయాలి. లేకపోతే మొక్క ఎదుగుదల అంతగా ఉండదు. ప్రస్తుతం టేకు మొక్కలు అందుబాటులో ఉన్నాయని లేకుంటే అధికారులకు తెలియజేస్తే ఇతర నర్సరీల నుంచి మొక్కలను తీసుకొచ్చి రైతులకు అందజేస్తామని ఈజీఎస్ అధికారులు పేర్కొంటున్నారు.

కొరత లేదు

రైతులు పొలంగట్ల వెంట టేకు మొక్కలు నాటి హరితహారం విజయవంతానికి సహకరించాలి. పొలం గట్ల వెంట నాటిన మొక్కలకు అయ్యే ఖర్చును ప్రభుత్వమే భరిస్తుంది. మొక్కలకు కొరత లేదు. రైతులకు కావాల్సిన టేకు మొక్కలు అందజేస్తాం.

-దివ్యదర్శన్‌రావు, ఎంపీడీవో

న్యూస్ బాక్స్

పాఠశాల సమాఖ్య ఎంపిక క్రీడలు ప్రారంభం

పెగడపల్లి: మండల స్థాయి పాఠశాల సమాఖ్య ఎంపిక క్రీడలు స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో శుక్రవారం ప్రారంభమయ్యాయి. మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన అండర్ 14, 17 బాలికలకు ఖోఖో, కబడ్డీ, వాలీబాల్ క్రీడలను నిర్వహించారు. మండల విద్యాధికారి అంజారెడ్డి, పాఠశాల కమిటీ చైర్మన్ ఇమామ్ ప్రారంభించారు. పీఈటీలు ప్రభాకర్, మండలంలోని 8 పాఠశాలల నుంచి 120 మంది బాలికలు పాల్గొన్నారు. ఈ క్రీడల్లో ప్రతిభ కనబరిచిన 50 మందిని డివిజన్ స్థాయికి ఎంపిక చేశారు.

శ్రావణపూజలు

ధర్మపురి: ధర్మపురి శ్రీలక్ష్మీనృసింహస్వామి అనుబంధ శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు నేరెల్ల శ్రీనివాసచార్యుల మంత్రోచ్చారణలతో స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపారు. ఉదయం స్వామివారికి క్షీరాభిషేకం చేసి అనంతరం ఆలయ ప్రాంగణంలో లక్ష్మీ హవనం చేపట్టారు.

పెగడపల్లి: మండలంలో శుక్రవారం పలు ఆలయాల్లో శ్రావణ మాసం సందడి నెలకొంది. శ్రావణ మాసం చివరి శుక్రవారం కావడంతో మహిళలు ఉదయాన్నే ఆలయాలకు చేరుకొని ప్రత్యేక పూజలు చేశారు.

విద్యుత్ సమస్యల పరిష్కార వేదిక

వెల్గటూరు: మండలంలోని రాజారాంపల్లిలో విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక శుక్రవారం ఏర్పాటు చేశారు. ఎండపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ నుంచి ధర్మారం సబ్‌స్టేషన్ వరకు ఉన్న విద్యుత్ లైన్‌ను టవర్ లైన్‌లుగా మార్చాలని గ్రామానికి చెందిన కుంట మల్లారెడ్డి అనే రైతు సీజీఆర్‌ఎఫ్ చైర్మన్ కృష్ణయ్య దృష్టికి తీసుకెళ్లాడు. కొండాపూర్‌లో రోడ్డును ఆనుకుని ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ను మరో చోటికి తరలించాలని సర్పంచ్ సుగుణాబాయి విజ్ఞప్తి చేశారు. సీజీఆర్‌ఎఫ్ సభ్యులు చరణ్‌దాస్, ఈశ్వరయ్య, ఆనందరావు, డీఈ సంపత్‌రెడ్డి, తిరపతయ్య, లక్ష్మణ్, సత్యనారాయణరావు, సత్యనారాయణ, ఏఈలు సంపత్‌కుమార్, తిరుపతి, మహేందర్, మునీందర్ పాల్గొన్నారు.

ఎంఆర్ టీకాలు వేయించాలి



అంబారిపేటలో విద్యార్థులకు టీకాలు వేస్తున్న వైద్యసిబ్బంది

ధర్మపురి: తొమ్మిది నెలల నుంచి 15 ఏళ్లలోపు పిల్లలకు ఎంఆర్ టీకాలు వేయించాలని వైద్యాధికారిణి వరూధిని అన్నారు. ఈ టీకాతో మీజిల్స్, రుబెల్లాను దూరం చేయొచ్చని పేర్కొన్నారు. ధర్మపురిలోని ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల్లోని విద్యార్థులకు శుక్రవారం రుబెల్లా వ్యాక్సిన్ వేశారు. ప్రభుత్వ వైద్యాధికారిణి వరూధిని ఆధ్వర్యంలో రెండోరోజు కార్యక్రమాన్ని చేపట్టారు. మొత్తం 2530 వ్యాక్సిన్లు టార్గెట్ ఉండగా 2390 వరకు వేసినట్లు తెలిపారు. వైద్యులు శ్రీపతి, ఏఎన్‌ఎంలు, ఆశావర్కర్లు, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

వెల్గటూరు: మండలంలోని అంబారిపేట పీహెచ్‌సీ పరిధిలోని అంబారిపేట, కొండాపూర్, ఎండపల్లి, కొత్తపేట, పైడిపల్లి గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు వైద్య సిబ్బంది మీజిల్స్ రుబెల్లా టీకాలను వేశారు. ఐదు గ్రామాల్లో 537 మంది ఉండగా 441 మంది విద్యార్థులకు టీకాలు వేశామని డాక్టర్ విప్లవశ్రీ తెలిపారు.

ఉపాధిహామీ గ్రామసభలు



రాజారాంపల్లిలో ఉపాధిహామీ గ్రామసభ

వెల్గటూరు: మండలంలోని రాజారాంపల్లి, అంబారిపేట గ్రామాల్లో శుక్రవారం ఈజీఎస్ గ్రామసభలు జరిగాయి. ఆర్థిక సంవత్సరంలో గ్రామంలో జరిగిన పనుల కోసం వెచ్చించిన నిధులు, జరిగిన పనులు, చెల్లింపుల గురించి ఆడిట్ చేశారు. పంచాయతీ కార్యదర్శులు తిరుపతి, కరుణాకర్, ఎఫ్‌ఏలు రాజలింగయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

డ్రెయినేజీ నిర్మించాలి



బుగ్గారం: బుగ్గారంలోని నాలుగో వార్డులో డ్రెయినేజీ, సీసీ రోడ్డు లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షాకాలం కావడంతో మురుగు నీళ్లన్నీ ఇళ్లల్లోకి వస్తున్నాయి. దీంతో అంటురోగాలు ప్రబలే అవకాశం ఉంది. తతాగునీరు కూడా రావడం లేదు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి సమస్యలు పరిష్కరించాలి.

-సాత్‌పడి ప్రణయ్‌కుమార్

రోడ్లు మరమ్మతు చేయాలి



గొల్లపల్లి: మండలంలోని పలు గ్రామాలకు వెళ్లే రోడ్లు గుంతలమయంగా మారడంతో ప్రమదాలు చోటు చేసుకుంటున్నాయి. చిన్న పాటి వర్షాలకే బురదమయం అవుతున్నాయి. గుంతలను పూడ్చాలని అధికారులకు విన్నవించిన ఫలితం లేకుండా పోతుంది.

మల్లారెడ్డి, గోవిందపల్లి





లై: శ్రీనివాస (జగిత్యాల– 221333) 11.30, 2.30,6.00,9.00

ఫిదా: బాలాజీ (జగిత్యాల– 2212 65) 11.00, 2.00, 6.00, 9.00

దర్శకుడు: నటరాజ్(జగిత్యాల) 11.00, 2.00, 6.00, 9.00

నేనే రాజు నేనే మంత్రి
శ్రీరామ (జగిత్యాల) 11.00, 2.00, 6.00, 9.00

జబ్‌హరీ..మెట్‌సెజల్:
దుర్గరాజా కళామందిర్ (జగిత్యాల) 11.30, 2.30, 6.30,9.30




'హరిత' నిర్లక్ష్యం

ధర్మపురి: రాష్ట్రాన్ని హరితవనంగా మార్చాలనే ప్రభుత్వ లక్ష్యాన్ని అధికారులు గాలికి వదిలేస్తున్నారు. హరితహారంలో నాటాల్సిన మొక్కలను ఇలా రోడ్డుపై పడేశారు. ధర్మపురిలోని అయ్యప్ప దేవాలయానికి వెళ్లే దారిలో ఈ మొక్కలు సాక్షి కెమెరాకు చిక్కాయి.

Zone Guide

దరఖాస్తులు ఆహ్వానం



వెల్గటూరు: మండలంలోని కుమ్మరిపల్లి మోడల్ స్కూల్లో ఖాళీగా ఉన్న సీట్లు భర్తీ చేయడానికి విద్యార్థుల నుంచి దరఖాస్తులే ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ శ్రీనివాస్ తెలిపారు. ఈనెల 23 వరకు స్కూల్లో ఖాళీ సీట్ల భర్తీ కోసం దరఖాస్తు ఫారములు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. 24న భర్తీ ప్రక్రియ ప్రారంభిస్తామన్నారు.
సీట్ల వివరాలు ఆరో తరగతిలో 14, ఏడో తరగతిలో 6, ఎనిమిదో తరగతిలో 2, తొమ్మిదో తరగతిలో 1, పదోతరగతిలో 5 సీట్లు, బైపీసీలో 23, ఎంపీసీ23, సీఈసీలో 21 సీట్లు ఖాళీ ఉన్నాయని వివరించారు.

నేడు చేపల చెరువు వేలంపాట

వెల్గటూరు: మండలంలోని పడ్కల్ చేపల చెరువుకు శనివారం వేలంపాట ఏర్పాటు చేశామని సర్పంచ్ కంది లావణ్య తెలిపారు. చేపల చెరువు వేలంకోసం ఆఫ్‌సెట్ ప్రైజ్ రేట్‌ను రూ.49 వేలుగా నిర్ణయించినట్లు ఆమె పేర్కొన్నారు. ఆసక్తి గల వారు పంచాయతీలో జరిగే వేలం పాటలో పాల్గొనాలని కోరారు.

ఘనంగా సర్దార్ పాపన్న జయంతి



ధర్మపురిలో పాపన్న జయంతి వేడుకలు



బుగ్గారంలో..

ధర్మపురి: ధర్మపురి హనుమాన్ వీధిలోని హన్మాన్ విగ్రహం వద్ద శుక్రవారం సర్దార్ పాపన్న జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గౌడ సంఘం మండల అధ్యక్షుడు శివలింగు లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో సర్దార్ పాపన్న 367 జయంతి వేడుకల సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ గౌడ సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. సంఘం గౌరవ అధ్యక్షుడు సుదేవేని నర్సాగౌడ్, సంగి శేఖర్, ఎల్లాగౌడ్, చంద్రయ్య, శ్రీనివాసగౌడ్, వంశీగౌడ్, వినయ్ ఉన్నారు.

గొల్లపల్లి: గొల్లపల్లిలో సర్వాయి పాపన్న జయంతి వేడుకలు గౌడ సంఘం మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. సంఘం అధ్యక్షుడు తిరుపతిగౌడ్, రేవెల్లి లక్ష్మణ్‌గౌడ్, బత్తిని వెంకటేశ్, లక్ష్మీరాజం, ప్రవీణ్ పాల్గొన్నారు.

బుగ్గారం: సర్వాయి పాపన్నగౌడ్ జయంతిని బుగ్గారంలో ఘనంగా నిర్వహించారు. మండల గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మూల శ్రీనివాస్ ఆధ్వర్యంలో వివిధ గ్రామాల గౌడకులస్తులు పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నగునూరి రామాగౌడ్, బుగ్గ రమేశ్, ముంజాల నారాయణ, కొమురవెల్లి, పొన్నం రాజన్న, పొన్నం సత్తయ్య, శంకర్, నర్సాగౌడ్, రామకృష్ణ పాల్గొన్నారు.

మొక్కలు నాటి సంరక్షించాలి

సారంగాపూర్: మొక్కలు నాటడంతో పాటు, వాటిని సంరక్షించే విధంగా కలిసి చర్యలు తీసుకోవాలని సారంగాపూర్ హరితదళం సభ్యులు నిర్ణయించారు. శుక్రవారం గ్రామపంచాయతీ ఆవరణలో జరిగిన సమావేశంలో ఐకేపీ ఏపీఎం, నోడల్ అధికారి గంగాధర్ మాట్లాడుతూ నాటిన ప్రతిమొక్క సంరక్షించినప్పుడే మొక్కల ఎదుగుదల కనిపిస్తుందన్నారు. వైస్‌ఎంపీపీ కోండ్ర రాంచంద్రారెడ్డి, సర్పంచ్ జయ, అంగన్‌వాడీ కార్యకర్తలు, సాక్షరభారత్ కోఆర్డినేటర్లు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.


ఎన్‌ఏవోఎస్ పరీక్షలను విజయవంతం చేయండి

మేడిపెల్లి: మండలంలోని అన్ని గ్రామాల్లో ఈనెల 20న వయోజనులకు జరిగే ఎన్‌ఏవోఎస్ పరీక్షలను విజయవంతం చేయాలని ఎంఈవో శోభ సూచించారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో వీసీవోల సమావేశంలో ఆమె మాట్లాడుతూ 260 మందికి ఈ పరీక్షలు నిర్వహించనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ పల్లి జమున, ఎంపీడీవో హరికిషన్‌తో పాటు అన్ని గ్రామాల వీసీవోలు పాల్గొన్నారు.

మేడిపెల్లిలో 16.2 మిల్లిమీటర్ల వర్షం

మేడిపెల్లి: మండలంలో శుక్రవారం కురిసిన వర్షం ఊరటనిచ్చింది. మొత్తం 16.2 మిల్లి మీటర్ల వర్షపాతం నమోదైంది. చాలా రోజుల తర్వాత వర్షం కురవడంతో రైతులతో పాటు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

పర్యాటకులను ఆకర్షిస్తున్న నాగపెల్లి



నాగపెల్లి లక్ష్మీనృసింహస్వామి కొండ



వెల్గటూరు: మండలంలోని శ్రీ నాగపెల్లి లక్ష్మీ నృసింహస్వామి ఆలయం యాత్ర స్థలంగా భక్తులు పర్యాటకులను ఆకర్షిస్తుంది. నిత్యం యాత్రికులతో సందడిగా కనిపిస్తున్నా వసతులను మాత్రం ఆలయ పాలకవర్గం మెరుగు పరచటం లేదు. కిషన్‌రావుపేట గ్రామ శివారులో శ్రీనాగపెల్లి లక్ష్మీనృసింహస్వామి ఆలయం ఉంది. కొండపై సన్నని గుహలో సహజసిద్ధంగా శ్రీ నాగపెల్లి లక్ష్మీనృసింహస్వామి వెలిశారు. ఇక్కడ నిత్యం అర్చకులు పూజలు చేస్తుండగా భక్తులు, యాత్రికుల సందడి పెరుగుతోంది. ప్రతి ఏటా ఏప్రిల్‌లో ఇక్కడ స్వామి వారి కల్యాణాన్ని వైభవంగా నిర్వహిస్తారు.

వసతులు కరువు

భక్తులకు వసతులు కల్పించడంలో ఆలయ పాలకవర్గం విఫలమైంది. శాశ్వత మంచినీరు సరఫరా, మెయిన్‌రోడ్డు నుంచి ఆలయం వరకు అక్కడి నుంచి కొండ చుట్టూ రథం తిరిగేలా రోడ్డు సౌకర్యం కల్పించాలని భక్తులు కోరుతున్నారు.

అన్యాక్రాంతమైన ఆలయ భూములు

ఆలయానికి సుమారు 18 ఎకరాల భూములు ఉన్నాయని రెవెన్యూ రికార్డులు వెల్లడిస్తున్నాయి. ప్రస్తుతం ఆలయ ఆధీనంలో ఎలాంటి భూములు లేకపోవటం గమనార్హం. దేవదాయ శాఖ జోక్యం చేసుకుని ఆలయ భూములను వెలికి తీయాలని భక్తులు డిమాండ్ చేస్తున్నారు.

ఇంటర్వ్యూ



జమునాదేవి
అంశం : మధ్యాహ్న భోజనం
ఎంఈవో, గొల్లపల్లి



గొల్లపల్లి:

ప్రశ్న: మండలంలోని అన్ని పాఠశాలల్లో ఎంత మంది విద్యార్థులు ఉన్నారు? ఉపాధ్యాయుల కొరత ఉందా?

జవాబు: పాఠశాలల్లో 4896 మంది విద్యార్థులు ఉన్నారు. విద్యార్థులు ఉన్న పాఠశాలల్లో టీచర్లను సర్దుబాటు చేశాం.

ప్రశ్న: మధ్యాహ్న భోజనంలో నీళ్ల చారు పోస్తున్నారనే ఆరోపణలపై మీ సమాధానం?

జవాబు: మధ్యాహ్న భోజనంలో పోషక విలువలతో కూడిన కూరలు అందించాలి. కూరగాయలు ధరలు పెరిగాయని ఏజెన్సీ నిర్వాహకులు చెబుతున్న విషయం వాస్తవమే. మెనూ ప్రకారం భోజనంలో కోడి గుడ్డు, ఆకు కూరలు అందించాలి.

ప్రశ్న: మధ్యాహ్నం భోజనం బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయా?

జవాబు: మార్చి 15 నుంచి జూలై 31 వరకు సంబంధించిన బిల్లులు ఎస్టీవోలో ఉన్నాయి. 25 వరకు నిర్వాహకుల ఖాతాల్లో జమచేస్తాం.

ప్రశ్న: వంట పాత్రలు ఉన్నాయా? గుడ్లు అందిస్తున్నారా?

జవాబు: గ్యాస్ సిలిండర్, వంట పాత్రలు, కిచెన్ షెడ్లు లేక నిర్వాహకులు ఇబ్బందులు పడుతున్నారు. గుడ్లను నేరుగా అందిస్తే బాగుంటుంది.



హరితానందం..

పాఠశాలలో విద్యార్థులకు విద్యతో పాటు సామాజిక అంశాల్లో, క్రమశిక్షణలో, సామాజిక సేవలో ప్రావీణ్యం పెంపొందించాలి. ప్రస్తుతం కాలుష్య రహిత వాతావరణం నిర్మించాలంటే ప్రతి విద్యార్థికి చిరుప్రాయం నుంచే పర్యావరణంపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అందులో భాగంగానే రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన హరితహారం కార్యక్రమంలో విద్యార్థులను కూడా భాగస్వాములు చేయడంతో, హరిత హారంలో నాటిన మొక్కలను సంరక్షిస్తూ తమ వంతు కృషి చేస్తున్నారు నాగులపేట పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు.

కోరుట్లరూరల్: మండలంలోని నాగులపేట జిల్లా పరిషత్ పాఠశాల చెట్లు, పూల మొక్కలతో పచ్చదనం నిండి, ఆహ్లాదకర వాతావరణం నెలకొంది. హరితహారంలో భాగంగా 300 మొక్కలను నాటారు. ప్రతి మొక్కను కాపాడుతూ వాటి ఎదుగుదలకు కృషి చేస్తున్నారు. పాఠశాలలో 160 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. ప్రతి విద్యార్థి తమ వంతు బాధ్యతగా మొక్కలకు నీరుపట్టడం, పాదులు ఏర్పాటు చేయడం పనులు చేస్తూ వాటిని సంరక్షిస్తున్నారు. పచ్చదనంతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతున్నారు. పాఠశాలకు ప్రహరీ నిర్మాణం లేకపోవడంతో పశువులు వచ్చి ఎదిగిన చెట్లను విరిచే ప్రమాదం ఉందని విద్యార్థులు చెబుతున్నారు.





నాగులపేట పాఠశాల, ప్రాంగణంలో సరస్వతీ విగ్రహం (ఇన్‌సెట్‌లో)

రూ. 20వేలతో సరస్వతీ విగ్రహం

మాజీ ఎస్‌ఎమ్సీ చైర్మన్ బత్తిని రాధా నాగభూషణం రూ. 20వేల విరాళంతో సరస్వతీ విగ్రహాన్ని పాఠశాలలో ఏర్పాటు చేశారు. పాఠశాల గోడలపై సబ్జెక్ట్‌కు సంబంధించిన పటాలు గీయించారు. గోడలపై పటాలు వేయడంతో సులభంగా విద్యార్థులు పటాలపై అవగాహన పెంచుకుంటున్నారు.



ఎప్పుడు పడుతుందో.!

మెట్‌పల్లి మండలం మేడిపల్లి గ్రామంలోని ఎస్సార్ పెట్రోల్ పంపు వద్ద జాతీయ రహదారి ప్రక్కన ఎండిన చెట్టు ప్రమాదకరంగా ఉంది. ఎండిన చెట్టును తొలగించి ప్రమాదాన్ని నివారించాలి. - చాట్ల రమేష్, వేములకుర్తి

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్: 9440061630, 9848499500

న్యూస్ బాక్స్

విద్యార్థులకు రుబెల్లా టీకాలు

కోరుట్లరూరల్: మండలంలోని జోగన్‌పల్లి, ఎకీన్‌పూర్ గ్రామాల్లో శుక్రవారం తట్టు, రుబెల్లా టీకాలు వేశారు. ఈ సందర్భంగా జోగన్‌పల్లిలో 120, ఎకీన్‌పూర్‌లో 80 మంది పిల్లలకు టీకాలు వేశారు. కార్యక్రమంలో వైస్‌ఎంపిపి మోహన్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు అంబటి భూమేశ్వర్, ఉపాధ్యాయులు హజీరున్నీసా, శ్రీనివాస్, శేఖర్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

న్యాయం కోసం ఎస్సీ కమిషన్ సభ్యులకు ఫిర్యాదు

కథలాపూర్: మండలంలోని ఇద్దరు నాయకులు తమను కులం పేరుతో దూషించి బెదిరిస్తున్నారని సిరికొండ గ్రామానికి చెందిన దాసరి లత, లక్ష్మణ్ దంపతులు రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. స్థానిక అధికారులకు ఫిర్యాదు చేసినా న్యాయం జరగలేదని, విచారణ చేస్తున్నామని జాప్యం చేశారని వాపోయారు. తమకు న్యాయం చేయాలని రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యులకు, మానవహక్కుల సంఘానికి ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు.

అవార్డు గ్రహీతకు సన్మానం

కోరుట్లరూరల్: ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సం సందర్భంగా ఉత్తమ అధికారి అవార్డు అందుకున్న ఎంపీడీవో గంగుల సంతోష్‌కుమార్‌ను మండల ఎంపీటీసీలు, సాక్షర్‌భారత్ గ్రామ కోఆర్డినేటర్లు శుక్రవారం శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మోహన్ రెడ్డి, ఎంపీటీసీలు దుంపెట రమేశ్, దార గంగు, సాక్షరభారత్ మండల కోఆర్డినేటర్ వేల్పుల ప్రసాద్, గ్రామ కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

ఘనంగా మహలక్ష్మీకి భోనాలు

ఇబ్రహీంపట్నం: మండల కేంద్రంలో శుక్రవారం ఆర్యవైశ్యులు ఘనంగా మహాలక్ష్మి భోనాల పండుగను నిర్వహించారు. ఈ సందర్భంగా భోనాలను నెత్తిన ఎత్తుకుని డప్పుల చప్పుల్లతో ఊరేగింపుగా వెళ్లి గ్రామ శివారులోని మహాలక్ష్మి దేవాలయం వద్ద బోనాలను సమర్పించి మొక్కులను చెల్లించుకున్నారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య కులస్తులు పాల్గొన్నారు.

ఎంపీడీవో కార్యాలయాల తనిఖీ

- రికార్డులు పరిశీలించిన జెడ్పీ సీఈవో పద్మజారాణి

మెట్‌పల్లిరూరల్: మెట్‌పల్లి మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం రాత్రి జెడ్పీ సీఈవో పద్మజారాణి తనిఖీ చేశారు. కార్యాలయంలోని పలు పనులకు సంబందించిన రికార్డులను తనిఖీ చేశారు. ఆమెతో ఎంపీడీవో వెంకటేశ్ జాదవ్, మండల సూపరిండెంట్ చింత రాజశ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ వెంకటేశ్వర స్వామి పాల్గొన్నారు.

కోరుట్లరూరల్: కోరుట్ల మండల పరిషత్ కార్యాలయంలో పద్మజారాణి కార్యాలయానికి సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో మొక్క నాటారు. ఎంపీడీవో సంతోష్‌కుమార్, మల్లారెడ్డి, ప్రసాద్ పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం: మండల పరిషత్ కార్యాలయాన్ని శుక్రవారం జిల్లా పరిషత్ సీఈవో పద్మజరాణి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు రికార్డులను ఆమె పరిశీలించారు. అనంతరం వర్షకొండ వెళ్లే రోడ్డు పక్కన మొక్కలను నాటారు. ఆమె వెంట ఎంపీడీవో శశికుమార్, ఈవోపీఆర్డీ పద్మజ, సూపరింటెండెంట్ శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ రాంప్రసాద్ పాల్గొన్నారు.



ఇబ్రహీంపట్నం మండలంలో రికార్డులు పరిశీలిస్తున్న పద్మజరాణి

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

మెట్‌పల్లిరూరల్: ఇబ్రహీంపట్నం మండలం కోమటి కొండాపూర్‌కు చెందిన అబ్బడి లింగవ్వకు ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు రూ. 5లక్షల చెక్కును తన కార్యాలయంలో శుక్రవారం అందించారు. ఆమె కుమారుడు అబ్బడి రాము(28) మృతి చెందగా నష్ట పరిహారం కింద ఈ చెక్కును అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ అక్కెనపల్లి జలేష్, తహసీల్దార్ సుజాత, నాయకులు బొరిగం రాజేశ్, దశరథరెడ్డి, సాగర్, భరత్, శ్రీనివాస్ పాల్గొన్నారు.



చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు

లోకల్ వాయిస్

సులభ్ కాంప్లెక్స్‌లు నిర్మించాలి



కోరుట్ల పట్టణంలో సులభ్ కాంప్లెక్స్‌లు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. కల్లూర్ చౌరస్తా, కార్గిల్ చౌరస్తా, అయిలాపూర్ చౌరస్తా, నంది చౌరస్తా, నెహ్రూ చౌరస్తా, జాతీయ రహదారి వెంబడి, బురుజు కూరగాయల మార్కెట్‌తోపాటు వస్త్ర, వ్యాపార సముదాయాల వద్ద సులభ్ కాంప్లెక్స్‌లు నిర్మాణం చేయాలి.

-చింత లక్ష్మీనారాయణ, కోరుట్ల

వృద్ధాశ్రమానికి స్థలం కేటాయించాలి



కోరుట్ల పట్టణంలో వృద్ధాశ్రమానికి స్థలం వెంటనే కేటాయించాలి. పట్టణంతోపాటు చుట్టు ప్రక్కల వృద్ధులకు ఆసరాగా వృద్ధాశ్రమం ఉపయోగపడ్తుంది. అధికారులు స్పందించి, వృద్ధాశ్రమం ఏర్పాటుకు స్థలం ఇవ్వాలి.

-వాసాల నర్సయ్య, కోరుట్ల



వెండితెర



తెలుగు

జయ జానకి నాయకా: లక్ష్మీ (కోరుట్ల)11.30, 2.30, 6.30, 9.30;

నేనే రాజు నేనే మంత్రి : కిన్నెర(కోరుట్ల) 11.30, .30,6.00,9.00;

గౌతంనందా: సాయికృష్ణ (మెట్‌పల్లి) 11.00, 2.00, 6.00, 9.00;

ఫిదా: లక్ష్మీ (మెట్‌పల్లి) 11.00, 2.00, 6.00, 9.00;



ఆదర్శం

మల్లాపూర్: గ్రంథాలయాలు వ్యక్తిత్వ వికాసానికి, శీల నిర్మాణానికి నిలయాలని ఎస్సై సతీష్ అన్నారు. శుక్రవారం మల్లాపూర్ మండలంలోని సంగెం-శ్రీరాంపూర్‌లో స్థానిక ఎఆర్ కానిస్టేబుల్ పాలేపు కన్నయ్య సొంత డబ్బు రూ.10వేలతో ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కన్నయ్యను అభినందిస్తూ గ్రంథాలయం వల్ల ప్రయోజనాలను వివరించారు. సర్పంచ్ గజ్జి గంగారెడ్డి, సీనియర్ నాయకులు నర్సారెడ్డి, దేవ మల్లయ్య, దిలీప్, ఆదిరెడ్డి, సురేశ్‌రావు, ప్రమోద్‌రెడ్డి, రాజరెడ్డి, ఎర్ర రమేశ్ పాల్గొన్నారు.

ఘనంగా సర్వాయి పాపన్న జయంతి

మెట్‌పల్లిరూరల్: మండలంలోని ఆత్మనగర్, వెల్లుల్లలో సర్వాయి పాపన్న జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాల్లో సంఘ అధ్యక్షుడు చెర్లపెల్లి రాజేశ్వర్ గౌడ్, పూదరి నర్సాగౌడ్ నాయకులు ఆనంద్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, రాజారాం, మారుతి, లింగంపెల్లి సంజీవ్, శంకర్ గౌడ్, శేఖర్‌గౌడ్, సత్యనారాయణ గౌడ్, గంగారాం, లింగాగౌడ్ పాల్గొన్నారు.

కోరుట్లరూరల్: మండలంలోని సంగెం, అయిలాపూర్ గ్రామాల్లో సర్వాయి పాపన్న 367వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గౌడ సంఘ అధ్యక్షుడు పోతుగంటి శంకర్ గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, ఎంపీటీసీ వెంకాగౌడ్ సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గౌడ సంఘ సభ్యులు సుధవేని భూమయ్య, పోతుగంటి సత్యనారాయణ, లింగం, భూమయ్య, శ్రీనివాస్, బండి శ్రీను పాల్గొన్నారు.

మల్లాపూర్: స్థానిక భరతమాత కూడలి వద్ద సర్వాయి పాపన్నగౌడ్ చిత్రపటానికి ఘననివాళులు ఆర్పించారు. కార్యక్రమంలో గౌడ సంఘం మండల అధ్యక్షుడు ముద్దం సత్యనారాయణగౌడ్, సర్పంచ్ గోపిడి రాజరెడ్డి, ఎంపీటీసీ మొరపు గంగరాజం, వీఎస్ఎస్ చైర్మన్ సిరిపురం రవీందర్, గౌడ సంఘం నాయకులు కోటగిరి ఆనంద్‌గౌడ్, బండి సత్యంగౌడ్, అలాల నర్సయ్యగౌడ్, రాజేందర్‌గౌడ్, బండి లింగాస్వామిగౌడ్, శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.



మెట్‌పల్లిలో సర్వాయి పాపన్నకు నివాళి

ఇబ్రహీంపట్నం: మండలం కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద సర్వాయి పాపన్న విగ్రహానికి జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు డా. చంద్రశేఖర్ పూలమాల వేశారు. అనంతరం గీతా కార్మిక సంఘ భవనంలో సమావేశం నిర్వహించి 200 మంది గీత కార్మికులకు ఇన్సురెన్స్ బాండ్లు అందజేశారు. కార్యక్రమంలో గౌడ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చెట్లపల్లి సత్యనారాయణగౌడ్, గీత కార్మిక సంఘం మండలాధ్యక్షుడు రాజేశ్వర్‌గౌడ్, నాయకులు పూదరి నర్సాగౌడ్, లింగాగౌడ్, మండలంలోని గౌడ కులస్తులు, గీత కార్మికులు పాల్గొన్నారు.



కథలాపూర్: సిరికొండలో సర్వాయిపాపన్న జయంతి

కథలాపూర్: మండలం సిరికొండ గ్రామంలో సర్వాయిపాపన్న జయంతి వేడుకలను గీతకార్మిక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. సర్వాయిపాపన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. కార్యక్రమంలో వైస్ఎంపీపీ నాంపెల్లి లింబాద్రి, సంఘం మండలాధ్యక్షుడు జలేందర్‌గౌడ్, నాయకులు బి.పరమేశ్వర్, ముంజ నవీన్, తోపారపు నర్సయ్య, శంకర్, దేవేందర్, గంగాధర్ పాల్గొన్నారు.



ఇబ్రహీంపట్నంలో విగ్రహానికి పూలమాల

ఘనంగా వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధ్యక్షుడి జన్మదిన వేడుకలు

కథలాపూర్: కథలాపూర్ మండలం చింతకుంటలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధ్యక్షుడు గట్టు శ్రీకాంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు శుక్రవారం ఆ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. బస్టాండ్ వద్ద కేక్ కట్ చేసి ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు. వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో చేపట్టిన పలు కార్యక్రమాలను ప్రజలకు నాయకులు వివరించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధానకార్యదర్శి గోపు ప్రేమ్‌కుమార్, నాయకులు ప్రశాంత్, శివ, శశి, రాజు, భూమేశ్ పాల్గొన్నారు.



స్వీట్లు తినిపిస్తున్న గోపు ప్రేమ్‌కుమార్

Zone Guide

విద్యుత్ బిల్లులు వసూలు

మల్లాపూర్: మండలంలోని మల్లాపూర్, ముత్యంపేట, సిరిపూర్, రత్నాపూర్, రేగుంట, గుండంపల్లి, కొత్తదాం రాజుపల్లి గ్రామాల్లో శనివారం విద్యుత్ బిల్లులు వసూలు చేయనున్నట్లు టీఎస్ ట్రాన్స్‌కో ఏఈ మనోహర్ తెలిపారు.

సిలిండర్ల సరఫరా

మల్లాపూర్: మండంలోని ముత్యంపేట, వేంపల్లి, వెంకట్రావ్‌పేట, గొర్రెపల్లి గ్రామాలలో శనివారం సిలిండర్లను సరాఫరా చేయనున్నట్లు ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ నిర్వహకుడు తోట రాజం తెలిపారు.

అందుబాటులో టేకు మొక్కలు

కథలాపూర్: మండలంలోని రైతులకు టేకు మొక్కలు పంపిణీ చేస్తామని, ఆసక్తిగల రైతులు వ్యవసాయశాఖ కార్యాలయంలో సంప్రదించాలని ఏవో యోగితా తెలిపారు.

యువతకు ఉచిత శిక్షణ


కోరుట్లరూరల్: జిల్లా గ్రామీణ ప్రాంత నిరుద్యోగ యువతకు ఉచితంగా కంప్యూటర్, స్పోకెన్ ఇంగ్లీష్, బీపీవోలో శిక్షణ ఇస్తున్నట్లు మండల సమాఖ్య ఏపీవో శంకర్ తెలిపారు. ఈ నెల 21 నుంచి శిక్షణ ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు. శిక్షణ సమయంలో ఉచిత భోజనం, హాస్టల్ వసతి కలదని పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న వారు 21లోపు దరఖాస్తు చేసుకోవాలని లేదా మరిన్ని వివరాలకు మండల సమాఖ్య ఐకేపీ సెంటర్‌లో సంప్రదించాలని కోరారు.

ఇంటర్వ్యూ

చంద్రశేఖర్

అంశం : గుడుంబా నిర్మూలన

ఎక్సైజ్ సీఐ, మెట్‌పల్లి



మెట్‌పల్లిరూరల్:

ప్రశ్న: గుడుంబా అమ్మకం, తయారీదారులను పునరావాస ఆర్థిక సాయం పథకం కింద ఎంపిక చేశారు?

జవాబు: 50 మందిని ఎంపిక చేయగా, 45 మంది అర్హులుగా పరిగణించారు. వారిలో ఇప్పటి వరకు 30మందికి ఆర్థిక సాయాన్ని అందించాం.మరో 15మందికి సాయం ఆగిపోయింది.

ప్రశ్న: మళ్లీ గుడుంబా అమ్మకాలు, తయారీని ప్రారంభిస్తే ఏం చేస్తారు? వారికి కూడా ఆర్థిక సాయం అందిస్తారా?

జవాబు: లేదు. వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటాం. కేసులు నమోదు చేసి, అరెస్ట్ చేసి జైలుకు పంపిస్తాం.

ప్రశ్న: గుడుంబా తయారీ ముడి సరుకు వారికి సాయం చేస్తారా?

జవాబు: లేదు. అలాంటి పథకం ప్రభుత్వం ప్రవేశపెట్టలేదు.

ప్రశ్న: మళ్లీ అమ్మకం వైపు దృష్టి సారిస్తే ఏం చేస్తారు?

జవాబు: సాయం అందించేకంటే ముందే నియమ నిబంధనలపై సంతకాలు చేయించి, తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేశాం మూడేళ్ల వరకు వీర ఎలాంటి చట్ట వ్యతిరేక పనులు చేయకుండా, ఒకవేళ అలా చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేసి, అందించిన సాయాన్ని రద్దు చేస్తామని, రికవరీ కూడా చేస్తామని, కుటుంబీకులందరిపై కేసు నమోదు చేసే అవకాశాలున్నాయి.

సాక్షి
శనివారం । ఆగస్టు । 19 । 2017
8 & 9

World Photography Day

భళారే చిత్రం







ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన ప్రముఖ ఫొటోగ్రాఫర్లు తీసిన కొన్ని అపురూప చిత్రాలు..

ఫొటో ఎవరికైనా ఓ తియ్యని జ్ఞాపకం.. కళ్లు మూసి తెరిచే లోగా కనుమరుగయ్యే దృశ్యాన్ని శాశ్వతం చేస్తుంది. ప్రస్తుతాన్ని భవిష్యత్తుకు సజీవసాక్ష్యంగా కళ్ల ముందు నిలుపుతుంది. రంగురంగుల అందాలను, అందమైన ప్రకృతిని, సువిశాల ప్రపంచాన్ని తన కంటిచూపుతో నిక్షిప్తం చేస్తూ ఛాయాచిత్రం ఆవిష్కరిస్తుంది. ఫొటో చిత్రకళకు సృజనాత్మకత తోడైతే అబ్బురపరిచే చిత్రాలు శాశ్వతమవుతాయి. సృష్టి అందాలను సునిశితంగా గమనిస్తూ వెలుగునీడలను పదిలపరిచే కెమెరా లోకమిది.. నేడు ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా కాలాన్ని కట్టిపడేసి కళ్ల ముందు నిలిపే చిత్రాలపై స్పెషల్ స్టోరీ..

కాలాన్ని కట్టిపడేస్తుంది

ఒక చిత్రం.. వెయ్యి భావాలు స్ఫురింపజేస్తుంది

నేడు ప్రపంచ ఫొటోగ్రఫీ డే

ఫొటోగ్రఫీని శ్వాసిస్తున్న సిరిసిల్ల శేఖర్..



సిరిసిల్లకు చెందిన ఫొటోగ్రాఫర్ మేర్గు చంద్రశేఖర్ ఫొటోగ్రఫీనే జీవితంగా ముందుకు సాగుతున్నారు. సిరిసిల్లలో సిగ్మా ఫొటో స్టూడియో ఏర్పాటు చేశారు. 1995లో రాష్ట్ర ఫొటోగ్రఫీ అకాడమీ నిర్వహించిన పోటీల్లో తొలిసారిగా శేఖర్ అవార్డు పొందారు. 1996లో చండీగడ్‌లో నిర్వహించిన పోటీల్లో కాంస్య పతకం సాధించారు. 1997లో రాష్ట్ర స్థాయి అవార్డు ఇలా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అవార్డులు పొందుతూ 2000 సంవత్సరంలో కోల్‌కతాలో జరిగిన పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించారు. 2007లో దక్షిణాఫ్రికా పర్యాటక గిరిజనశాఖ, ఫెడరేషన్ ఆఫ్ ఇంటర్నేషనల్ డిలా ఆర్ట్ ఆఫ్ ఫొటోగ్రఫీలు సంయుక్తంగా నిర్వహించిన ప్రపంచస్థాయి ఛాయాచిత్ర పోటీల్లో శేఖర్ తీసిన 'హార్ట్‌స్మైల్' బంగారు పతకం సాధించింది. ఈ పోటీలకు 90,256 ఫొటోలను ప్రపంచ వ్యాప్తంగా పంపించగా.. ఫైనల్‌కు 912 ఫొటోలు చేరాయి. ఇందులో సిరిసిల్లకు చెందిన మేర్గు చంద్రశేఖర్ తీసిన ఫొటోకు బంగారు పతకం లభించింది. 2008, 2010, 2011లోను శేఖర్ తీసిన ఫొటోలకు అంతర్జాతీయ స్థాయిలో అవార్డులు లభించాయి.

సెల్ఫీ.. జమానా

పెద్ద పెద్ద కెమెరాలు కనుమరుగవుతున్నాయి. అంతా ఇప్పుడు సెల్ఫీ మాయ. కళ్ల ముందు జరిగే సంఘటనను సెల్ఫీలో బంధిస్తూ.. సామాజిక మాధ్యమానికి అందిస్తున్నారు. పీఎం నరేంద్రమోదీ నుంచి మారుమూల పల్లెలోని సామాన్యుడి వరకు స్మార్ట్‌ఫోన్ చేతిలో ఉంటే చాలు ఫొటోగ్రాఫర్లుగా మారిపోతున్నారు. ఇప్పుడు ఫొటోగ్రఫీ సామాన్యుడి చేతిలో అస్త్రమైంది.

ప్రకృతి మిత్రుడు రవి



కోరుట్ల: ప్రకృతి రమణీయత.. గ్రామీణ జీవన విధానాన్ని కెమెరాలో బంధించి ఉత్తమ అవార్డులతో ఫొటోగ్రఫీలో రాణిస్తున్నాడు కోరుట్ల మండలం పైడిమడుగు గ్రామానికి చెందిన తోకల రవి. డిగ్రీ పూర్తిచేసిన తర్వాత 2003 నుంచి 2007 వరకు హైదరాబాద్ మాసబ్‌ట్యాంక్‌లోని జేఎన్‌టీయూలో ఫొటోగ్రఫీలో డిప్లొమా పూర్తి చేశాడు. చిన్ననాటి నుంచి గ్రామీణ వాతావరణంలో పుట్టి పెరిగిన రవి పల్లె జీవనాన్ని ఫొటోల ద్వారా చూపడంలో దిట్ట. చదువుకునే రోజుల్లోనే పలు ఫొటోగ్రఫీ పోటీల్లో పాల్గొన్నాడు. 2005లో ఇండియన్ ఇంటర్నేషనల్ ఫొటోగ్రఫీ కౌన్సిల్ నుంచి బెస్ట్ ఫొటోగ్రాఫర్ అవార్డు అందుకున్నాడు. 2007లో బెస్ట్ పోర్ట్‌పోలియో అవార్డు సాధించాడు. కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో 2011లో నిర్వహించిన ఫొటోగ్రఫీ పోటీల్లో బెస్ట్ ఫొటోగ్రాఫర్ అవార్డు గెలుచుకున్నాడు. ఇటీవల నిర్వహించిన హారిత హారం కార్యక్రమంపై అవగాహన కోసం ఫొటోలు తీసి పలువరి ప్రశంసలు పొందాడు.

'ముత్యాల' చిత్రాలు..



ఎల్లారెడ్డిపేట(సిరిసిల్ల): రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేటకు చెందిన ముత్యాల ప్రభాకర్ రెడ్డి, పాలోజి చక్రి, పాలోజి శ్రీనివాస్ 23 ఏళ్ల క్రితం ఫొటోగ్రఫీని వృత్తిగా ఎంచుకున్నారు. ప్రభాకర్‌రెడ్డి రాచర్ల గొల్లపల్లిలో స్టూడియో ఏర్పాటు చేశారు. ఒడిశా, విశాఖపట్నం అరకులోయలో పర్యటించి నిత్య జీవన దృశ్యాలను తన కెమెరాలో బంధించాడు. ఫలితంగా 1998లో రాష్ట్రస్థాయి ఫొటోగ్రఫీ పోటీల్లో తృతీయ బహుమతి గెలుచుకున్నాడు. ఎన్నో ప్రశంసలు, రివార్డులు అందుకున్నాడు. అలాగే పాలోజీ సోదరులు కూడా 23 ఏళ్లక్రితం స్థానికంగా ఫొటో స్టూడియోను ఏర్పాటుచేసి ఎన్నో అద్భుతమైన ఫొటోలు తీసి పలుసార్లు రాష్ట్ర, జిల్లా స్థాయి అవార్డులు అందుకున్నారు. నిత్యం తమ కళ్లముందు కదలాడే ఎన్నో బతుకు చిత్రాలను కెమెరాలో బంధించి అవార్డులు గెలుచుకున్నారు.

సాధించిన అవార్డులు..

- 1998లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఫొటోగ్రఫీ పోటీల్లో రాష్ట్రస్థాయి తృతీయ బహుమతి
- 2016లో జిల్లాస్థాయి ప్రోత్సాహక బహుమతి అందుకున్నారు.
- 2015లో సిరిసిల్ల డివిజన్‌స్థాయిలో ద్వితీయ బహుమతి గెలుచుకున్నారు.

'అద్భుత' చిత్రాలు..!



కోల్‌సిటీ(రామగుండం): గోదావరిఖనికి చెందిన సిగిరి ప్రతాపరెడ్డి అద్భుతమైన చిత్రాలు తీస్తున్నాడు. 1984లో ఫొటోగ్రఫీని జీవన వృత్తిగా మలుచుకున్నాడు. ఇప్పటి వరకు పాపికొండలు, ఒడిశా, అరకు, ముంబాయ్, ఢిల్లీలో అద్భుతమైన ఫొటోలు చిత్రీకరించారు. ఇంటర్ వరకు చదివిన ప్రతాపరెడ్డి, ఒకేషనల్‌లో కడప జిల్లాలోని కాకతీయ ఫార్మసీ కాలేజీలో 'డి–ఫార్మసీ' పూర్తి చేశాడు. వెడ్డింగ్, ఆర్ట్, ఫ్యాషన్, విల్డ్ లైఫ్, న్యాచురల్, గిరిజనుల జీవనశైలిపై అనేక చిత్రాలను తన కెమెరాలో బంధించాడు. తన ప్రతిభను దాచుకోకుండా 30 మంది యువకులకు ఉచితంగా కెమెరా వినియోగంపై శిక్షణ ఇచ్చాడు.

'చైల్డ్ లేబర్' చిత్రానికి అవార్డు...

2015–16లో రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించింది. సిగిరి ప్రతాప్‌రెడ్డి 'చైల్డ్ లేబర్' అనే కాన్సెప్ట్‌కు కాళేశ్వరంలో భక్తులు విడిచిన చెప్పుల జతలకు కాపలాకాస్తున్న ఓ చిన్నారిని తన కెమెరాలో చిత్రీకించి ఫొటోగ్రఫీ పోటీలకు పంపించగా తృతీయ బహుమతి గెలుచుకుంది.

వెలుగు నీడల జ్ఞాపకం.. ఫొటో

సిరిసిల్ల: మోనాలిసా చిత్రాన్ని గీసినపుడు అది తరతరాల తరువాత కూడా కోట్లాది మంది మనసుల్ని దోచుకుంటుందని లియోనార్డోవిన్సీ ఊహించి ఉండకపోవచ్చు. సిల్వర్ అయోడైడ్‌తో దృశ్యానికి శాశ్వత రూపమిచ్చిన తన కళ ప్రపంచ వ్యాప్తంగా సామాన్యులకు చేరువవుతుందని డాగోరే అంచనా వేయకపోవచ్చు. జనజీవనంతో పెనవేసుకున్న ఫొటోగ్రఫీ ప్రియుల మనసుల్ని దోకుంటున్నాయి. ఫొటోగ్రఫీకి సంబంధించి విప్లవాత్మక మార్పు 1839, ఆగస్టు 19న చోటు చేసుకుంది. ఫ్రాన్స్‌కు చెందిన ఎల్‌జేఎం డాగోరే సిల్వర్ అయోడైడ్ విధానం ద్వారా దృశ్యాన్ని శాశ్వతం చేయవచ్చని నిరూపించాడు. ఛాయా చిత్రాలకు ఇదే తొలిఅడుగు. డాగోరే సృష్టించిన చిత్రమే నేటి ఫొటో. అప్పటి నుంచి ఆగస్టు 19ని ప్రపంచ ఫొటోగ్రఫీ డేగా జరుపుకుంటున్నారు. డాగోరే కంటే ముందు జోసెఫ్ నీస్‌ఫర్ దృశ్యాన్ని బంధించడం కోసం విశేష కృషి చేసినా దానిని శాశ్వతం చేయడానికి 8 గంటలు పట్టింది. డాగేరో మాత్రం అరగంటలో ఈ ప్రక్రియ పూర్తి చేసి ఫ్రాన్స్ సైన్స్ అకాడమీకి సమర్పించాడు. ఆ రోజే ఫొటోకు సంబంధించి రాజముద్ర పడింది. 1839లో ఫ్రాన్స్ నుంచి ఇంగ్లాండ్‌కు చేరిన ఫొటోగ్రఫీ అదే సంవత్సరం భారతదేశానికి పరిచయమైంది. 1889లో జార్జిఈస్ట్‌మన్ కొడాక్ బాక్స్ కెమెరాను కనిపెట్టాడు. మీరు క్లిక్ చేయండి మిగిలిన పని మేం చేస్తాం అంటూ ఫొటోగ్రఫీని జనంలోకి తెచ్చాడు.

కరీంనగర్ ఫొటోగ్రాఫర్ల ప్రతిభ..



కరీంనగర్‌లో మొదటి ఫొటోస్టూడియో 1940లో నెలకొల్పారు. ప్రతిష్టాత్మకమైన ఫెలోషిప్ ఆఫ్ రాయల్ ఫొటోగ్రఫీ సొసైటీ (ఇంగ్లాండ్) సాధించిన ఏకైక వ్యక్తి జిల్లాకు చెందిన ప్రఖ్యాత ఫొటోగ్రాఫర్ బండి రాజన్‌బాబు. కోరుట్లకు చెందిన రాజన్‌బాబు ఫొటోగ్రఫీలో అంతర్జాతీయ స్థాయికి ఎదిగారు. ఆయన 1987లో నగ్న చిత్రాలపై థీసిస్ సమర్పించి రాయల్ ఫొటోగ్రఫీ సొసైటీ ఫెలోషిప్ పొందారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో వర్క్‌షాప్‌లు నిర్వహించి రాజన్‌బాబు ఎందరికో ఈ కళపై ఆసక్తి పెంపొందించారు. జగిత్యాలకు చెందిన అల్లె శ్రీకాంత్, కోరుట్లకు చెందిన బండి వెంకటరమణ, కరీంనగర్‌కు చెందిన బాబురెడ్డి, వేణు, రాజు, సంపత్‌కుమార్, వాసు, గంగాధర్, సదానందం, ఆత్మారాం, జగిత్యాలకు చెందిన రామ్మోహన్, సతీశ్, సిరిసిల్లలో ఎంసీ.శేఖర్, బోడ రవీందర్, కోడం దేవేందర్, కోరుట్లకు చెందిన నాగరాజు, రాజేశం, శేఖర్, మహేందర్, మారుతి, మెట్‌పల్లి రాము, మల్యాల శ్రీను, ఎల్లారెడ్డిపేటకు చెందిన ప్రభాకర్‌రెడ్డి ఫొటోగ్రఫీకి సృజనాత్మకతను జోడించి రాష్ట్రస్థాయి అవార్డులు పొందారు. రాజన్‌బాబు 2011, ఆగస్టు 24న మృతిచెందారు.